RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 06.08.2025 | సంపుటి : 12 సంచిక : 18 | పేజీలు : 12 వెల : రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

ఈడీ,సీబీఐ దాడులతో అస్వస్థతకు గురైన కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్

కన్నుమూత

శ్రీనగర్(జనంసాక్షి):ముక్కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్(79) కన్నుమూశారు. అతని ఎక్స్ ఖాతాను నిర్వ హించే బృందం ఈమేరకు తన మరణాన్ని ధ్రువీ కరిం చింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న సత్యపాల్ మాలిక్ ఢిల్లీలోని రామ్ మ నోహర్ లోహియా ఆసుపత్రి(ఆర్ఎంఎల్)లో చికిత్స? పొందుతూ మరణించినట్లు తెలిపారు.ఆయన పార్థివదే హాన్ని ఢిల్లీలోని ఆర్కే పురంలోని ఆయన నివాసానికి తరలించనున్నారు. రేపు లోధి శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించబోతున్నారు.మాలిక్ 1970వ దశకంలో ఎమ్మెల్యేగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. రాజకీయ నాయకుడిగా దాదాపు

మిగతా 2లో..

సుప్రీంలో ముగిసిన విచారణ.. తెలంగాణలో స్థానికతపై

తీర్పు రిజర్వు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ స్థానికత వ్యవ హారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు.విద్యార్థుల ఎ ్ టిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొం దించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పు ను విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు.ఈ పిటి షన్లపై సుప్రీంకోర్టు ప్రధాన

మిగతా 2లో..

జయశంకర్, గద్దర్‌లకు సీఎం ఘన నివాళి

హైదరాబాద్(జనంసాక్షి): ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస ని ఛ్వాసలుగా జీవిత పర్యంతం గడి పిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని తెలంగాణ సమాజం సదా గుర్తుం చుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా తెలం గాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన నిర్విరామ కృషిని, సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

మిగతా 2లో..

42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు

నేడు హస్తినలో మహాధర్నా

ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ నాయకులు

ధర్నాకు సంఘీభావం తెలపనున్న రాహుల్ గాంధీ

దేశ రాజధానిలో జంతరమంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నేపథ్యంలో తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన

ఢిల్లీ(జనంసాక్షి):బీసీ రిజర్వేషన్ల పోరాటం దేశ రాజధాని ఢిల్లీ చేరుకుంది. రాహుల్ గాంధీ నినా దాన్ని ఆచరణలో పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టువీడకుండా ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు- విద్యా, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు లను పార్లమెంట్‌లో ఆమోదించాలని కోరుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జంతర్‌మంతర్‌లో బుధవారం ధర్నా చేపట్టనున్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తెలంగాణలో సాగుతున్న సమయంలో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కుల గణన చేపడతామని హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చే బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భుజాలకు ఎత్తుకున్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సామాజిక, ఆర్థిక, వి ద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టి.. ఆ లెక్కల ఆధారంగా రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో

మిగతా 2లో..

అమెరికా సుంకాల యుద్ధం

మరింత ఉధృతం

24 గంటల్లో భారత్‌పై మరిన్ని ట్యాక్సులు

మరో బాంబు పేల్చిన ట్రంప్

రష్యా నుంచి చమురుకొని ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆగ్రహం

వాషింగ్టన్(జనంసాక్షి):భారత్‌పై సుంకాల పెంపు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్వరాన్ని మరింత పెంచారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీ య వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా నుంచి భారత్ పెద్దమొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని, తద్వారా ఉక్రెయిన్ యుద్ధా నికి ఆజ్యం పోస్తోందని మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. భారత్‌పై సుంకాలు పెంచబోతున్నట్లుగా ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ సోమవారం హెచ్చరించిన విషయం తెలిసిందే.“వాణిజ్యం విషయంలో భారత్ మంచి భాగస్వామి కాదు. ఆ దేశం మాతో పెద్దమొత్తంలో వ్యాపారం చేస్తోంది. కా నీ.. మేం మాత్రం ఆ స్థాయిలో చేయడం లేదు. కాబట్టి.. 25శాతం సుం కాలు విధించాం. రానున్న 24 గంటల్లో దీన్ని గణనీయంగా పెంచబోతు న్నాం. ఎందుకంటే.. వారు రష్యా నుంచి భారీ స్థాయిలో చమురును కొను గోలు చేస్తున్నారు. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి

మిగతా 2లో..

అమెరికా ఆధిపత్య ధోరణి

సరికాదు

ట్రంప్ టారిఫ్ బెదిరింపులపై జైశంకర్

వార్త 2 లో

వాణిజ్య భాగస్వాముల ఎంపిక

మా హక్కు

ట్రంప్ సుంకాల వ్యాఖ్యలకు రష్యా స్ట్రాంగ్ కౌంటర్

అన్ని విషయాలూ అసెంబ్లీలో చర్చిస్తాం

బీఆర్ఎస్ అవినీతికి పెద్ద ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు

- బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
- మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక

ఖమ్మం(జనంసాక్షి):కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేత లు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశాం న్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియ జేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరా లు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసు కుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకు న్నారని ముందే చెప్పా మని అన్నారు. పిసి ఘో ష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నా యని, దో చుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనం లోకి వస్తారని పేర్కొన్నా రు. డబ్బు తీసుకుని బిఆర్ ఎస్ చెంపలు చెళ్లుమని పించాలని పొంగులేటి స్పష్టం చేశారు. కాళే శ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వా నికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం

మిగతా 2లో..

కాళేశ్వరంపై కక్ష సాధిస్తున్నారు

కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ

పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లోహరీశ్ వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు

మిగతా 2లో..

మెరుపు వరదలు

ఉత్తరాఖండ్ అతలాకుతలం • తుడిచిపెట్టుకుపోయిన ధరాలీ గ్రామం

ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు సంభవించడంతో ధరాలీ గ్రామంపై విరుచుకుపడ్డ బురద

- 50మందికి పైగా గల్లంతు.. కొట్టుకుపోయిన ఇళ్లు
- ఘటనపై ప్రధాని మోదీ సంఘీభావం..
- సీఎం ధామి దిగ్భ్రాంతి.. కేంద్రమంత్రి అమిత్ షా ఆరా
- రంగంలోకి దిగిన ఇండియన్ ఆర్మీ

సహాయక చర్యల్లో 10 మంది సైనికులు గల్లంతు!

డెహ్రాడూన్(జనంసాక్షి):ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జల ప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలు గురు మృతి చెందినట్లు సమాచారం.దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20-25 హోటళు ్ల,నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని

మిగతా 2లో..

బంజారాహిల్స్‌లో డ్రైనేజీపై కుంగిన రోడ్డు

హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం

హైదరాబాద్,ఆగస్టు 5(జనంసాక్షి) హైదరాబాద్ నగరంలో పలు చోట్ల మరోమారు భా రీ వర్షం కురిసింది. బంజారాహిల్స్ లో రోడ్డు కుం గింది. అకస్మాత్తుగా రోడ్డు కుంగడంతో అటుగా వస్తున్న నీటి ట్యాంకర్ అందులో పడిపోయింది.

మిగతా 2లో..

ఆగస్టులో యూరియా వినియోగం ఎక్కువ

తక్షణం 3 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయండి

ఆలస్యమైతే పంటల దిగుబడులపై తీవ్రప్రభావం

ప్రభావం పడే అవకాశముంది .. కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

వార్త 2 లో

తమ్ముడూ.. నీకు మంత్రి పదవి

ఇప్పించలేను

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

న్యూఢిల్లీ(జనంసాక్షి):మంత్రిపదవి విషయం లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమ టిరెడ్డి స్పందించారు. మంత్రి పదవిపై రాజ గోపాల్ రెడ్డికి హామీ ఇచ్చిన

మిగతా 2లో..

అయితే నేను త్యాగం చేస్తా..

మునుగోడుకోసం అవసరమైతే మళ్లీ రాజీనామా.. : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నల్లగొండ(జనంసాక్షి):కాంగ్రెస్ సీనియర్‌నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మును గోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధ మేనని.. అవసరమైతే

మిగతా 2లో..

ఈవీఎంలపై అనుమానాలున్నాయి

బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించండి

ఈసీని కోరిన కేటీఆర్

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఈవీఎంలపై దేశ ప్రజల్లో అనేక అనుమా నాలు ఉన్నాయని, వాటి పట్ల ప్రజలు విశ్వ సనీయతను కోల్పోయా రని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నా రు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పా టు తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానం లోనే ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశామని కేటీఆర్ పేర్కొ న్నారు. కేంద్ర ఎన్నికల సంఘంతో సమా వేశం అనంతరం కేటీఆర్ ఢిల్లీలో మీడి యాతో మాట్లాడారు.ఇవాళ ఈసీ ముందు ఆరేడు విషయాలు కుండబద్దలు కొట్టినట్టు మా పార్టీ అభిప్రాయం చెప్పాం. అందులో ఒకటి ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజు అమెరికా లాంటి దేశాలు కానీ, యూకే, జర్మనీ, ఇటలీ కానీ, ఇంకా చాలా దేశాలు కొంతకాలం వరకు ఈవీఎంలను ప్రయో గాత్మకంగా అమలు చేసినప్పటికీ, ప్రజల్లో వాటిపై విశ్వాసం లేకుండా పోయింది. ఈ క్రమంలో ఈవీఎంలను రద్దు చేసి పేపర్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ప్రపంచంలోనే

మిగతా 2లో..

సొంతపార్టీ నేతల్లోనే

అభిప్రాయ భేదాలు

'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు పట్టుబట్టి ప్రతిపక్షాలు తమను తామే దెబ్బతీసుకున్నాయి

ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోదీ

2 లో

పార్లమెంట్‌లో ప్రతిపక్షాల గొంతును

అణచివేస్తున్నారు

- అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటున్నారు
- ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారు.. ఖర్గే ఆగ్రహం

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయ డంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకుముందు ఛైర్మన్ స్థానంలో ఉన్న వారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ

మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
06.08.2025

42% బీసీ రిజర్వేషన్ల సాధనకు.. నేడు హస్తినలో మహాధర్నా

ప్రవేశపెట్టి ఆమోదించారు. వాటికి ఆమోదముద్ర వేయించాల్సిన బాధ్యత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై ఉంది... రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతు పలికిన బీజేపీ నాయకులు ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా ముస్లింలను సాకుగా చూపి భావోద్వేగ రాజకీయాలకు తెరలేపుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జంతర్‌మంతర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ధర్నా నిర్వహించనున్నారు. ధర్నాలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు... బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ధర్నాలో

పాల్గొనేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, వివిధ జిల్లాల నాయకులు ప్రత్యేక రైలులో ఢిల్లీ చేరుకున్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు సంబంధించి జంతర్‌మంతర్‌తో పాటు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ఎదుట పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

ధర్నాకు రాహుల్ గాంధీ

బీసీ రిజర్వేషన్ల సాధనకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగే పోరుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమిలోని సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, వామపక్షాలు, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీల నాయకులు హాజరై తమ సంఘీభావం తెలపనున్నారు.

తమ్ముడూ.. నీకు మంత్రి పదవి ఇప్పించలేను..

విషయం తనకు తెలియదని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజిలో తాను లేనని స్పష్టం చేశారు.రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిపై కేంద్ర పెద్దలు ఇచ్చిన హామీ గురించి తనకు తెలియదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంత్రి పదవిపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. సీఎంతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. కేబినెట్‌లో తాను సీనియర్ మంత్రి అయినప్పటికీ హైకమాండ్ నిర్ణయమే కీలకమని చెప్పారు. సీఎం, పీసీసీ చీఫ్ కలిసి పదవులపై నిర్ణయం తీసుకుంటారని అన్నారు. తాను మంత్రి పదవి ఇచ్చే.. ఇప్పించే పరిస్థితుల్లో లేనని తెలిపారు. అంతా హైకమాండ్, రాష్ట్ర నాయకత్వం చూసుకుంటుందని అన్నారు. నేనే కాదు, ఎవరూ ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు.

అయితే నేను త్యాగం చేస్తా..

మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎల్బీనగర్ నుంచి పోటీ– చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాల నుకుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ప్రభుత్వానికి ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని మాట్లాడుతున్నానని అంటున్నారు. ఎల్బీనగర్ నుంచి పోటీ– చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్ఠానం చెప్పినా కూడా మునుగోడు ప్రజల కోసం ఇక్కడ నుండే పోటీ– చేశానని చెప్పారు. పదవిని అడ్డుపెట్టుకుని కోట్లు సంపాదించే వాడికి పదవి కావాలి కానీ.. నాలాంటి వారికి ప్రజలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. ఆ తర్వాత ఎంపీ ఎన్నికల సమయంలోనూ అలాంటి హామీనే ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు గుర్తు చేశారు. పదవి ఇస్తారా.. ఇవ్వరా అనేది మీ ఇష్టం.. సీనియర్ నేతనే కాబట్టి మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదంటూ మనసులో ఉన్నది చెప్పానని అన్నారు.

అమెరికా ఆధిపత్య ధోరణి సరికాదు

న్యూఢిల్లీ(జనంసాక్షి):రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై సుంకాలను మరింత పెంచుతానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే.తాజాగా భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ అమెరికా సుంకాలపై పరోక్షంగా విమర్శలు చేశారు. ఈసందర్భంగా ఆధిపత్య ధోరణిని ప్రదర్శించకూడదని వ్యాఖ్యానించారు.దేశ రాజధాని దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం మనం సంక్లిష్టమైన, అనిశ్చితి కాలంలో జీవిస్తున్నామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పారదర్శకమైన, సమప్రాతినిధ్య ప్రపంచీకరణ వ్యవస్థ అవసరమని వ్యాఖ్యానించారు. అంతేకానీ, కొంతమందిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించే ధోరణి ఉండకూడదంటూ ఎద్దేవా చేశారు. ఈసందర్భంగా సంప్రదాయాలకు ప్రత్యేక విలువలు ఉంటాయని, అవే చివరికి గుర్తింపు తెస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తును రూపొందించడంలో మనపై మనకు నమ్మకం ఉండాలన్నారు. మనలాంటి దేశాలకు, సంప్రదాయాలే నిజమైన బలాలని వ్యాఖ్యానించారు.భారత దిగుమతులపై ట్రంప్ ఇప్పటికే 25శాతం సుంకం విధించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా ఆయన మరోసారి తన అక్కసు వెళ్లగక్కుతూ.. సుంకాలను మరింత పెంచుతానని హెచ్చరించారు. రష్యా యుద్ధంలో ఉక్రెయిన్‌లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటన్నింటిని భారత్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అందుకే ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానన్నారు. కాగా.. ట్రంప్ హెచ్చరికలను భారత్ తిప్పికొట్టింది. ఉక్రెయిన్ ఘర్షణ అనంతరం– అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే.. దేశీయ ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేసింది.

వాణిజ్య భాగస్వాముల ఎంపిక మా హక్కు

ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా స్ట్రాంగ్ కౌంటర్

మాస్కో(జనంసాక్షి):పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి తెస్తున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే భారత్‌పై సుంకాలను పెంచుతామని బెదిరించినందుకు ట్రంప్‌పై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ తీవ్ర స్థాయిలో మండిపడింది. భారతదేశంపై అమెరికా అక్రమ వాణిజ్య ఒత్తిడిని కలిగిస్తోందని విమర్శించింది. సార్వభౌమ దేశాలకు తమ వాణిజ్య భాగస్వాములను సొంతంగా ఎంచుకునే హక్కు ఉంటుందని అగ్రరాజ్యానికి స్పష్టం చేసింది. భారత్‌పై ట్రంప్ చేస్తున్న బెదిరింపులు అసమర్థమైనవని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ విమర్శించారు."ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోకపోవడంతో మాతో వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవాలని అగ్రరాజ్యం ఇతర దేశాలను బెదిరించడం మేం గమనిస్తూనే ఉన్నాం. అటువంటి బెదిరింపులను చట్టబద్ధమైనవిగా పరిగణించం. ఎందుకంటే సార్వభౌమ దేశాలు వాణిజ్య, ఆర్థిక సహకారం కోసం సొంతంగా తమ వాణిజ్య భాగస్వాములను ఎంచుకునే హక్కును కలిగి ఉంటాయని మేం విశ్వసిస్తున్నాం. అందుకు విరుద్ధంగా అమెరికా ఇలాంటి బెదిరింపులకు పాల్పడడం సరైన చర్య కాదు" అని దిమిత్రీ పెస్కోవ్ అన్నారు.రష్యా యుద్ధంలో ఎంత మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోతున్నా భారత్ పట్టించుకోవడం లేదని.. అందువల్ల ఆ దేశంపై గణనీయంగా సుంకాలు పెంచుతానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన మాటలపై ఇప్పటికే రష్యా స్పందిస్తూ.. అంతర్జాతీయ వేదికపై తన ఆధిపత్యం క్షీణించడాన్ని అమెరికా జీర్ణించుకోలేకపోతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆధునిక వలసవాదాన్ని పాటిస్తోందని తనను అనుసరించేందుకు నిరాకరిస్తున్న దేశాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్లు తీసుకొస్తోందని రష్యా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. గ్లోబల్ సౌత్‌లోని రష్యా భాగస్వాముల విషయంలో ట్రంప్ సుంకాల విధానంపై మాట్లాడుతూ.. సంబంధిత దేశాల సార్వభౌమాధికారంపై ప్రత్యక్ష ఆక్రమణగా, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నంగా పేర్కొన్నారు.

అన్ని విషయాలూ అసెంబ్లీలో చర్చిస్తాం

అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయ పాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ–, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు– జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

బంజారాహిల్స్‌లో డ్రైనేజీపై కుంగిన రోడ్డు

ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌తోపాటు– క్లీనర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు చెబుతున్నారు. కుంగిన చోట రోడ్డు కింద నాలా పైప్‌లైన్ ఉన్నట్లు– గుర్తించారు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాన్ని తొలగించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద ఉన్న మ్యాన్‌హోల్‌తో పాటు రోడ్డు కుంగింది. దీంతో రహదారిపై రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అదే రహదారిపై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. ఫలితంగా స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు మురుగు నీరు ప్రవహిస్తోంది.

అమెరికా సుంకాల యుద్ధం మరింత ఉధృతం

ఆజ్యం పోస్తున్నారు" అని ట్రంప్ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఐరోపా దేశాల అభ్యంతరాలను భారత్ ఇప్పటికే గట్టిగా తిప్పికొట్టింది. అణు పరిశ్రమ, విద్యుత్ వాహనాలు, ఎరువుల తయారీకి అవసరమైన పదార్థాలను రష్యా నుంచి అగ్రరాజ్యం దిగుమతి చేసుకోవడాన్ని ప్రశ్నించింది. మరోవైపు.. అమెరికా వైఖరిపై రష్యా సైతం మండిపడింది. భారత్‌పై వాణిజ్యపరంగా ఒత్తిడిని పెంచుతోందని విమర్శించింది. సార్వభౌమ దేశాలకు తమ వాణిజ్య భాగస్వాములను సొంతంగా ఎంచుకునే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది.

జయశంకర్, గద్దర్‌లకు సీఎం ఘన నివాళి

జయశంకర్ సార్ స్వరాష్ట్ర కలల జెండాను.. భవిష్యత్ అజెండాను ఎన్నడూ వదలిపెట్టలేదన్నారు. తెలంగాణే శ్వాసగా, ధ్యాసగా, లక్ష్యంగా బతికారని, కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. తన జీవితం తెలంగాణకు అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం, ప్రజలు ఏవిధంగా నష్టపోయారో గణాంకాలతో సహా ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్ దేనని ముఖ్యమంత్రి కొనియాడారు. జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆయన ఆశయ సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

గద్దర్ సేవలు మరువలేం..

తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతిని(ఆగస్టు 6) పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని, ఆయనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని ముఖ్యమంత్రి అన్నారు. పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని, పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని చెప్పారు. ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవలకు గుర్తింపుగా జూన్ 14వ తేదీన గద్దర్ పేరిట తెలంగాణ ఫిల్మ్ అవార్డులను సినీ కళాకారులకు, సినీ ప్రముఖులకు అందించడం జరిగిందన్నారు. గద్దర్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, వారి ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

సొంతపార్టీ నేతల్లోనే అభిప్రాయ భేదాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు పట్టుబట్టి విపక్షాలు తమను తామే దెబ్బతీసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు. చర్చల సమయంలో ప్రతిపక్ష నేతలు ప్రభుత్వం ముందు నిలవలేక ఓటమి పాలయ్యారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వచ్చిన ఒకేఒక్క అవకాశాన్ని కూడా వారు వినియోగించుకోలేకపోయారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఆ సమయంలో దేశ భద్రత విషయంలో వారి నిర్లక్ష్య ధోరణి.. సొంత పార్టీ నేతల్లోనే అభిప్రాయ భేదాలు బయటపడ్డాయన్నారు. ఇటువంటి ప్రతిపక్ష నేతలను ఇంకెక్కడా చూడలేదన్నారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

కాళేశ్వరంపై కక్ష సాధిస్తున్నారు

సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు.

ఆగస్టులో యూరియా వినియోగం ఎక్కువ

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు–గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు.

మెరుపు వరదలు

స్థానికులు పేర్కొంటున్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు సమాచారం.ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామీకి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామీతో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని ట్వీట్ చేశారు.

10 మంది సైనికులు గల్లంతు!

ఉత్తరాఖండ్‌లోని ధరాలీలో వరదలు బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. సహాయకచర్యలు చేపట్టేందుకు భారత సైన్యం రంగంలోకి దిగింది. కాగా.. సహాయక చర్యల్లో పాల్గొన్న సైనికుల్లో 10 మంది వరదల్లో గల్లంతైనట్లు సమాచారం. ఇప్పటికే వరదల ధాటికి ధరాలీ గ్రామం మొత్తం అతలాకుతలమైంది. ఇళ్లన్నీ ధ్వంసమయ్యాయి. నలుగురు మృతి చెందగా.. 50 మందికిపైగా గల్లంతయ్యారు

ఈవీఎంపై అనుమానాలున్నాయి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇలాంటి దేశంలో ఈవీఎంల వల్ల నష్టం జరుగుతున్నది. మేం వేసిన వారికి ఓటు పడడం లేదని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ క్రమంలో ఈవీఎంలను పక్కనపెట్టి, పేపర్ బ్యాలెట్‌లను తేవాలని మా పార్టీ తరపున ఎన్నికల కమిషన్‌ను కోరాం. పేపర్ బ్యాలెట్ విధానాన్ని నవంబర్‌లో జరిగే బీహార్ ఎన్నికల్లో అమలు చేయాలని కోరాం. ఆ తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానం అమలు చేయాలని మా పార్టీ తరపున కుండబద్దలు కొట్టినట్టు మా పార్టీ అభిప్రాయం చెప్పామని కేటీఆర్ తెలిపారు.

ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది..

ఎన్నికల సమయంలో పార్టీలు ఇచ్చే అడ్డగోలు హామీలు, తెలంగాణలో చూస్తే కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చినట్టు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి మభ్యపెట్టి గెలిచింది. ఈ విషయాలన్నీంటిని ఈసీకి వివరంగా చెప్పాం. ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోకి రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండకపోతే తప్పకుండా ఆ పార్టీని శిక్షించాల్సిన బాధ్యత కూడా ఈసీ మీద ఉంది. ఎన్నికల్లో ప్రజలను వంచించే ఏ పార్టీ అయినా అధికారంలోకి వచ్చాక మోసం చేస్తే సభ్యత్వాన్ని రద్దు చేసే విధంగా, ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హులుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని కేటీఆర్ పే

42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- ఇందిరాపార్కు వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహాధర్నా

హైదరాబాద్ (జనంసాక్షి) : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు పార్లమెంటులో చట్టం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆమోదించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదింపజేయాలని కోరారు. లేదంటే రాష్ట్రంలో గెలిచిన బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్వెస్లీ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేసేందుకు పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కానీ బీసీ రిజర్వేషన్ల అమలుకు, సామాజిక న్యాయానికి, కులగణనకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. రాజ్యాంగానికి కూడా వ్యతిరేకమని చెప్పారు. మనువాద రాజకీయాలను చేస్తున్నదని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లిములు ఉన్నారంటూ అందుకే ఆమోదించడం లేదంటూ బీజేపీ నాయకులు చెప్తున్నారని వివరించారు. అందులో బీసీ రిజర్వేషన్లలో హిందువులు కూడా ఉన్నారనీ, వారికి వ్యతిరేకమా? అని ప్రశ్నించారు. బీజేపీ ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నదని విమర్శించారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్లో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణలో ఎందుకు వ్యతిరేకిస్తున్నదని ప్రశ్నించారు. బీసీల ఓట్లు కావాలి కానీ వారికి రిజర్వేషన్లను కల్పించొద్దా? అని అడిగారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డంకిగా ఉన్న బీజేపీ తీరును గ్రామగ్రామాన ప్రజలకు వివరించాలని సూచించారు. ఆ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలంటూ కేంద్రంపై, ప్రధాని మోడీపై ఒత్తిడి తేవాలనీ, లేదంటే కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని డిమాండ్ చేశారు. బీజేపీలో చేరిన ఆర్ కృష్ణయ్య, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ స్పందించాలనీ, కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఢిల్లీకి కాంగ్రెస్ నాయకులే కాకుండా అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని కోరారు. బీజేపీకి వ్యతిరేకంగా బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఉండే పార్టీలను భాగస్వాములను చేయాలని చెప్పారు. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలు చేయొద్దని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలనీ, సీపీఐ(ఎం) మద్దతిస్తుందని అన్నారు.

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుతోపాటు ఆర్డినెన్స్ను సమర్థిస్తున్నామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం చెప్పారు. బీజేపీకి వక్రబుద్ధి ఉందన్నారు. అందుకే బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం లేదని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని విమర్శించారు. బీసీ బిల్లును ఆమోదిస్తే కాంగ్రెస్కు లాభం జరుగుతుందన్న అభిప్రాయంలో బీజేపీ ఉందన్నారు. అందుకే ఆమోదించడం లేదని చెప్పారు. ఆ బిల్లును వ్యతిరేకిస్తే బీహార్లో ఎన్నికల దృష్ట్యా ఆ నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. ఢిల్లీకి అన్ని శక్తులనూ తీసుకెళ్లి కేంద్రంపై రాజకీయ ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్పై న్యాయపరిశీలన పేరుతో కావాలనే నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే గవర్నరే నిర్ణయం తీసుకోవాలని కేంద్రం వెనక్కి ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై లబ్ది పొందేందుకు పార్టీలు యత్నిస్తున్న తీరును ఎత్తిచూపారు. పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెడితే ఏ పార్టీ రంగు ఏంటో బయటపడుతుందన్నారు. రాజ్యాంగంలో కులాల ప్రస్తావనే లేదనీ, వెనుకబడిన సామాజిక తరగతుల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలనే ప్రస్తావన ఉందని చెప్పారు.తెలంగాణకు చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేస్తున్నదని విమర్శించారు. దీంతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఆగాయని చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల కష్టాలు, బాధల్ని తీర్చే చట్టాలు చేయకుండా వారు మరింత ఇబ్బందులు పడేలా, కష్టాలపాలయ్యేలా చేస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు హోల్సేల్గా అమ్మేందుకు యత్నిస్తున్నదనీ, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను చేస్తున్నదని ఎండగట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పోరాడేందుకు సీఎం రేవంత్రెడ్డి రాష్ట్రంలోని అన్ని పార్టీలనూ కలుపుకుని ముందుకు పోవాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లను మొదటి నుంచీ బీజేపీ వ్యతిరేకిస్తున్నదనీ, అది ఆ పార్టీ నిర్ణయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ, ఆర్ శ్రీరాంనాయక్, ఆర్ అరుణజ్యోతి, పి ఆశయ్య, ఉడుత రవీందర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్లో కాంగ్రెస్ ఆందోళన

- గురువారం రాష్ట్రపతిని కలసి వినతిపత్రం సమర్పణ

న్యూఢిల్లీ (జనంసాక్షి) : పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. బుధవారం జంతర్ మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు. బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. పార్లమెంట్లో ఎంపీల వాయిదా తీర్మానాలు, ధర్నా, గురువారం రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాజకీయ వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- దక్షిణాఫ్రికా ఎన్ఆర్ఐ విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు గుర్రాల

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న రాజకీయ దురుద్దేశాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు దక్షిణాఫ్రికా ఎన్ఆర్ఐ విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు గుర్రాల తెలిపారు. చరిత్రలో ఎన్నో కమిషన్లు రాజకీయ ప్రయోజనాల కోసమే ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కమిషన్ల నివేదికలు ఏ ఒక్కటైనా న్యాయస్థానాల్లో నిలబడలేకపోయిన ఘట్టాలు ఎన్నో ఉన్నాయని, ఇప్పుడు తెలంగాణలో నడుస్తున్న డ్రామా కూడా అదే కోవకు చెందింది. కమిషన్ల పేరుతో రోజూ ఒక కొత్త సీరియల్ వేసి ప్రజల దృష్టిని మళ్లించే పనిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని స్పష్టంగా తెలుస్తోందని, ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని, వారిని ఆదుకోవాలనే లక్ష్యమే లేదని పేర్కొన్నారు. కేవలం కేసీఆర్ను రాజకీయంగా వేధించాలనే అజెండాతో ముందుకెళ్తున్నారని, ఇది నైతికంగా తప్పు, ప్రజా వ్యతిరేకమని తెలిపారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి ప్రాణాలే ఒడ్డిన మహానాయకుడని, ఆయన నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, అలాంటి నాయకుడిపై అసత్య ఆరోపణలు, బోగస్ కమీషన్లతో దాడులు చేయడం ఎంతో దురదృష్టకరమని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ డ్రామాల్ని, దురుద్దేశాల్ని తిరస్కరించనున్నారని తెలిపారు. తెలంగాణ గర్వంగా తలెత్తే రోజులు మళ్లీ రావాలని ఆకాంక్షించారు.

పిల్లలను అమ్మే గ్యాంగులతో నమ్రతకు లింక్

- నమ్రత పోలీస్ కస్టడీలో పలు విషయాలు వెల్లడి

హైదరాబాద్, ఆగస్ట్5 (జనంసాక్షి) : సృష్టి అక్రమ సరోగసీ, ఐవీఎఫ్ శిశువుల కొనుగోలు కేసులో అరెస్టయిన డాక్టర్ నమ్రత ఐదు రోజుల కస్టడీలో పోలీసులు కీలక విషయాలను రాబట్టారు. పిల్లల్ని అమ్మే గ్యాంగులతో కూడా డాక్టర్ నమ్రతకు సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రాకు చెందిన పిల్లల్ని కిడ్నాప్ చేసే ముఠాలతో నమ్రతకు లింకులు ఉన్నాయి. పిల్లల్ని కొని అమ్ముతున్న నందిని, హర్ష, పవన్లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసుల కస్టడీలో వెల్లడైంది. గతంలోనూ పిల్లల్ని అమ్ముతూ నందిని ,హర్ష, పవన్ అరెస్ట్ కావడం గమనార్హం. ఒక్కొక్క పిల్లాడిని 3 నుంచి 5 లక్షల రూపాయలు ఇచ్చి డాక్టర్ నమ్రత కొనుగోలు చేసినట్లు- తెలిసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే దంపతులను సరోగోసి వైపు మళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు- కస్టడీలో నమ్రత నిజం బయటపెట్టింది. నందిని, హర్ష, పవన్.. కలిసి కొన్ని ఏళ్ల నుంచి పిల్లల్ని అమ్ముతున్న గ్యాంగ్గా ఏర్పడ్డారు. హైదరాబాద్లో మరొక నాలుగు సెంటర్లకు కూడా పిల్లల్ని అమ్మినట్టు పోలీసులు గుర్తించారు. పెట్టీ- కేర్, హెడ్జ్ ,ఒయాసిస్, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లకు పిల్లలను అమ్మినట్లు- విచారణలో తేలింది. హైదరాబాద్, సికింద్రాబాద్లో ఉన్న పలు ఫెర్టిలిటీ సెంటర్లతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నాయి. పిల్లల అమ్మకాలతో పాటు యువతి, యువకులను ఈ గ్యాంగ్ ట్రాప్ చేసింది. యువతి, యువకుల వీర్యకణాలు, అండాలను సేకరించి అమ్ముకుంది. డాక్టర్ నమ్రత పెద్ద ఎత్తున ఈ గ్యాంగ్కు డబ్బులు ముట్ట జెప్పినట్లు- కస్టడీలో బయటపడింది. డాక్టర్ సదానందం సృష్టి కేసులో కీలక పాత్ర పోషించినట్లు- కూడా వెల్లడైంది. గాంధీ ఆసుపత్రిలో అనస్థీషియా డాక్టర్గా సదానందం కొనసాగుతున్నాడు. ప్రతి ఆపరేషన్ వెనుక సదానందం పాత్ర ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు.

కొండగట్టులో భారీగా భక్తుల రాక

- అన్నదానం టోకెన్ల కోసం ఎగబడ్డ జనం

జగిత్యాల, ఆగస్ట్ 5 (జనంసాక్షి) : అంజన్న పుణ్య క్షేత్రం కొండగట్టులో భక్తుల రద్దీ కారణంగా అన్నదానం టోకెన్ల కోసం కొట్లాట జరిగింది. కొండగట్టు- ఆంజనేయ స్వామి సన్నిధికి భక్తులు మంగళవారం భారీగా తరలివెళ్లారు. మంగళవారం పైగా శ్రావణ మాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున గుట్టకు చేరుకొని అంజన్నకు మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సూపరిండెంట్లు- సునీల్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు- చేశారు. నిత్యం అన్నదానం చేసే సత్రం దగ్గర టోకెన్ల కోసం భక్తులు ఎక్కువ మంది రావడంతో స్వల్ప తోపులాట జరిగింది. మంగళవారం కేవలం 200 మంది భక్తులకు అన్నదానం అవకాశం కల్పించడంతో సుమారు 300 పైగా భక్తులు చేరుకున్నారు. దీంతో టోకెన్ల జారీ చేసే దగ్గర స్వల్ప తోపులాట జరిగింది. అన్నదానం టోకెన్ల సంఖ్యను పెంచాలని ఈ సందర్భంగా భక్తులు డిమాండ్ చేశారు.

విద్యుత్ తీగ పడి యువరైతు దుర్మరణం

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 5 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఓ యువకుడు పొలానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో వాహనంతో సహా దగ్ధమై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లందు గ్రామానికి చెందిన పర్సిక రాజు(35) తన బైక్ వెళ్తుండగా గ్రామ శివారులో అతడిపై విద్యుత్ తీగ పడింది. బైక్ తో సహా అతడు కాలిపోవడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యుత్ అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేశారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని శవ పరీక్ష నిమిత్తం గుండాల ప్రభుత్వాత్రికి తరలించారు. మంటల్లో కాలిపోతున్న యువకుడిని చూసి కుటు-ంబ సభ్యులు, బంధువుల బాధపడే తీరు అందరినీ కలిచి వేసింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియా వైరల్ గా మారింది.

మరిన్ని సుంకాలు పెంచుతాం

- భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు

వాషింగ్టన్, ఆగస్టు 5 (జనంసాక్షి) : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభమవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

నాగారం భూదాన్ భూములపై విచారణ

హైదరాబాద్, ఆగస్ట్5 (జనంసాక్షి) : నాగారంలోని భూదాన్ భూములపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు ఉపసంహరించుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని పిటిషనర్ రాములు కోర్టుకు తెలిపారు. కానిస్టేబుల్ కోర్టు ముందు హాజరుకావాలని న్యాయమూర్తి గత విచారణ సందర్భంగా ఆదేశించారు. దీంతో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మంగళవారం న్యాయమూర్తి ఎదుట విచారణ హాజరయ్యారు. సీఐ వెంకటేశ్వర్లు

ఆదేశం మేరకు పిటిషనర్కు ఫోన్ చేశానని కానిస్టేబుల్ కోర్టుకు తెలిపారు. విలేజ్ హిస్టరీ రికార్డులో వివరాల నమోదు కోసం రాములుకు ఫోన్ చేసినట్టు- పేర్కొన్నారు. విత్‌డ్రా చేసుకోవాలని పిటిషనర్‌ను ఎందుకు బెదిరిస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఫిర్యాదులు మరోసారి రావొద్దని ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది.

వేమిరెడ్డి కుమారుడినంటూ మోసాలు

- కేటుగాడిని అరెస్ట్ చేసిన కేపీహెచ్‌బీ పోలీసులు

హైదరాబాద్, ఆగస్ట్5 (జనంసాక్షి) : నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి కుమారుడినని చెప్పి మోసాలకు పాల్పడుతున్న కేటుగాడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని గుంటూరు జిల్లాకు చెందిన విక్రాంత్రెడ్డి అలియాస్ వెంకటేశ్వర్లుగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీలోని ఓ లేడీస్ హాస్టల్లో తన బంధువును విక్రాంత్ చేర్పించాడు. ఈ క్రమంలో హాస్టల్ యజమానిగా ఉన్న మహిళతో పరిచయం పెంచుకున్నాడు. తాను ఎంపీ కుమారుడినని.. జూబ్లీహిల్స్లో జ్యూయలరీ షాపు ఉందని నిందితుడు ఆమెను నమ్మించాడు. దీంతో రీమోడలింగ్ చేయించాలంటూ గొలుసును విక్రాంత్‌కు హాస్టల్ యజమాని ఇచ్చారు. దీనికి మరింత బంగారం అవసరమని చెప్పి నిందితుడు రూ.లక్ష తీసుకుని కనిపించకుండా పోయాడు. మోసపోయినట్లు గ్రహించిన హాస్టల్ యజమాని.. కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై గతంలో 14 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

బావిలో దూకి కుటుంబం ఆత్మహత్య

వికారాబాద్, ఆగస్టు 5 (జనంసాక్షి) : వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలో ఓ విషాదం చోటుచేసుకుంది. చీమల్ దరి వద్ద అన్నా, చెల్లెలు బావిలో దూకి చనిపోయారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... చీమల్ దరి గ్రామంలోని ఓ వెంచర్ లో దంపతులు పని చేస్తున్నారు. దంపతుల మధ్య జరిగిన గొడవ తారాస్థాయికి చేరుకుంది. భర్తతో గొడవపడిన భార్య అలివేలు మనస్థాపానికి చెంది బావిలో దూకింది. భార్యను రక్షించాలని వెంటనే భర్త మాసయ్య బావిలో దూకాడు. అన్న, వదినను మునిగిపోవటం చూసి వారిని రక్షించేందుకు చెల్లెలు నాగమ్మ బావిలో దూకింది. బావిలో పడిన ముగ్గురిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. మొదట బావిలో దూకిన భార్య అలివేలు పరిస్థితి విషమంగా ఉంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మాసయ్య, చెల్లెలు నాగమ్మ మృతి చెందారు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినీ కార్మికుల సమ్మె

- చిరంజీవితో పలువురు నిర్మాతల భేటీ

హైదరాబాద్, ఆ గస్ట్ 5 (జనంసాక్షి) : సినీ కార్మికుల వేతన పెంపుపై టాలీవుడ్లో కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఫిల్మ్ ఛాంబర్, ఫిల్మ్ ఫెడరేషన్ల మధ్య సఖ్యత కుదరడం లేదు. దీంతో ప్రముఖ నటుడు చిరంజీవితో పలువురు నిర్మాతలు మంగళవారం ఆయన నివాసంలో భేటీ- అయ్యారు. ఆ వివరాలను నిర్మాత సి. కల్యాణ్ మీడియాకు వెల్లడించారు. నిర్మాతల నిర్ణయాన్ని చిరంజీవి అడిగి తెలుసుకున్నారు. యూనియన్ నాయకుల వాదన కూడా వినాలన్నారు. మూడు రోజుల్లో ఇరు వర్గాలు సామరస్యంగా చర్చించుకోవాలని సూచించారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే తాను జోక్యం చేసుకుంటానని తెలిపారు అని వివరించారు. చిరంజీవిని కలిసిన వారిలో అల్లు అరవింద్, సురేశ్‌బాబు, కె.ఎల్. నారాయణ, రవిశంకర్, ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ తదితరులున్నారు.

13న క్విట్ కార్పోరేట్స్ డేను జయప్రదం చేయండి

- సంయుక్త్ కిసాన్ మోర్చా పోస్టర్ రిలీజ్ లో రాష్ట్ర కన్వీనర్ల పిలుపు

హైదరాబాద్ (జనంసాక్షి) : ఆగస్టు 13న క్విట్ కార్పోరేట్స్ డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారత్- ఇంగ్లాండ్ వాణిజ్య ఒప్పందాల కాపీలను దగ్ధం చేయాలని, రాస్తారోకోలు, ప్రదర్శనలు, వాహనాల ర్యాలీలు నిర్వహించాలనిసంయుక్త్ కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్ ,పశ్యపద్మ, కెచ్చల రంగయ్య, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య, ఆర్ వెంకట్ రాములు, నాగిరెడ్డి, రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. హిమాయత్ నగర్ లోని రాజ్ బహదూర్ గౌడ్ హాలులో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంపై 25% సుంకాలను, రష్యాతో చమురు వాణిజ్య ఒప్పందానికి శిక్షాత్మక పన్నును విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన బెదిరింపులను తీవ్రంగా ఖండించారు. సార్వభౌమ దేశాలను బెదిరించడానికి సుంకాలను ఆయుధంగా మారుస్తాయని, అమెరికన్ కార్పొరేషన్లకు బహిరంగ మార్కెట్లను డిమాండ్ చేస్తాయని, భారత ప్రభుత్వం ఈ బెదిరింపులకు సున్నితంగా లొంగిపోవడం కూడా అంతే ఆందోళనకరమైనది, ఇది పాశ్చాత్య సామ్రాజ్యవాద ప్రయోజనాలకు దాని పెరుగుతున్న విధేయతను ప్రతిబింబిస్తుందని, ఇటీవల సంతకం చేయబడిన భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందంలో ఈ లొంగుబాటు మరింత స్పష్టంగా కనిపిస్తుందని, ఇది విదేశీ కార్పొరేట్ లాభాల బలిపీఠం వద్ద భారతదేశ రైతులు, కార్మికులు మరియు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని త్యాగం చేసే ఒప్పందమని తెలిపారు. బెదిరింపులను గట్టిగా తిరస్కరించే బదులు, కేంద్ర ప్రభుత్వం మౌనంగా స్పందించిందని తెలిపారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు మరియు దేశభక్తిగల పౌరులను ఆగస్టు 13, 2025న జరిగే దేశవ్యాప్త ప్రతిఘటన దినోత్సవంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వ్యక్తి ఇంట్లో బుల్లెట్, గంజాయి స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 5 (జనంసాక్షి) : మీర్పేట్లోని ఓ ఇంట్లో తుపాకీ బుల్లెట్ కలకలం సృష్టించింది. ఓ యువకుడి దగ్గర బుల్లెట్లతో పాటు గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మీర్పేట్లోని ఎస్ఎల్ఎన్ ఎస్ కాలనీలో చంద్రశేఖర్ అనే వ్యక్తి రెండేళ్లుగా అద్దెకు ఉంటున్నాడు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో దొంగతనం చేసి అద్దె ఇంట్లో తలదాచుకుంటున్నాడు. పోలీసులు చంద్రశేఖర్ అరెస్ట్ చేసి బుల్లెట్తో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
6 ఆగస్టు 2025

కులం ప్రేమ పరువు హత్యలు



సమాజంలో నేడు తీవ్రమైన ఆర్థిక అసమానతలు, ఆకలికి అలమటిస్తూ కాలాన్ని వెల్లధిస్తున్నట్టి పేద ప్రజలు, నిరుద్యోగం లాంటి పరిస్థితులు నెల కొనీ ఉన్నాయి. పాశ్చాత్య సంస్కృతిని, అశ్లీలాన్ని మెండుగా పెంచి, పోషిస్తు న్న మార్కెట్ వ్యవస్థ, విచ్చలవిడి ప్రేమాలపనల కథనాలతో నిరంతరము హింసను సమాజంలో జొప్పిస్తున్న సినిమాలు, అన్లిమిటెడ్ డేటా రూపంలో అసాంఘిక, అశ్లీల కంటెంట్ సప్లై చేస్తున్నట్టి ప్రైవేట్ టెలికాం సంస్థలు ఇవి నేడు పిల్లలను కూడా కన్స్యూమర్స్ గా మార్కెట్ విస్తరణలో భాగం చేసింది. తల్లి తండ్రులు కుటుంబ పోషణ నిమిత్తం ఉద్యోగ రీత్యా ఇంటికి దూరంగా పోతున్న సందర్భాలలో పసి తనము నుంచే పిల్లలు ఇండ్లలో ఒంటరిగా జీవిస్తుంటారు. తల్లి తండ్రులకు తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆపేచన ఉండే ఉంటది కానీ పరిస్థితులు వారిని నిస్సహాయులు గానే మిగులుస్తుంది. అమ్మాయిలు తమ పట్ల ప్రేమగా, స్నేహంగా ఉన్నట్టి వ్యక్తుల తో స్నేహంగానే పలకరించినా, చనువుగా ఉన్నా సమాజం ఒప్పుకోదు. వారిని వెంటాడుతూనే ఉంటుంది. వేగంగా విస్తరిస్తున్న సామ్రాజ్యవాదం ఇన్స్టాగ్రామ, వాట్సాప్, యూ ట్యూబ్ లాంటి వాటిని ఒంటరి జీవితాలకు దూర మనుషులను సైతం దగ్గరగా తీసుకువచ్చింది. లీటరు పాల ప్యాకెట్ పై పడే జీఎస్టీ సమాన డబ్బుతో వారం రోజులకు సరిపడా అన్లిమిటెడ్ డేటా పిల్లలకు అందుబాటులోకి తెచ్చింది పర్యవసానంగా పిన్న వయసులోనే ఇంట్లో కూర్చుని పిల్లలు పరిచయాలు పెంచుకోవడాలు, ప్రేమించుకోవడాలు, పాశ్చాత్య సంస్కృతిలోంచి పుట్టుకొచ్చిన పబ్, డేటింగ్ లాంటి కల్చర్స్ ను అలవాటు చేసుకుంటున్నారు. ఇవి ప్రభుత్వాలు సామ్రాజ్యవాదాన్ని విస్తరింపచేసేటందుకు కల్పిస్తున్నట్టి పరిస్థితులు.

తల్లి తండ్రులు ఇద్దరు కష్టజీవులుగా ఉన్నట్టి సమాజంలో ఒంటరిగా జీవితాన్ని ఈడ్చుకుంటూ మంచి, చెడు లకు గురైనట్టి పిల్లల విషయంలో పెంపకంలో లోపమనట్టుగా చెప్పడం సరైంది కాదు. రెండవ అంశం సంబంధాలు మరియు పెళ్ళిళ్ళ విషయం, స్నేహ సంబంధాలు పెళ్ళికి దారి తీస్తే అవి ప్రేమ పెళ్ళిళ్ళు, అదే పెద్దలు నిర్ణయించే సంబంధాలు కట్టుబాట్ల మధ్య జరిగే పెళ్ళిళ్ళు సాంప్రదాయ పెళ్ళిళ్ళు. అయితే, మొదటి రకం పెళ్ళిళ్ళు స్నేహం తో మొదలయ్యి ఒకరికొకరు అర్థం చేసుకుని కలిసి జీవిద్దామని ముందుకొచ్చి వాగ్దానాలతో ఒకటిగా అయ్యే వంటివి. ఇవి ఎక్కువగా సమాజం గీసిన కులము, మతము అనే గీతలను చెరిపేసి తీసుకునే నిర్ణయాలు. ఇవి కులాంతర వివాహాలు మరియు మనందరి అవగాహన ప్రకారం కుల రహిత సమాజానికి దోహదపడేవి. అంబేద్కర్ కుల రహిత సమాజం కొరకు పాటించాలని సమాజానికి ఇచ్చిన సందేశం ఇది. ఈ పెళ్ళిళ్ళు సమాజంలో ఇంతవరకు పూర్తి ఎత్తున ఆచరణలోకి రాలేదు దానికి కారణం మనది కుల సమాజం. ప్రభుత్వంలో ఎవరు వచ్చిన కులాలకే పెద్ద పీట వేస్తుంటారు. ఎందుకంటే, నేడు కులం అధికారము సాధించడం మరియు వనరులపై ఆధిపత్యం కొరకు పనికి వచ్చే సాధనంగా, పెట్టుబడిలాంటిదిగా గుర్తించబడింది. అధికారానికి దగ్గరగా ఉండే కులాలు లేక ఆధిపత్య కులాలు వీరు పాలకులుగా దూరంగా మిగిలిన కులాలు సమాజంలో పాలితులుగా గుర్తించబడినారు, దూరంగా ఉన్న కులాలు ఎప్పటికీ విడిపోయే ఉంటారు. అయితే, ఆధిపత్య కులాలు అధికారము లేక సమాజం పై వారికున్న పట్టును కోల్పోయినప్పుడల్లా అవమానంగా అనిపించి కులానికి పరువు అనే ఈగో తొడిగించుకున్నారు. కులంతో పరువును తిరిగి పొందేందుకు అట్టి పరువును ఎప్పటికీ నిలబెట్టుకునేందుకు హింసకు పాల్పడడం, హత్యల ద్వారా మనుషులను నిర్మూలించడం వరకు ఈ ఆధిపత్య కుల సమాజం ఎదిగింది. మనువాదాన్ని ఆచరించే వీరు, ఇండ్లల్లో ఉండే ఆడపడుచుల జీవన విధానాన్ని పూర్తిగా శాసిస్తారు. పూర్తిగా పితృస్వామ్య సమాజంగా ఏర్పడి ఆడపడుచుల ఇష్ట అయిష్టాలను కూడా పరువు చట్రంలో బాగంగానే చూస్తారు. ఇప్పుడు రాను రాను ఈ సంప్రదాయము విడిపోయి ఉన్నట్టి అట్టడుగు వర్గాల / పాలితుల సమాజానికి కూడా పాకింది. ఇప్పుడు ఇక్కడ కూడా పరువు హత్యలు చోటు చేసుకుంటున్నాయి.

సంబంధాలు నిర్ణయించే విషయంలోకి వస్తే హిందూ సమాజంలో దగ్గరి సంబంధాలలో పెళ్ళిళ్ళు చేసుకోవద్దని కొన్ని కులాలకు ఆంక్షలు విదిస్తే ఇంకొన్ని కులాలకు అదే సమాజం సబబే అని ఆచరణకు పెట్టింది. ఆస్తులు కూడబెట్టుకొనికే మరియు ఇతర వాణిజ్య అవసరాల కొరకు ఇలాంటి పెళ్లిళు జరుగుతాయి, మేనరికం పెళ్లిళ్లు కూడా ఈ కోవకే చెందుతాయి. అలాగే, సమాన హోదా కలిగిన వ్యక్తుల మధ్య జరిగే పెళ్ళిళ్ళకు కులం తో సంబంధం లేకున్న హోదాను ఆస్తిగా భావించి చేసుకున్న పెళ్ళిళ్ళే అనిపించుకుంటవి. ఇస్లాం మతంలో తో బుట్టువులకు మినహాయించి దగ్గరి బంధుత్వంలో కూడా ఎవరైనా ఎవరితోనైనా పెళ్ళిచేసుకునే స్వేచ్ఛ కల్పించారు. క్రిస్టియన్, బౌద్ధ సమాజంలో కూడా అలాంటి స్వేచ్ఛే ఉంది, ఆచరిస్తున్నారు కూడా ఈ మతాలలో కట్నం ప్రస్తావన తక్కువ ఉంటుంది (ఇప్పుడు ఇక్కడ కూడా తీసుకుంటున్నారని, మన దృష్టికి వస్తుంది). ప్రపంచం ఉనికిలోకి వచ్చి నాగరికత వెలిసే దాకా కేవలం జెండర్ ఆధారంగా సంబంధాల కొనసాగింపు ఆచరణలో ఉండింది అది ఇప్పటికీ నాగరికతకు దూరంగా బ్రతుకుతున్నట్టి కొన్ని తెగలలో కొనసాగుతునే ఉంది. నాగరికత చెందిన సమాజం ప్రపంచానికి ఇచ్చుకున్నట్టి గొప్ప కానుక కుటుంబ వ్యవస్థ అని చెప్పుకుంటారు. అయితే, స్నేహ సంబంధాలతో కొత్త కుటుంబాలు వెలిసి మరో మెరుగైన సమాజ పురోగమనం కొనసాగింపచేయొచ్చు అనే ఆలోచనను కూడా ఆహ్వానించాల్సిందే, అది నేటి సమాజానికి అవసరము కూడా. అయితే, నేడు కులం కేంద్ర బిందువుగా ఉండి అధికారము దాని చుట్టే ఉండే సమాజం లో అటువంటి పెళ్లిళ్లు ఆచరణ సాధ్యం కష్టతరమౌతుంది, ఇంకొన్ని పరువు హత్యలకు దారితీస్తుంది. కులాలను మోసే ప్రభుత్వాలు, అధికారానికి దూరంగా విడిపోయిన కులాలను పట్టించుకోవు, వారికి ఓటు బ్యాంకుగా ఉన్న సమూహాలు వారు కాబట్టి, కుల రహిత, స్నేహ భావంతో కూడిన నూతన సమాజ నిర్మాణం కొరకు నూతన ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పరచుకోవడమే మన లక్ష్యం కావాలి.

పి. యం. రాజు,
పౌర హక్కుల సంఘం,
తెలంగాణ.

"వెలుగులు-చీకట్లు"

మేల్కొలిపే విద్యా విధానం మేం పాటిస్తాం
మెదడు తక్కువగాని పద్ధతి మీరు పాటించండి
శాస్త్రవేత్తల గొప్ప తనాన్ని మేము చెపుతాం
సత్యహీనుల గొప్పతనాన్ని మీరు చెప్పండి
శాస్త్రీయ విధానాన్ని మేం అవలంబిస్తాం
సంఘద్రోహులను మీరు అనుసరించండి
మూఢనమ్మకాలను మేం చెండాడుతాం
మూర్ఖపు సిద్ధాంతాలు మీరు పాటించండి.
కలల సౌధాలను మేము నిర్మిస్తాం
కర్మ సిద్ధాంతాలను మీరు పాటించండి .
ఆత్మగౌరవానికి మేం విలువిస్తాం
అంగడి సరుకులా మీరు అమ్ముడు పొండి.
పాలిచ్చి పెంచిన అమ్మను మేం ప్రేమిస్తాం
పాలకుల బానిస కుక్కల్లా మీరు ఉండండి
సామాజిక రుగ్మతలకు మేం వైద్యం చేస్తాం
సమాజంలో అసమాన రోగుల్లా మీరు బతుకండి.
తిమిరాన్ని తరిమే సూర్యుడై మేం ఉదయిస్తాం
తికమక పడుతూ చీకట్లో మీరు బతకండి.
ప్రపంచమంతా ప్రేమను మేము పంచుతాం
పాషాణ హృదయాలతో మీరు బతకండి

నెరుమట్ల చైతన్య 9491470746.

ఇంకెవరు!వాళ్లే!

తొక్కేసి ఎక్కేవాళ్ళు
ఎక్కేసి తొక్కేవాళ్ళు
దిక్కులేకుండా చేసి
జనాన్ని తలోదిక్కు
విసిరేసినవాళ్లు
ఇంకెవరు!వాళ్ళే!

అజ్ఞానంలోనే ఉంచి
మూఢత్వంలో ముంచి
మహిమలు అద్భుతాలు
కొల్లలుగా సృష్టించి
ప్రచారం చేసినవాళ్లు
ఇంకెవరు!వాళ్ళే!

ఏ మతమైనా కానీయ్
దేవుడితో వ్యాపారం!
మంత్రతంత్రాలవికారం!
వికారార్థ ఉచ్ఛారణం!
భ్రమలపాల్జేసినవాళ్లు
ఇంకెవరు!వాళ్ళే!

అజ్ఞానం శాశ్వతంకాదు
సైన్స్ విజ్రుంభించింది!
వీళ్ల గుట్టు బైటపెట్టింది!
వీళ్లకు,వీళ్ల అబద్ధాలకు
కాలం చెల్లి ఏడ్చేవాళ్ళు
ఇంకెవరు!వాళ్ళే!

దేవుడు ఉన్నాడు అని
వీళ్లు చెప్పిన అబద్ధానికి
ఇంకా కాలం చెల్లలేదు!
వీళ్లు కల్పించిన భ్రమలు
జనంలోఅలాగేఉన్నాయి
ఎవరు వీళ్లు? ఇంకెవరు!

భారతీయ సమాజాన్ని
సర్వనాశనం చేసినోళ్లు
చీల్చి ఛండాడిన వాళ్లు
మళ్ళీఅవే దుర్మార్గాలు
కొనసాగిస్తున్న వాళ్లు
ఇంకెవరు!వాళ్ళే!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

" క్షణక్షణం "

ఈ క్షణం బతికితే చాలు,
మరుక్షణం ఎలాగైనా
బతికేస్తాం.
బతుకే భారమైతే -
లోలోన కాసింత ఆశ
పుట్టించుకోవాలి,
ఊరటగా మిగిలిన మాటల్ని
గుండె లోతుల్లో
పోగుచేసుకోవాలి.
అప్పుల్లో కూరుకుపోయినా,
వేదనల్లో ఈ క్షణం తడి
తడిగా తొయ్యబడినా,
కొత్త ముఖాల్ని
వెతుక్కోవాల్సిందే.
లేని రేపు కోసం
వెంపర్లాడుట కంటే,
ఉన్న ఈ క్షణాన్ని
నిశ్శబ్దంగా, నిండుగా
బతికితే -
అదే శాంతీ,
అదే జీవితమూ!

-బాలాజీ పోతులు, 8179283830

సామాజిక న్యాయం కేవలం మాటల్లో ఉండే భావన కాదు, అది చర్యల ద్వారా సాకారమయ్యే సంకల్పం. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో వెనుకబడిన వర్గాల (బీసీ) ప్రస్తావన తరచూ వినిపించినప్పటికీ, వారు ఎదుర్కొంటున్న అసమానతలు పరిష్కారమయ్యే దిశలో ముందడుగు పడటం అరుదు. అయితే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసమానతలను తొలగించే దిశగా చారిత్రక నిర్ణయం తీసుకుంది. బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇది కేవలం బీసీల హక్కుల గురించి మాత్రమే కాదు, సమాజంలో వారి గౌరవాన్ని, సమానత్వాన్ని పునరుద్ధరించే ఉద్యమం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్య సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తూ, ఢిల్లీలో అఖిలపక్ష ఉద్యమాన్ని నడుపుతోంది. ఈ ఉద్యమం రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పానికి నిదర్శనం.

'బీసీ రిజర్వేషన్ల చట్టం' అమలుకై... ఢిల్లీలో

కాంగ్రెస్ అఖిలపక్ష ఉద్యమం

సామాజిక న్యాయం అనేది కేవలం మాటల్లో ఉండే భావన కాదు, అది చర్యల ద్వారా సాకారమయ్యే సంకల్పం. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో వెనుకబడిన వర్గాల (బీసీ) ప్రస్తావన తరచూ వినిపించినప్పటికీ, వారు ఎదుర్కొంటున్న అసమానతలు పరిష్కార దశలోకి రావడం చాలా అరుదు. అయితే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసమానతలను తొలగించే దిశగా చారిత్రక నిర్ణయం తీసుకుంది. బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇది కేవలం బీసీల హక్కుల గురించి మాత్రమే కాదు, సమాజంలో వారి గౌరవాన్ని, సమానత్వాన్ని పునరుద్ధరించే ఉద్యమం. ఈ ఉద్యమం బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అగ్రస్థానాల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్న నిబద్ధతకు నిదర్శనం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్య సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తూ, ఢిల్లీలో అఖిలపక్ష ఉద్యమాన్ని నడుపుతోంది. ఈ ఉద్యమం ఒక సంకల్పం, కార్యాచరణ, ఉద్యమం యొక్క సమ్మిళిత రూపం.

రాహుల్ గాంధీ సారథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కేబినెట్ మంత్రుల ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. కామారెడ్డి డిక్లరేషన్‌తో ప్రారంభమై, కుల గణన సర్వే, కేబినెట్ ఆమోదం, శాసనసభలో చట్టం రూపొందించడం, గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి బిల్లు పంపడం వరకు ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా సమన్వయంతో పనిచేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఢిల్లీలో మూడు రోజుల కార్యాచరణలో భాగంగా, ఆగస్టు 5న పార్లమెంట్‌లో 'తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు' అంశంపై వాయిదా తీర్మానం అందించాం. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా, ఆగస్టు 7న రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. ఈ ధర్నాలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇండియా కూటమి నాయకులు, దేశవ్యాప్తంగా ఇతర ముఖ్య నేతలు పాల్గొంటారు. వేలాది మంది బీసీ నాయకులు ప్రత్యేక రైళ్లలో ఢిల్లీ చేరుకున్నారు.

తెలంగాణలో కుల గణన సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించబడింది. కర్ణాటక, బిహార్‌లో జరిగిన సర్వేలలో న్యాయపరమైన చిక్కులను అధ్యయనం చేసి, తెలంగాణలో అలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నాం. 2024 ఫిబ్రవరి 4న కుల గణనపై తీర్మానం, 2025 ఫిబ్రవరి 4న కేబినెట్ ఆమోదం, అసెంబ్లీ తీర్మానం జరిగాయి. 57 ప్రశ్నలు, 77 ఉప ప్రశ్నలతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై సమాచారం సేకరించాం. ప్రతి జిల్లాలో 150 కుటుంబాల ఎన్యూమరేషన్ బ్లాక్‌లు, 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ నియామకంతో లక్ష మంది ఉద్యోగులతో సర్వే నిర్వహించాం. సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించాం. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటై, సర్వే డేటాను షెడ్యూల్డ్ కులాలు, తెగలు, బీసీల సంక్షేమం కోసం ఉపయోగిస్తోంది. ఈ సర్వే దేశంలో అత్యంత సాంకేతిక, పరిపూర్ణ సర్వేల్లో ఒకటిగా నిలిచింది.

తెలంగాణలో బీసీలు అతి పెద్ద సామాజిక వర్గం అయినప్పటికీ, ప్రాతినిధ్యంలో తక్కువ శాతం మాత్రమే కలిగి ఉన్నారు. ఈ అసమతుల్యతను గుర్తించిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం, కామారెడ్డి డిక్లరేషన్‌తో ప్రారంభించిన కుల గణన సర్వే ద్వారా నిజాయితీగా తమ బాధ్యతను నిర్వర్తించింది. లక్షల కుటుంబాల నుంచి విద్య, ఉపాధి, ఆర్థిక స్థితిగతులపై స్పష్టమైన డేటా సేకరించడం ద్వారా బీసీల వెనుకబాటుతనానికి నైతిక, సమాచారపరమైన బలం ఏర్పడింది. 2025 ఫిబ్రవరి 27న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏకసభ్య కమిషన్ ఏర్పాటై, సర్వే డేటా విశ్లేషణతో బీసీల వెనుకబాటుతనం కొనసాగుతున్నట్లు నివేదిక సమర్పించింది. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ సిఫారసు చేసింది. ఈ సిఫారసులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం, బీసీలకు జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం పెంచేందుకు 2025 మార్చి 6న కేబినెట్ ఆమోదం, మార్చి 17న శాసనసభలో రెండు బిల్లులు ప్రవేశపెట్టింది. ఈ బిల్లు గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి చేరి, ప్రస్తుతం ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంది.

సెప్టెంబర్ 30 నాటికి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపింది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లును ఆమోదించాలని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను కలుపుకుని ఉద్యమ కార్యాచరణ తీసుకున్నాం. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ గా ఏర్పడి సబ్బండ వర్గాలు ఐక్యంగా రాష్ట్రాన్ని సాధించినట్లే, ఇప్పుడు బీసీలకు సామాజిక న్యాయం, రిజర్వేషన్ల పెంపు కోసం రాజకీయాలకు అతీతంగా ఢిల్లీలో పోరాడాలని నిర్ణయించాం. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం అమలై, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటినా సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ తీర్పు బీసీ రిజర్వేషన్లకు కలిసొచ్చే అంశం. లక్ష మంది ఉద్యోగులతో పారదర్శకంగా సర్వే చేసిన డేటాతో, 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని తెలంగాణ ప్రభుత్వం నమ్మకంతో ఉంది.

అయితే, బీజేపీ నేతలు 'ముస్లిం రిజర్వేషన్ల' పేరుతో ఈ బిల్లును అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. శాసనసభలో మద్దతిచ్చిన బీజేపీ, ఢిల్లీలో మాట మార్చడం బీసీ సమాజానికి అన్యాయం. గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో ముస్లిం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లను వ్యతిరేకించని బీజేపీ, తెలంగాణలో వ్యతిరేకిస్తుంది. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీసీ ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటెల రాజేందర్, ఆర్ కృష్ణయ్యలు ఈ అన్యాయాన్ని అడ్డుకోవాలి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు బీసీ వ్యతిరేక వైఖరిని కొనసాగిస్తున్నారు. బీజేపీలో బీసీ నాయకులను అణగదొక్కే విధానం స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీని ప్రకటించిన బీజేపీ, బండి సంజయ్‌ను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసింది. సీనియర్ బీసీ నాయకులు ఉన్నా, బీసీ వ్యతిరేకి రామచంద్రరావును రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం బీజేపీ ద్వంద్వ వైఖరిని చూపిస్తుంది.

రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో 'జితీ ఆబాదీ, ఉతీ హిస్సేదారీ' అని చెప్పి, కుల గణన ద్వారా సామాజిక న్యాయం సాధిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో కామారెడ్డి డిక్లరేషన్‌తో కుల గణన చేసి, దేశానికి దిశానిర్దేశం చేసింది. ఈ సర్వే దేశంలో అత్యంత పారదర్శక, సాంకేతిక సర్వేల్లో ఒకటిగా నిలిచింది. తెలంగాణలో కుల గణన తర్వాత జన గణనలో కుల గణన చేస్తామని కేంద్రం ప్రకటించడం ఈ ఉద్యమం ప్రభావాన్ని చూపిస్తుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించి, బీసీ వ్యతిరేక వైఖరిని చూపింది. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్‌లు బీసీ బిల్లును వ్యతిరేకిస్తూ, రాజకీయ లబ్ధి కోసం మొసలి కన్నీరు కారుస్తున్నాయి. గతంలో జంతర్ మంతర్ ధర్నాకు 15 పార్టీలు మద్దతిచ్చినా, బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు తెలపలేదు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు నేస్తంగా నిలిచింది. ఈ ఉద్యమం కేవలం చట్ట ప్రక్రియ కాదు, సామాజిక పరివర్తనకు దారితీసే ప్రయత్నం. బీసీలకు న్యాయం జరిగితే, అది సమాజానికి న్యాయం జరిగినట్లే. ఈ చట్టం తెలంగాణకు గర్వకారణం, దేశానికి మార్గదర్శకం. అన్ని పార్టీలు రాజకీయ గీతలు దాటి, సమాన సమాజ నిర్మాణానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. బీసీల హక్కుల కోసం ఢిల్లీలో జరిగే ఈ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాలు, మేధావులు, కుల సంఘాలు ఐక్యంగా పాల్గొని, సామాజిక న్యాయాన్ని సాధించాలని ఆశిస్తున్నాం. ఈ ఉద్యమం భారతీయ ప్రజాస్వామ్యానికి ఆత్మవిశ్వాసాన్ని తిరిగి ఇచ్చే చారిత్రక ఘట్టం. తెలంగాణ రాష్ట్రం సామాజిక న్యాయ శిఖరాన్ని అధిరోహించేందుకు ఢిల్లీ తలుపులు తట్టుతోంది. ఇది కేవలం ఒక చట్ట ప్రయాణం కాదు, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం జరిగే ప్రామాణిక యత్నం. ఈ ఉద్యమం తెలంగాణ చరిత్రలోనే కాక, దేశ చరిత్రలో స్థానం సంపాదించబోతుంది.

- పొన్నం ప్రభాకర్ గౌడ్,
రాష్ట్ర మంత్రి, బీసీ సంక్షేమ శాఖ

గిరిజన హక్కుల యోధుడు శిబూ సోరెన్



"శిబూ సోరెన్ గిరిజన హక్కుల యోధుడు, జార్ఖండ్ ఆత్మ" జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకుడు, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ (1944-2025) మరణం భారత రాజకీయాల్లో ఒక శకానికి తెర దించింది. గిరిజన హక్కుల కోసం, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం ఆయన చేసిన అవిశ్రాంత పోరాటం, జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఉద్యమం ఆయన వారసత్వాన్ని శాశ్వతంగా నిలిపాయి. ఆయన జీవితం, సాధనలు, వివాదాలు, సవాళ్లను పరిశీలిస్తూ, ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తూ ఈ వ్యాసం విశ్లేషణాత్మక దృక్పథాన్ని అందిస్తుంది. 1944 జనవరి 11న బీహార్‌లోని (ప్రస్తుత జార్ఖండ్‌లో) నెమ్రా గ్రామంలో జన్మించిన శిబూ సోరెన్ జీవితం కష్టాలతో మొదలైంది. 15 ఏళ్ల వయసులో వడ్డీ వ్యాపారుల దాడిలో తండ్రి షోబరన్ సోరెన్ మరణం ఆయన జీవితంపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ ఘటన ఆయనలో సామాజిక అన్యాయాలపై పోరాట స్ఫూర్తిని రగిల్చింది. హజారిబాగ్‌లోని గోలా హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన శిబూ సోరెన్, 1962లో రూపి సోరెన్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ వ్యక్తిగత నేపథ్యం ఆయన రాజకీయ జీవితానికి బలమైన పునాది వేసింది. శిబూ సోరెన్ జీవితం గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం అంకితమైంది. 1970లలో జార్ఖండ్ ముక్తి మోర్చాను స్థాపించి, గిరిజనుల హక్కుల కోసం, బీహార్ నుండి జార్ఖండ్ ను వేరు చేయాలనే ఉద్యమాన్ని నడిపించారు. ఈ ఉద్యమం గిరిజన సమాజానికి ఆర్థిక, సామాజిక న్యాయం కోసం పోరాడింది. ఆయన నాయకత్వంలో జెఎంఎం 2000లో జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడింది. ఈ సాధన తెలంగాణ ఉద్యమం వంటి ఇతర ప్రాంతీయ ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచింది, దీనిని బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ కూడా గుర్తించారు. సోరెన్ రాజకీయ జీవితం 1980లో దుమ్కా నుండి లోక్‌సభ సభ్యుడిగా ప్రారంభమై, 1980-84, 1989-98, 2002-19 వరకు ఆ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా (2004, 2004-05, 2006) పనిచేశారు. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా మూడు సార్లు (2005, 2008-09, 2009-10) బాధ్యతలు నిర్వర్తించారు. శిబూ సోరెన్ జీవితం వివాదాలకు అతీతం కాదు. 1994లో తన వ్యక్తిగత కార్యదర్శి శశి నాథ్ ఝా హత్య కేసులో దోషిగా నిర్ధారణ అయ్యింది. ఇది ఆయన రాజకీయ జీవితంపై మచ్చ తెచ్చింది. ఇతర క్రిమినల్ ఆరోపణలు కూడా ఆయనను వెంటాడాయి. ఈ ఆరోపణలు ఆయన గిరిజన నాయకుడిగా సాధించిన విజయాలను కొంతమేర కప్పిపుచ్చాయి. అయితే, ఈ వివాదాలు ఆయన పోరాట స్ఫూర్తిని, గిరిజనుల కోసం చేసిన కృషిని పూర్తిగా తిరస్కరించలేవు. ఆయన అనుయాయులు ఈ ఆరోపణలను రాజకీయ కుట్రలుగా భావించారు, కానీ న్యాయవ్యవస్థ దృష్టిలో ఇవి ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపాయి. ఆరోగ్య సమస్యలు కూడా ఆయన జీవితంలో సవాళ్లుగా నిలిచాయి. 2023లో కరోనా సోకడం, ఆ తర్వాత మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ 2025 జూలైలో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆయన ఆరోగ్యం విషమించడంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స చేసినప్పటికీ, 2025 ఆగస్టు 4న ఆయన కన్నుమూశారు. శిబూ సోరెన్ ఘనతలు జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. జెఎంఎం అధ్యక్షుడిగా 38 ఏళ్లు (1987-2025) నాయకత్వం వహించి, గిరిజన సమాజ గుర్తింపు కోసం అవిరళ కృషి చేశారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు ఆయన జీవితంలో అతి పెద్ద విజయం. ఈ ఉద్యమం గిరిజనులకు రాజకీయ, ఆర్థిక శక్తిని ఇచ్చింది. తెలంగాణ ఉద్యమంలో కీలక దశలో ఆయన సహకారం, యూపీఏ ప్రభుత్వంలో జెఎంఎం భాగస్వామ్యం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన తీరు గుర్తించదగినవి. ఆయన కుమారుడు హేమంత్ సోరెన్, ప్రస్తుత జార్ఖండ్ ముఖ్యమంత్రి, ఆయన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. శిబూ సోరెన్ ద

ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సఫలం

- పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రాజేంద్రనగర్, ఆగస్టు 5 (జనం సాక్షి) : ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలీకృతం అయ్యాయని పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఆరాంఘర్ వద్ద ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రితో పాటు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌లు కలిసి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల తోనే నిరుపేదలకు రేషన్ కార్డులు అందజేస్తున్నామని, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 8614 కార్డులకు అప్రూవల్ వచ్చిందన్నారు. ప్రస్తుతం 537 కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా కార్డులు మంజూరు చేసి, నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి ,ఆర్డిఓ వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ శంషాబాద్, గండిపేట్ మండలాల తహశీల్దార్లు బొమ్మ రాములు, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, నార్సింగి, గుడిమల్కాపుర్ ఏఎంసీ చైర్మన్లు కోట వేణు గౌడ్, తలారి మల్లేష్ ముదిరాజ్ , మాజీ డిప్యూటీ మేయర్ పి రాజేందర్ రెడ్డి, అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి, గోకరి సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలో మూడు గ్రామాల్లో భూకంపం..

- ఆత్కూర్, ఎర్రగడ్డ తాండ, సిద్దన్నమడుగు తాండలో ఘటన
- భయాందోళనకు గురై పొలాల్లో జాగారం చేసిన గ్రామస్తులు
- విచారణ చేపట్టిన అధికారులు
- బ్లాస్టింగ్ శబ్దం కాదని వెల్లడి

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి) : వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో మూడు గ్రామాల్లో సోమవారం రాత్రి భూకంపం సంభవించినట్లు ప్రాథమికంగా తెలుస్తుంది. జిల్లాలోని ఆత్కూర్. ఎర్రగడ్డ తండా. సిద్దన్నమడుగు తాండ లో రాత్రి 10 గంటల సమయంలో ఒక్కసారిగా భూమిలో నుంచి వింత శబ్దాలు రావడమే కాకుండా ఇండ్లు ప్రజలు తూలినట్లు కపించింది. దీంతో ప్రజలు తీవ్రభయంతరాల గురై ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భయంతో ప్రజలంతా పిల్లలతో సహా రాత్రి పొలాల దగ్గర జాగారం చేశారు. మంగళవారం ఉదయం ఈ విషయాన్ని గ్రామస్తులు పోలీసులు రెవెన్యూ మైన్స్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఇంటిలిజెన్స్ మైన్స్ రెవిన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ఆత్కూర్ ఎర్రగడ్డ తాండ సిద్దన్నమడుగు తాండ ప్రాంతంలో క్వారీలు ఉన్నాయి. రాయి కోసం వారు పేల్చిన తూటల వల్ల శబ్దాలు వచ్చి ఇండ్లు కదలినట్లు ప్రజలు భావించారు. ఇదే విషయమై అధికారులకు వివరించారు. దీంతో అధికారులు క్వారీ ఉన్న ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. క్వారీల్లో తూటలు పేల్చడానికి రంధ్రాలు వేశారు కానీ గత నాలుగు రోజులుగా అక్కడ ఎలాంటి బ్లాస్టింగ్ జరగలేదని అధికారులు తేల్చారు. విషయమై తాండూర్ మైనింగ్ ఏడి సత్యనారాయణను ప్రశ్నించగా ఈ మూడు గ్రామాల ప్రాంతంలో అనుమతి ఉన్న క్వారీలు ఉన్నాయని గత నాలుగు రోజులుగా వారు బ్లాస్టింగ్ చేసిన దాఖలాలు లేవని తెలియజేశారు. గ్రామస్తులు చెప్పిన ప్రకారం క్వారీలో బ్లాస్టింగ్ జరుగుతే కొంత శబ్దం వస్తుంది కానీ ఇండ్లు కదలడం లాంటివి జరగవని తెలియజేశారు. గ్రామస్తులు చెప్పిన ప్రకారం ఇంకేమైనా ఉండవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై పెద్దేముల్ తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ ప్రశ్నించగా గ్రామాల్లో వింత శబ్దాలు వస్తున్నాయని భూమిలో కదలికలు ఉన్నాయని ఈ విషయమై గ్రామస్తులు తమకు సమాచారం అందిస్తే సమగ్ర విచారణ జరపాలని తాండూర్ మైన్స్ ఏడిని కోరినట్లు ఆయన తెలియజేశారు. వారే కాకుండా ఇంటెలిజెన్స్ అధికారులు కూడా విచారణ జరుపుతున్నట్లు వివరించారు. స్థానిక ఎస్సై వేణు కుమార్ ను ప్రశ్నించగా గ్రామాల్లో జరిగిన సంఘటన తమ దృష్టికి వచ్చిందని దానిపై సమగ్ర విచారణ జరుపుతున్నామని తెలియజేశారు. పరిసరాల ప్రాంతాలను పరిశీలిస్తే క్వారీల్లో ఎక్కడ బ్లాస్టింగ్ జరిగినట్లు ఆనవాళ్లు లేవని అన్నారు. అంతకుముందు ఇక్కడ బ్లాస్టింగ్ చేసి రాయిని క్రషింగ్ చేయడానికి తీసుకు వెళుతున్నట్లు తెలియజేశారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళుతున్నట్లు ఆయా శాఖల అధికారులు తెలియజేశారు. కాగా ఈ సంఘటనతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మళ్లీ రాత్రివేళ కదలిక వస్తే ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని తేల్చే వరకు తాము ఆందోళనతో ఉంటామని గ్రామస్తులు వివరించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని భూమిలో శబ్దాలు కదలికలపై అధ్యయనం చేసి తమను ఆదుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. కాగా గతంలో వికారాబాద్ జిల్లా తో పాటు కర్ణాటక రాష్ట్రం కుంచారం సరిహద్దు గ్రామాల్లో భూకంపం సంభవించిన దాఖలాలు ఉన్నాయి. అప్పట్లో రిక్టర్ స్కేల్ పై స్వల్పంగా భూకంపం సంభవించినట్లు నమోదు అయినట్లు తెలుస్తుంది. విషయమై అధికారులు శాస్త్రవేత్తలతో కలిసి అధ్యయనం చేసినట్లు తెలిసింది. కొన్ని ఏళ్ల తర్వాత మళ్లీ భూమిలో శబ్దాలు కదలికలు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని శాస్త్రవేత్తలు తేల్చవలసిన అవసరం ఉంది.

ఫుడ్ కమిటీ సంతకం లేకుండా భోజనం వండకూడదు

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల నడిగడ్డ, ఆగస్టు 5 (జనం సాక్షి) : విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని సమయానికి అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో మౌలిక సదుపాయాల కొరతకు గురవుతున్న విద్యార్థులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో,జిల్లా కలెక్టర్ మంగళవారం స్వయంగా వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను విని, తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలనీ, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. వసతిగృహ వార్డెన్‌పై విచారణ జరిపి పూర్తి నివేదికను అందజేయాల్సిందిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారికి ఆదేశించారు. వసతిగృహంలోని భోజన నాణ్యతపై వస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో, అందుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక అధికారి నియమించడం జరుగుతుందని తెలిపారు. ఫుడ్ మెనూ ప్రకారం ప్రతి రోజు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.ఆహార నాణ్యతపై పర్యవేక్షణకు వసతిగృహంలో ముగ్గురు విద్యార్థులతో కూడిన ప్రత్యేక ఫుడ్ కమిటీని ఏర్పాటు చేయాలని, వారు వంటకు ముందు సరఫరా అయ్యే పదార్థాలను పరిశీలించి స్టాక్ రిజిస్టర్‌పై సంతకం చేయాలని ఆదేశించారు. వంట అనంతరం భోజన నాణ్యతను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే ముందుగా తెలియజేయాలన్నారు. కమిటీ సభ్యులను ప్రతి నెల నూతనంగా ఎంపిక చేయాలని, కమిటీ సభ్యులు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మెనూను పాటించకపోతే ఫిర్యాదు చేయేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వసతిగృహంలో ఎదురవుతున్న చిన్న చిన్న సమస్యలు, మరమ్మతులు తక్షణమే చేపట్టి విద్యార్థులకు అనుకూలమైన,శుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిశిత,వార్డెన్ రజిత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

జడ్చర్ల, ఆగస్టు 5 (జనంసాక్షి) : ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం జడ్చర్ల మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నసురుల్లాబాద్ కి చెందిన ఎరుకలి మల్లేష్ (40) ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ మేరకు చర్లపల్లి గ్రామ శివారు పొలంలో కరిగేట చేస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడి మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి) : జిల్లాలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం 04 రోజులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు మొదటి రోజులో భాగంగా కలెక్టర్ మెదక్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వివిధ వార్డులను సందర్శిస్తూ పాత టైర్లు, గోళాలు, నీరు నిల్వ ఉండు వాటిని పరిశీలించి దగ్గరుండి పారబోయించారు. నిల్వ ఉండు ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి లార్వాలను ఉత్పత్తి చేసి దోమల సంతతిని పెంపొందించుకొని క్యూలెక్స్, ఎనా పిల్స్, దోమల రూపంలో మలేరియా, డెంగ్యూ విష జ్వరాలతో పాటు ప్రజలకు అంటూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించవలెనని ఇందులో భాగంగా డ్రైడే యాక్టివిటీస్ నిర్వహించవలెనని తెలిపారు తెలిపారు. గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు మరియు మల్టీపర్పస్ వర్కర్లు ఒక టీం గా ఏర్పడి ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు కొబ్బరి బోండాలు పూలకుండీలు, ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించవలెనని చెప్పారు. అట్టి నిల్వ ఉన్న నీళ్లలో దోమల లార్వా లేకుండా నీళ్లను తొలగించవలెను అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి లార్వా లేకుండా అన్ని ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చూడవలెను అదేవిధంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులు సబ్బుతో చేతులు కడుక్కునే విధంగా అవగాహన కల్పించవలెనన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

నంగునూరు, ఆగస్టు 5 (జనం సాక్షి) : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలంలోని నర్మెటలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్, రెవెన్యూ, విద్యుత్, రహదారులు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున తగిన ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. తాత్కాలిక హెలిప్యాడ్ నిర్మించాలని చెప్పారు. ముంద్రాయి నుండి నంగునూరు వరకు రోడ్డుకు ఇరువైపుల చిన్న చిన్న చెట్లపొదలను తొలగించాలని ఆదేశించారు. ఫ్యాక్టరీ అప్రోచ్ రోడ్డు, ఫ్యాక్టరీ లోపల రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని చెప్పారు. ఫ్యాక్టరీలో భూమిని చదును చేసి రోడ్డు వెంట మొక్కలను నాటాలని తెలిపారు. బహిరంగ సభ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అతిథుల ఆహ్వానంలో పొరపాటు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేదిక అలంకరణతో పాటు, తెర(స్క్రీన్)లను ఏర్పాటు చేసి ఆయిల్ ఫామ్ రైతుల విజయ గాథలు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ వీడియోలను ప్రదర్శించాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వీఐపీలకు, సభకు వచ్చే రైతులకు వసతులు కల్పించడంతోపాటు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లను పక్కాగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఫామ్ ఆయిల్ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఎస్ఈ ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్ ఈ ఈ, రోడ్డు భవనాల శాఖ డీఈ, నంగునూరు తహసీల్దార్ పాల్గొన్నారు.

సిపిఐ(ఎం) చేసిన ఆరోపణలు వాస్తవం లేదు

- ఎస్సీ, ఎస్టీలకు కేసులు వేగవంతం దర్యాప్తులో నిర్లక్ష్యం లేదు
- మీడియా ప్రజలు నమ్మొద్దు

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి) : వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.కొన్ని వార్తా పత్రికలలో ప్రచారమైనట్లు, వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ ప్రజాసంఘాల నాయకులు ఎస్సీ/ఎస్టీ కేసుల పరిష్కారంపై చర్చించేందుకు కలవడానికి వచ్చినప్పుడు, వారిని కార్యాలయం నుండి వెళ్లిపోవాలని దురుసుగా మాట్లాడారని ప్రచారమవుతున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. ఈ ఆరోపణలను జిల్లా ఎస్పీ ఖండిస్తూ, ఇలా జరగలేదని స్పష్టంగా తెలిపారు.వాస్తవానికి, ఎస్సీ/ఎస్టీ కేసుల పట్ల వికారాబాద్ జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తూ, చట్టబద్ధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఈ కేసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నామని చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవే కాకుండా, ప్రజలను అపోహకు గురిచేసేలా ఉన్నాయని ఎస్పీ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది . పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి గౌరవం ఇవ్వడం, వారి సమస్యలు శ్రద్ధగా వినడం పోలీస్ డిపార్ట్మెంట్ యొక్క ప్రథమ కర్తవ్యం అన్నారు. బాధితులు ఎవరైనా సరే పోలీస్ అధికారులకు నేరుగా సంప్రదించవచ్చు. మీడియా సంస్థలు, ప్రజలు అసత్యమైన ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులపై నమ్మకంతో బాధితులు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

వివిధ పాఠశాలల్లో మరమ్మతులు వెంటనే చేపట్టాలి

- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- ఆస్పత్రికి అంతర్గత రోడ్డు నిర్మించండి
- వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రత్తిక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి) : విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులను చేపట్టి వాడుకలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.మంగళవారం దౌల్తాబాద్, బాలంపేట్, గోక ఫసల్ బాద్ లలో గల ప్రభుత్వ పాఠశాలు, బాలంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలల్లో మరమ్మత్తు పనులు నాణ్యవంతంగా ఉండాలని, టాయిలెట్లు, పాఠశాల గదులకు తలుపులు, కిటికీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్ల ఏర్పాట్లను చేసుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్కావెంజర్ల సిబ్బంది వివరాలతో పాటు నెలవారి జీతాల చెల్లింపులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులు సూచించారు. బాలంపేటలోని కేజీబీవీ పాఠశాలలో చేపట్టే పనులతో పాటుగా పడకగదుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా ప్రహరీ చుట్టుగా బ్లూ షీట్లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. కోకా పసల్ బాద్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం దౌల్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన క్రమం లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంలోపు సమస్యలను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. పర్యటనలో భాగంగా హాజరు పట్టికలను పరిశీలించి సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఎంఈఓ వెంకటస్వామి, పంచాయతీరాజ్ ఏఈ నాగేంద్ర లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రాంచంద్రరావుకు స్వాగతం పలికిన ఉమ్మడి శామీర్‌పేట్ మండల నాయకులు

శామీర్‌పేట్, ఆగస్టు 5 (జనం సాక్షి) : భారతీయ జనతా పార్టీ షామీర్పేట్ మండల్ లో మంగళవారం రోజు హైదరాబాద్ నుండి కరీంనగర్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు వెళుతున్న సందర్భంలో మురారి పల్లి గ్రామం నందు మర్యాదపూర్వకంగా కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, అమరం మోహన్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, వంగరి ఉదయ్ కుమార్, ఫిలిం బోర్డ్ మెంబర్ హైమా రెడ్డి, మండల అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కైరా యాదగిరి, నీరుడు అశోక్ కుమార్,తుంకి భాస్కర్ శ్రీకాంత్ రెడ్డి వరప్రసాద్ రెడ్డి శ్రీనివాస్ ప్రసాద్ రెడ్డి బోయిన్ శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను సందర్శిస్తూ నేరాలను అరికట్టాలి

● పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ

వనపర్తి, ఆగష్టు 5 (జనంసాక్షి) : వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామాలను సందర్శిస్తూ నేరాలు జరుగకుండా చూడాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.పట్టణాల్లో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలని సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని కోరారు.రానున్న గణపతి, నవరాత్రి ఉత్సవాలు, పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలలో పోలీసు నమ్మకాన్ని పెంపొందించాలని అన్నారు.రాత్రి సమయాలలో అనవసరంగా తిరిగే వారి పట్ల లు తీసుకావాలని, జిల్లాలో ఎలాంటి గాంజాయి లభించకుండా కట్టుదిట్టమైన చర్యలు అవలంబించాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీస్టేషన్ల నందు వర్టికల్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలని అన్నారు. అన్ని పోలీస్టేషన్లు మరియు ఇతర కార్యాలయాల పనితీరుపై, అన్ని రకాల నేరాల హెచ్చు,తగ్గులపై సమీక్షించిన ఎస్పి, గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల ఛేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ, రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి, సిఐలు తమ పరిధిలో ఉండే పోలీస్టేషన్లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క

స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్సైలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించార రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, భూతగాదాల విషయంలో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని మరియు నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని అన్నారు.

అక్రమ వ్యాపారాలపై నిఘా ఉంచాలి

జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలఎస్పీ సూచించారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు అధికారుల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట, గుడుంబా, పీడీస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి కేసులు చేయాలని ఎస్పీ సూచించారు. జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట ఇంచార్జ్ సిఐ, నరేష్ , ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్ పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోని విద్యా సంస్థ గుర్తింపును రద్దు చేయాలి

సంగారెడ్డి, ఆగస్టు 5 (జనంసాక్షి) : సంగారెడ్డి (శాంతి నగర్) సెయింట్ ఆంథోని విద్యసంస్థ గుర్తింపును రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. అభం శుభం తెలియని పాపపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఇంగ్లీష్ టీచర్ వినయ్ పై నిర్భయ చట్టం, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి అలాగే సెయింట్ ఆంటోనీ గుర్తింపును రద్దు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి డీఈఓ కార్యాలయం ముందు సెయింట్ ఆంటోనీ(శాంతి నగర్) యాజమాన్య దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి యం ఏ. రెహమాన్ మాట్లాడుతూ అభం శుభం తెలియని ఆరవ తరగతి చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు వినయ్ పై నిర్భయ చట్టం, పోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. గతంలో కూడా అదే విద్యాసంస్థలో శరీర విద్య బోధకుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డాడు అయినప్పటికీ విద్యా సంస్థ యజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. దీన్ని పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోకుండా వారు ఇచ్చే డబ్బులకు అలవాటు పడి తనిఖీలు చెయ్యకపోవడంతోనే వారి ఇష్టం వచ్చిన రీతిలో విద్యాసంస్థల్లో ప్రవర్తిస్తున్నాయని మండిపడ్డారు. లక్షల రూపాయలు ఫీజులు కట్టి వారిని నమ్మి విద్యార్థులను పాఠశాలకు పంపిస్తే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇలాంటి కీచక బోధకుల వల్ల మంచి ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు నమ్మకాన్ని కోల్పోతున్నారన్నారు. ఉపాధ్యాయులపై తల్లిదండ్రులకు నమ్మకం కలగాలంటే కీచక టీచర్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, సెయింట్ ఆంటోని విద్యా సంస్థ శాంతినగర్ గుర్తింపును రద్దు చేయాలి లేనిపక్షంలో డిఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ పార్టీ హెచ్చరిస్తుందన్నారు. ఈ ఆందోళనలో చింత గంగయ్య, బోయ పాండు, మహబూబ్,మున్నా,అసద్, శ్రీనివాస్, బాబు జగ్జీవన్ రామ్, సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

● సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

సదాశివపేట, ఆగస్టు 5 (జనం సాక్షి) : కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు రక్షించుకుంటామని, కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే దాకా పోరాటం ఆగదని సిఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సెప్టెంబర్ నెల 20 ,21 తేదీలలో సదాశివపేట పట్టణంలో సిఐటియు జిల్లా ఐదవ మహాసభ జయప్రదం కోసం మంగళ వారం సదాశివపేట పట్టణంలోని బంగారు మైసమ్మ ఫంక్షన్ హాల్ లో ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. నిత్యావసర ధరలు పెరిగినా కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదని, పెరిగిన ధరలతో ఒక్కొక్క కుటుంబంపై మోయలేని భారం పడుతుందనన్నారు. రాష్ట్రంలో 8 గంటల పనివిధానాన్ని 10 గంటలకు పెంచటం, మహిళలతో రాత్రివేళ పనిచేయించే అవకాశం కల్పించటం వంటివి లేబర్ కోడ్ల అమలులో భాగమేనని వివరించారు. ఈ నేపథ్యంలో కార్మికులు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. కార్మికులను బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామన్నారు. కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అన్నారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగల మనీ అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ శ్రమజీవుల పైన భారాలు మోపుతుంది అన్నారు. కార్మికుల

తరపున నీతిగా నిజాయితీగా పోరాడే సిఐటియు సంఘం జిల్లా మహాసభలు సదాశివపేటలో నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఈ ప్రాంతంలో అనేకమంది కార్మికుల సమస్యల పైన శ్రమజీవుల సమస్యల పైన పోరాటాలు నిర్వహించిన అనుభవం సిఐటియు కు ఉంది అన్నారు. ఈ మహాసభల జయప్రదం అయ్యేటట్టు ఈ ప్రాంత కార్మికులు బాధ్యత తీసుకొని జయప్రదం చేస్తారని విశ్వాసం నాకు ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీరం మల్లేశం, సాయిలు, సిఐటియు జిల్లా నాయకులు రాజయ్య, మాణిక్, పాండురంగారెడ్డి, ప్రవీణ్, యాదగిరి, మహిపాల్, విద్య సాగర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ సదాశివపేట సిఐటియు నాయకులు శ్రీనివాస్ మల్లేశం నర్సింలు రాజు వేణుగోపాల్ యశోద లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాలపై అవగాహన

● జిల్లా శిశు సంక్షేమ అధికారిని లలితా కుమారి

సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 5 (జనం సాక్షి) : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరంగా ఉంటుందని జిల్లా జిల్లు శిశు సంక్షేమ అధికారిని లలితా కుమారి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారత్సవాల్లో భాగంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలతో మాత్రమే పట్టించాలని, 6 నెలల తర్వాత తల్లి పాలతో పాటు అదనపు పోషకాహారం అందించాలని సుంచించారు. తల్లిపాల పట్ల కలిగే లాభాలను వివరిస్తూ, డబ్బు పాల వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మ ,సూపర్ వైజర్ మనెమ్మ, పోషణ్ అభియాన్ జిల్ల కో –అర్డినేటర్, సహాయ కో ఆర్టినేటర్ సౌమ్య, నవీనకుమార్, మెడికల కౌన్సిలర్ లావణ్య, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో హోమ్‌లోన్స్ తీసుకున్న నిందితుల అరెస్టు

వనపర్తి, ఆగష్టు 5 (జనంసాక్షి) : నకలీ పత్రాలు సృష్టించి ఒకే ఇంటిపై పలు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని నేరాలకు పాల్పడ్డ ఓ పోలీస్ కానిస్టేబుల్ తో పాటు పలువురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు.వనపర్తి పట్టణం బండారు నగర్ కి చెందిన బండారు రాకేశ్ తండ్రి కొండన్న అనే పోలీసు కానిస్టేబుల్ 2007లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి గోపాలపేటలో ఉద్యోగం చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇండ్లు కట్టి అమ్మడం చేసినాడు.దానిలో బాగంగా అదికంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో బండారు రాకేశ్,పోతు హరీష్ కుమార్, తాళ్ళపల్లి మల్లేష్,జి, సందీప్,బుక్క కిషోర్ కుమార్, కలిసి కుట్రపురితంగా నకిలీ పత్రాలు సృష్టించి ఒకే ఇంటిపై 4 లోన్‌లు తీసుకోవచ్చని తెలుసుకొని దానికోసం రాంనగర్ కాలనీలో సుంకరి శేఖర్ పేరుపై కట్టిన ఇంటిని రాకేశ్ కొంటున్నట్లు ఒక రిజిస్ట్రేషన్ చేసి 3 నకిలీ అగ్రిమెంట్లు తయారు చేశారు. వాటిని ఒకే సారి సెక్యూరిటీ, ఐఓబీ, హెచ్ డీఎఫ్ సీ ,ఎల్ ఐసీలలో ఒకే సారి హౌసింగ్ లోన్ కి అప్లై చేసి మోసపూరితంగా బ్యాంక్ లను మరియు భద్రత ఆఫీసర్‌ను మోసం చేసినారు. అదేవిధంగా తన స్నేహితుడు అయిన తోళ్ళ శ్రీనివాసులు పేరు మీద కూడా సుంకరి శేఖర్‌తో కొన్నట్లు చేసి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా లోన్ తీసుకొని ఆ లోన్ ఉండంగానే ఆ ఇంటిని అమ్మి, నకిలీ డాక్యుమెంట్ తయారు చేసి అదే ఇంటిని బుక్క ప్రతాప్ కి అమ్మినాడు ఈ విధంగా ఈ ఇంటి పై మొత్తం 57,50,000/- రూపాయలు లోన్ తీసుకున్నారు. అదే విధంగా క్రైం నెంబర్ 45/2025 కేసులో శివ శంకర్ నుండి స్వాతి పేరు మిద ఒక ఇంటి కొంటున్నట్లు ఎల్ఐసీలో లోన్ 3800000/- తీసుకొని అదే ఇంటిపై నకిలీ డాకుమెంట్స్ తయారు చేసి మళ్లీ అదే ఇంటిని అరుణ్ బాషకి అమ్మి దానిపై కూడా భద్రత 37,00,000/- రూపాయలు మొత్తం 75,00,000/- రూపాయలు మోసపూరితంగా తీసుకున్నారు. ఈ విధంగా పలు బ్యాంక్‌లలో ఒకే ఇంటి మీద 2 లేదా 3 లోన్‌లు తీసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి బ్యాంకు లను మోసం, భద్రత ఆఫీస్ ను మోసం చేయడం జరిగింది. మొత్తం అమౌంట్ రూ.2,61,89,000/- మోసపూరితంగా బ్యాంక్‌లను, భద్రత ఆఫీస్‌ను మోసం చేసి ఆ డబ్బును తన స్వంత అవసరాలకి మరియు జల్సాలకి వాడుకున్నాడు. ఈ కేసును వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వనపర్తి సీఐ, యం. కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరి ప్రసాద్, సీసీఎస్ ఎస్సైలు, రామరాజు ,విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది, ఏఎస్సై, రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్, నగేష్, కానిస్టేబుల్, పురెంధర్ గౌడ్, ఇన్వెస్టిగేషన్‌లో పాలుపంచుకున్నారని ఈ మేరకు నేరస్థులను అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

గంజాయి సాగు చేసినందుకు ఐదేళ్ల జైలు శిక్ష

ఝరాసంగం, ఆగస్టు 5 (జనం సాక్షి) : అక్రమంగా గంజాయి సాగు కేసులో నిందితురాలికి ఐదేళ్లు జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ సంగారెడ్డి జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె. జయంతి మంగళవారం తీర్పు వెల్లడించినట్లు జహీరాబాద్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఝరాసంగం మండల పరిధిలోని ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన బోయిని సావిత్రమ్మ అనే మహిళ తన వ్యవసాయ పొలంలో 2020లో అక్రమంగా 175 గంజాయి మొక్కలను సాగు చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడింది. ఈ మేరకు ఎక్సైజ్ పోలీసులు ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి పీపీ టి. రాజేశ్వర్ తన వాదనలు బలంగా వినిపించడంతో, నేరం రుజువుకావడంతో నిందితురాలికి శిక్ష ఖరారు చేస్తూ అదనపు జడ్జి తీర్పు ఇచ్చారు. ఎవరైనా అక్రమంగా గంజాయి సాగు చేసిన, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

డేకేర్ సెంటర్ ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష

నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో నూతనంగా ప్రవేశపెడుతున్న వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటు కోసం నారాయణ పేట జిల్లా కేంద్రంలో అనువైన భవనాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.నూతన డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు కోరగా కేవలం ఒక దరఖాస్తు మాత్రమే రావడంతో మంగళ వారం సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులతో కలెక్టర్ తన ఛాంబర్ లో డే కేర్ సెంటర్ ఏర్పాటు అంశంపై చర్చించారు. వారం రోజులలో డే కేర్ సెంటర్ కోసం ఏదైనా ప్రభుత్వ భవనాన్ని చూడాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు.ఈ సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కే.సుదర్శన్ రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ సాయి పాల్గొన్నారు.

రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

భూత్పూర్, ఆగష్టు 5 (జనంసాక్షి) : రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత ఇస్తూ, ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం భూత్పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో కలెక్టర్ ఆయిల్ ఫాం తోటలను సందర్శించారు. గ్రామంలో 4.5 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుచేస్తున్న మహిళా రైతు మంజుల తోటలో గెలలు కోతకు వచ్చిన సందర్భంగా కత్తిరింపులు ద్వారా వస్తున్న దిగుబడి పరిశీలించారు. ఇప్పటి వరకు 29 మెట్రిక్ టన్నుల తాజా ఆయిల్ ఫాం గెలలను కోసి కంపెనీకి విక్రయించినట్లు,తద్వారా 4 లక్షల 32 వేల ఆదాయం లభించిందని కలెక్టర్ కు రైతు తెలిపారు.ఫ్రీ యూనిట్ కంపెనీ వారు ఈ గెలలను ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం కొనుగోలు చేసి రైతులకు పేమెంట్ చేస్తారు అక్కడే సందర్శనకు వచ్చిన హస్నాపూర్ గ్రామానికి సంబంధించిన ముగ్గురు , లేత ఆయిల్ పామ్ తోటల కలిగిన రైతులతో సాగు వివరముల గురించి కలెక్టర్ చర్చించారు. శేఖర్ రెడ్డి, నరసింహ రెడ్డి , చంద్ర శేఖర్ రెడ్డి ముగ్గురు రైతులతో కలెక్టర్ ఆయిల్ ఫాం సాగు పై చర్చించారు.ఇదే గ్రామంలోని ఆయిల్ ఫాం సాగు మూడో సంవత్సరం సాగు చేస్తున్న ఎగ్గని నరసింహులు 25 ఎకరాలు ఆయిల్ ఫామ్ చేస్తున్న రైతు తోటను, కొత్త మొల్గర గ్రామంలో 2.25 ఎకరాలు ఆయిల్ ఫాం సాగు చేస్తున్న చింతకాయల రాములు తోటను సందర్శించారు. తోటలో మొక్కల మధ్య మొదటి 4 సంవత్సరాలు అంతర పంటల సాగు, మెయింటెన్స్ నిధుల విడుదల, యంత్ర పరికరాల అవసరము, డ్రిప్ ఇరిగేషన్‌లో తోడ్పాటు, ఫారం పాండ్‌ల వాడకం, కలెక్షన్ సెంటర్‌ల ఏర్పాటు గురించి రైతులను వివరంగా అడిగి తెలుసు కున్నారు. ఆయిల్‌పామ్ తోటలు నాటుటకు ప్రోత్సాహంగా, ప్రభుత్వం నుండి ఎకరాకు 50 వేల రూపాయలు మొదటి నాలుగు సంవత్సరంలో మొక్కలపై ఖరీదు, మొక్కల ఖరీదు పై మరియు డ్రిప్ ఇరిగేషన్ సిస్టం కొరకు సబ్సిడీ అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలకై 11 వేల రూపాయలు, డ్రిప్పు కొరకై 21 వేల రూపాయలు, మెయింటెనెన్స్ కొరకై 16,800 రూపాయలు ఒక ఎకరాకు సబ్సిడీ ప్రభుత్వ తరపున రైతులకు అందించడం జరుగుతుంధని, రైతులు ప్రభుత్వ రాయితీ సద్వినియోగం చేసుకుని లాభదాయక ఆయిల్ ఫాం సాగు చేయాలని కోరారు. మహబూబ్ నగర్ జిల్లాలో, 4298

ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పాం తోటలు సాగు చేసి నట్లు తెలిపారు. ఇట్టి తోటల్లో 39 రైతులకు చెందిన 255 ఎకరాల నుండి,500 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ తాజా గెలల ఉత్పత్తి జరిగిందని ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి వేణుగోపాల్,ఉద్యాన అధికారులు అనిల్ కుమార్, స్వప్న, ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ తరఫున జోనల్ మేనేజర్ రాకేష్, జిల్లా ఏరియా మేనేజర్ బాలరాజ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు, వరదల ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు

అధికారులు సమయాత్తం కావాలి

- రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్
- ములుగు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓతో కలసి ములుగు జిల్లాలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో స్పెషల్ సీఎస్ సమీక్ష
- అధికారులతో కలిసి సమ్మక్క సాగర్ బ్యారేజ్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన స్పెషల్ సీఎస్

ములుగు ప్రతినిధి, ఆగస్టు 05(జనంసాక్షి) : వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏటూర్ నాగారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా ఆధికారులతో వాట్స్‌అప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ఎన్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్ధవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహయార్ధం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురిసే క్రమం లో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ చేసి, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా పిఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐటిడిఏ కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. అంతక ముందు కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్‌ను రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపిఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితీ రాజ్, అగ్నిమాపక, ఆర్ డబ్ల్యూఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామప్ప ఆలయ హుండీ ఆదాయం రూ.5,58,506

ములుగు/ వెంకటాపూర్, ఆగస్ట్ 5 (జనం సాక్షి): వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామం లోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప దేవస్థానం) యొక్క హుండీలను 05 ఆగస్టు 2025 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు దేవస్థానం నందు ఎన్.కవిత పరిశీలకులు పరకాల డివిజన్ సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు 5,09,460 రూపాయలు, నాణెములు 49,046రూపాయలు మొత్తం 5,58,506రూపాయలు వచ్చినవి.ఈ కార్యక్రమం లో ఈఓ బిల్ల శ్రీనివాస్,ఆలయ ముఖ్య అర్చకులు కె.హరీష్ శర్మ, అర్చకులు ఎం.ఉమశంకర్,సుధాకర్, వెంకటాపూర్ మండలం రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్,పోలీస్ సిబ్బంది, శ్రీ భ్రమరాంభిక సేవ సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మీరిచ్చిన హామీలే కదా నెరవేర్చమని అడుగుతున్నాం

- ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక

భూపాలపల్లి, ఆగస్ట్ 5 (జనం సాక్షి): పాఠశాల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల ఐక్య పోరాటం కమిటీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘాల జిల్లా అధ్యక్షులు సిహెచ్ అశోక్, సేవాలాల్, తిరుపతి ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచినప్పటికీ అప్పటి ప్రభుత్వాలు గాని ఇప్పటి ప్రభుత్వాలు గానీ వారిచ్చిన హామీలు నెరవేర్చడంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ డి ఏ లు కానీ బదిలీలు ప్రమోషన్ల విషయంలో నిర్లక్ష్య వహిస్తూ ప్రభుత్వాలకు తప్పుడు నివేదిక ఇచ్చి పాఠశాలలను మూసివేసే పరిస్థితి తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాలు దాదాపు అవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

కాలువలో గుర్తు తెలియని మృతదేహం

దస్తూరాబాద్ ఆగష్టు 5 (జనంసాక్షి) : మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులోని కడెం ఎడమ ప్రధాన కాలువలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెలుగు చూసింది. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు 45 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు కలిగినవాడిగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుని వివరాలు తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కోరారు.

అక్రమ డీజిల్ నిల్వపై కేసు

మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 5 (జనంసాక్షి) : సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. మంగళవారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం పరిధిలోని రొమ్మిపూర్ ఆమ్లెట్ గ్రామంలో తనిఖీలలో భాగంగా సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వచేసిన మెగా ఇంజనీరింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డీజిల్ బంక్ పై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డీజిల్ బంక్ వారు ఫామ్ – బి అనుమతి లేకుండా అక్రమంగా 8 వేల 141 లీటర్ల డీజిల్ ట్యాంకులలో నిలువ చేశారని, తెలంగాణ పెట్రోలియం ప్రోడక్ట్ 2016 ప్రకారం ఎవరైనా 2 వేల 500 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్ నిల్వ చేసుకున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి లైసెన్స్ లేకుండా డీజిల్ నిల్వ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాట్య ప్రదర్శనలో అదరగొడుతున్న చిచ్చరపిడుగు

నిర్మల్ పట్టణం ఆగష్టు 5 (జనం సాక్షి) : నిర్మల్ కు చెందిన చిన్నారి సాన్వి మాల్వే షిరిడి లో నాట్య ప్రదర్శన తో పలువురిని ఆకట్టుకొంది. వేదం గ్లోబల్ స్కూల్ లో ఒకటవ తరగతి చదువుతున్నడాక్టర్ చంద్ర ప్రకాష్ మాల్వే కూతురు సాన్వి నృత్య మాల నాట్య అకాడమీ లో ఏలేటి అంజలి శిష్యురికం లో షిరిడీ లో నృత్య ప్రదర్శన కావించింది.

విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని వీడాలి

- ఇద్దరు వంటవాళ్ళు సస్పెండ్
- ఫిర్యాదుల బాక్స్, కంట్రోల్ నంబర్లు ఏర్పాటు
- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే వరకు శిబిరం కొనసాగించాలి
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

చిట్యాల/ మొగుళ్లపల్లి జూలై 5 (జనంసాక్షి)విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొర్కిశాలలోని కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పురుగుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు వంటవాళ్లను సస్పెండ్ చేశారు. కొత్తగా నియమితులైన వంటవాళ్లతో ముఖాముఖి మాట్లాడి మంచిగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం, సరుకులు వినియోగించొద్దని స్పష్టం చేశారు. జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేచ్ఛగా వ్రాసి వేయాలని, ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే విద్యా శాఖ కార్యాలయంలో 9949194492, 9000996933, 9441924901 కంట్రోల్ రూము నంబర్లు ఏర్పాటు చేయాలని ఈ నంబర్లకు నేరుగా కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. అందిన సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అల్పాహారంలో పురుగుపడిన ఘటనపై ఎస్ ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓకు సూచించారు. 8, 9, 10వ తరగతులను పరిశీలించి విద్యార్థులతో ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠాలు చదివించి వారి ప్రతిభను అభినందించారు. ఇంకా మెరుగయ్యేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థిని పూజశ్రీ భవిష్యత్తులో తాను ఐపీఎస్ అధికారిని కావాలన్న ఆకాంక్షను వెల్లడించగా, కలెక్టర్ అభినందిస్తూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని ప్రోత్సహించారు. అంతకు ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో విడివిడిగా సమావేశం నిర్వహించి మీ పిల్లలు బాగా చదుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక అధికారులు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేశామని, ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే వరకు ఆరోగ్య శిబిరం కొనసాగాలని అన్నారు. ఆరోగ్య శిబిరం లో అత్యవసర మందులు పరిశీలించారు. ఇంటికి వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని వాకబు చేయాలని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, తహసీల్దార్ సునీతా, ఎంపిడిఓ సురేందర్ తదితరులు. పాల్గొన్నారు.

డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 5 (జనం సాక్షి) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాధికారిగా మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం జిల్లా అడిషనల్ కలెక్టర్ గా కొనసాగుతున్న దీపక్ తివారికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కృష్ణారావు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో గత 2 సంవత్సరాలుగా జిల్లా విద్యాధికారి పోస్టు ఇన్చార్జి డిఈవోల పాలనలో కొనసాగుతుంది. ఇప్పటివరకు జిల్లాకు రెగ్యులర్ డిఈఓ నియామకం జరగకపోవడంతో జిల్లాలో విద్య వ్యవస్థ పై ప్రభుత్వానికి పట్టు లేకుండా పోతుంది.

పాఠశాలల్లో విద్యార్థులకు కనీస అవసరాలు సమకూర్చాలి

- వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్
- కరీమాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన న్యాయమూర్తి

వరంగల్ ఎంజీఎం, ఆగస్టు5 (జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా చూసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి యం.సాయికుమార్ సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను, వంటగది, స్టోర్ రూమ్, మూత్రశాల లను పరిశీలించారు.విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు.పలు రికార్డులను న్యాయమూర్తి తనిఖీ చేశారు.భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థుల మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటుచేసిన లీగల్ లిటరసీ క్లబ్ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు.పాఠశాల పరిసర ప్రాంతాలను, తరగతి గదులను, మూత్రశాలలను, వంటగది తదితర ప్రాంతాలను ప్రతీరోజూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలిగిననూ, ఎటువంటి న్యాయ సలహాలకైననూ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా 9391907362 కు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్ సురేష్, సీనియర్ న్యాయవాది యగ్నేశ్వర రావు,ప్రధానోపాధ్యాయురాలు మాదవి, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 5 (జనం సాక్షి) : స్థానిక నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం అందజేయబడింది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు ఉద్యోగ కల్పన పోరాట సమితి జిల్లా కన్వీనర్ పొన్న రమేష్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేశారు. గతంలో పేపర్ మిల్లు మూతపడగా 2018 మార్చి నెలలో పేపర్ మిల్లు పున ప్రారంభం అయినప్పుడు పేపర్ మిల్ యాజమాన్యానికి ప్రభుత్వం అనేక రకాల రాయితీలు ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగానే స్థానిక అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేపర్ మిల్లు యాజమాన్యం ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు అడిషనల్ కలెక్టర్కు పొన్న రమేష్ తెలిపారు. స్థానికంగా పాలిటెక్నిక్, ఐటిఐ, బీటెక్ తదితర విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువకులు ఉన్నప్పటికీ వారికి ఎస్పీఎం యాజమాన్యం ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని పేర్కొన్నారు.కానీ అందుకు విరుద్ధంగా జెకె పేపర్ మిల్లు యాజమాన్యం వేరే రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్ ,జార?ండ్, తదితర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి వారికి పేపర్ మిల్లులో ఉద్యోగ అవకాశాలు కల్పించిందని తెలిపారు. అలాగే స్థానికంగా ఉండి పేపర్ మిల్లులో ఉద్యోగాలు చేస్తున్న వారికి తక్కువ వేతనం చెల్లిస్తూ, అధికంగా పని భారం పెంచుతూ స్థానిక ఉద్యోగులపై పక్షపాత వైఖరి వహిస్తుందని అన్నారు. అలాగే ఎంతోమంది గతంలో పనిచేసిన వారికి జెకె పేపర్ మిల్లు యాజమాన్యం ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పక్కన పెట్టిందని, దీంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారిని కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ నాయకులు మహమ్మద్ ముజా బమీలుద్దీన్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కాగజ్నగర్ శాఖ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, ఆగస్ట్ 5 (జనం సాక్షి): జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి వసతి గృహాల జిల్లా అధికారులు, వసతి గృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడిఓ లు, వార్డెన్స్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ . ప్రభుత్వ నిర్దేశిత మెనూ పాటించాలని తెలిపారు. వంట గదులు, సామాన్లు భద్ర పరచు గదులు, పారిశుధ్యం నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఆర్.ఓ ప్లాంట్లు పనితీరు, కూరగాయలు, మాంసం, పప్పుల సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒక్కసారి ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని అన్నారు. బయటి నుండి వచ్చే భోజనం ఇతర పదార్థాలు వసతి గృహాలల్లోకి అనుమతించకూడదని, బయటి తిను పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ముగ్గురు విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో కలిపి ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు భోజనం అందించే ముందు ఫుడ్ కమిటీ సభ్యులు భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి 10 రోజులకు ఒక్కసారి గ్రామాల లోని, వసతి గృహాలలోని మంచి నీటి ట్యాంకులను పరిశుభ్రం చేపించాలని స్పష్టం చేశారు. వసతి గృహాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిసరాల్లో పిచ్చి మొక్కలు, వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని ఏదేని సంఘటన జరిగితే జిల్లాకు చెడు పేరు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను దత్తతు తీసుకున్నట్లు ప్రతి విషయాన్ని నిశితంగా గమనించాలని, వాళ్ళు మన పిల్లలు అనుకుని సౌకర్యాలు.పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు ఉంటే తక్షణమే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గూగుల్ ఫామ్ లో గుర్తించిన సమస్యలపై నమోదు చేయాలని అన్నారు. రాత్రి వేళల్లో సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను తనికి చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారుల పరిశీలనను జిల్లా కేంద్రం నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
06 ఆగస్టు 2025

లిఫ్ట్ ఇరిగేషన్, రహదారుల పనులు వేగవంతం చేయాలి

● ఆగస్టు 15న నూతన బస్టాండ్‌లకు శంకుస్థాపన

కోదాడ/హుజూర్‌నగర్, ఆగస్టు 5 (జనం సాక్షి) : కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై హైద్రాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్ష సమావేశాన్ని ఉన్నతాధికారులతో ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రెండు నియోజకవర్గాలను దేశంలోనే అగ్రస్థానంలో తీర్చిదిద్దాలని ఆలోచనతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశ నిర్వహిస్తున్నట్లుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధానంగా రెండు నియోజకవర్గాలలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో నాణ్యత విషయంలో రాజీ పడకుండా అనుకున్న సమయానికి పూర్తిచేయాలని, వాటికి సంబంధించిన భూసేకరణ రైతులను ఒప్పించాలని, అదే మాదిరిగా చెరువులను ఆక్రమణ నుండి కాపాడే విధంగా ఎఫ్ టి ఎల్ వరకు పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆగస్టు 15 లోపు రెండు నియోజకవర్గాలలో మోడల్ బస్ స్టేషన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్మాణంలో భాగంగా గడ్డిపల్లి మరియు చిలుకూరు లో రోడ్లను ప్రాతిపదికన పూర్తి చేయడం

జరుగుతుందని తెలిపారు. రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించడం,రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం, ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో అదే మాదిరిగా మోతే లిఫ్ట్ ఇరిగేషన్ 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు. పులిచింతల వెనుక జలాలుని ఉపయోగించుకొని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకి నీరు అందించటం జరుగుతుందని, ఇప్పటికే 188.32 ఎకరాలకి భూ సేకరణ చేసి నష్ట పరిహారం అందించటం జరిగిందని, జూలై 2026 నాటికి పూర్తి చేయాలని, పైపుల నిర్మాణం లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.

పాలకీడు మండలంలో జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10,000 ఎకరాలకి 302.20 కోట్లతో డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.కోమటికుంట, గుండ్లపహాడ్ చెరువులకి నీరు వచ్చేలా కాలువ ఏర్పాటు పరిశీలించాలని అధికారులకి సూచించారు. బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకి 26.02 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి ఐతే శాశ్వతంగా నీరు అందించి పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 3200 ఎకరాలకి నీరు అందించేందుకు 31 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారు.మహంకాళిగూడెం, మంచ్య తండా ఎత్తి పోతల పథకాలకి మరమ్మతులు చేపించాలని అధికారులని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (జనం సాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండ గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు శ్యామవ్వ ఇంటి నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాగా గ్రామములో 27 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా. 16 ఇండ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగింది. 7 ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయింది,8 మంది లబ్ధిదారులు వివిధ కారణములచే ఇండ్లు నిర్మించుకోవడం లేదని వ్రాత పూర్వకంగా తెలిపారు. అట్టి వారి మంజూరు ఉత్తర్వులు రద్దుకు, హౌసింగ్ పీడీకి తెలపడం జరిగింది. 6గురు లబ్ధిదారులకు లక్ష చొప్పున జమ కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మొరం కు ఎలాంటి ఇబ్బంది లేదని మంజూరి అయిన అన్ని ఇండ్లు ప్రోగ్రెస్ లోనికి తీసుకు వచ్చి తొందరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, ఏఇ, తాసిల్దార్, ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.ఆర్గొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలని అనంతరం విద్యార్థులతో ముచ్చటించి ఆహారం తీసుకునేటప్పుడు ఖచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలని, ప్రతిరోజు స్కూలుకు హాజరుకావాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమం ద్వారా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి తల్లి పేరు మీద మొక్క నాటి ప్రతిరోజు నీళ్లు పోసి సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈఓ, తహసిల్దార్,ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు ప్రజల కోసం రాజీనామాకు రెడీ

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 5 (జనం సాక్షి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రజల కోసం అవసరమైతే తాను మళ్ళీ త్యాగం చేస్తానని తనకు మంత్రి పదవి ఇస్తానని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, మాట నిలబెట్టుకోవడం, నిలబెట్టుకోకపోవడం, వారి ఇష్టమని హాట్ కామెంట్ చేశారు. నియోజకవర్గంలో మరో 19 సబ్ స్టేషన్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. సబ్ స్టేషన్ ప్రారంభంతో లో వోల్టేజ్ సమస్య తీరిందని, అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 132 సబ్ స్టేషన్ లు ఏర్పాటుతోపాటు మరో రెండు సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేయడంతో లవ్ వోల్టేజ్ సమస్య పరిష్కారం అవుతుందని, అన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గము మొత్తం సమస్యల నిలయంగా మారిందని, ఇప్పుడు సమస్యల పరిష్కారం పైన దృష్టి సారించాలని, ఎమ్మెల్యేగా గెలుపు కోసం కమ్యూనిస్టులు ఎంతగానో సహకరించారని అన్నారు. నియోజకవర్గంలో విద్యా,వైద్యం కోసం కృషి చేస్తానని, ఇప్పుడు నాకు తోడుగా తమ్ముడు ఎమ్మెల్సీగా నెల్లికంటి సత్యం ఉన్నాడని ఇద్దరం కలిసి నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు దూసుకుని పోతామని,అన్నారు. ఎల్బీనగర్ నుండి పోటీ చేస్తే నాకు మంత్రి పదవి వచ్చేదని, నాకు పదవి కంటే మునుగోడు ప్రజలే నాకు ముఖ్యమని, చెప్పానని అన్నారు. మంత్రి పదవి ఇస్తే ఇవ్వండి లేకుంటే లేదని చెప్పానని, మంత్రి పదవి వస్తే ప్రజలకే ఉపయోగమని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, నాకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారని, తెలిపారు. తాను ప్రజల కోసమే పనిచేస్తున్నానని గత ప్రభుత్వంలో రాజీనామా చేసి ప్రభుత్వాన్నే మీ కాళ్ళ దగ్గరికి తీసుకొచ్చానని అన్నారు. మునుగోడు ప్రజలకు రాబోయే

కాలంలో మంచి రోజులు వస్తున్నాయని, మొదటి విడతలోనే 3500 ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రారంభించామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కెసిఆర్ ప్రభుత్వం అప్పులు చేస్తే రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నామని తెలిపారు, తదనంతరం మండలంలోని చిమిర్యాల గ్రామంలో మరొక సబ్ స్టేషన్ 33/11 కేవిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం కోసం 5000 కోట్లను తీసుకొని పోయినప్పటి నుండి నాకు నిద్ర పట్టడం లేదని, రాజగోపాల్ రెడ్డి అన్నారు. పదవి పైసలు అన్ని ఆయనే తీసుకపోతున్నారని, కనీసం పదవి లేకున్నా పైసలు అన్న మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి రావాలి కదా అని అన్నారు. మునుగోడు అభివృద్ధి కోసం రాజీ పడేది లేదని డిసైడ్ అయ్యానని, మీరు కూడా డిసైడ్ అయ్యారా అని ప్రజలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏడి పద్మ, ఏ ఈ దివ్య, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నరసింహారావు, సిఐ రాములు, ఎస్ఐ జగన్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

● నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆర్.ఐలు, సర్వేయర్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ డిచ్పల్లి నుండి వీ.సీలో పాల్గొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో మండలం వారీగా తహసిల్దార్, ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓలు ప్రతిరోజు ఒక మండలాన్ని తప్పనిసరిగా సందర్శిస్తూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న మండలాల తహసీల్దార్లను, జాప్యానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ, ఆర్జీల సత్వర పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదని పలువురు తహశీల్దార్ల పని తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్

ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులను 24 గంటల లోపు ఆర్డీఓల ఆమోదం కోసం పంపించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులతో పాటు మీ-సేవ కేంద్రాల ద్వారా ఆన్లైన్ లో వచ్చిన భూభారతి అర్జీలను కూడా వెంటదివెంట పరిష్కరించాలని అన్నారు. సాదా బైనామాకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు అందిన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించేందుకు వీలుగా నోటీసులు రూపొందించుకుని అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉండాలని కలెక్టర్ సూచించారు. స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకుని భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే పెన్షన్ల పెంపు

● మహా గర్జనకు లక్షలాదిగా తరలిరావాలి

● పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు.

ఆర్మూర్, ఆగస్టు 5 (జనంసాక్షి) : ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్లను పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి మోసగిస్తుందని ఎమ్మార్పీఎస్ పార్టీ అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎం ఆర్ గార్డెన్ లో మంగళవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లుగా పోరాటాలతోనే పెన్షన్ పెంపు అవుతుందని ఉద్ఘాటించారు.ప్రతిపక్ష నేత కేసిఆర్, సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్ల పెంపుపై ఊసెత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.గడిల దొరలు, రెడ్డిలుగా పుట్టి పెరిగిన వారికి పేదింటి జనాల కష్టాలు తెలియవన్నారు. వికలాంగుల పెన్షన్ రూ. 5000, వృద్ధుల, చేయూత పెన్షన్ రూ .6000, తీవ్ర వైకల్యం ఉన్నవారికి రూ.15000 ల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల ఆగస్టు 13న హైదరాబాదులో లక్షలాది మందితో జరిగే మహా గర్జన సభకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి,జిల్లా అధ్యక్షుడు బీరప్ప,సలీం, ఖలీమ్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కూడాల స్వామి మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సరేకాల పోశెట్టి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మైలారం బాలు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్,స్వామి దాస్, జిల్లా అధ్యక్షులు శ్యామ్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,మండల నాయకులు వికలాంగులు కృష్ణవేణి,సరిత, గంగాధర్,పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో యథేచ్ఛగా మొరం అమ్మకాలు

● ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం

● పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు

శాయంపేట, ఆగస్టు 5 (జనంసాక్షి) : శాయంపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు మొరం పోసే నెపంతో యదేచ్ఛగా మొరం అమ్మకాలు జరుగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఒక ట్రిప్పు మొరానికి

800నుండి 900 వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలలో తవ్వుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగిన రుసుము చెల్లించి రెవిన్యూ, మైనింగ్ శాఖల అనుమతి తీసుకొని రవాణా చేయాలని నిబంధనలు ఉన్నాయి. కొంతమంది నాయకులు రాజకీయ పరపతితో ప్రభుత్వానికి ఎలాంటి రుసుమును చెల్లించకుండా మొరాన్ని ప్రభుత్వ కార్యాలయం ముందు నుండి అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు పట్టించుకో కపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

యంగ్ ఇండియా స్కూళ్లతో కొత్త విద్యా యుగానికి నాంది

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం రూరల్, ఆగష్టు 5 (జనం సాక్షి) : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... "పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేయనున్నాం" అని హామీ ఇచ్చారు. గతంలో విద్యలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 470 కోట్లను విద్యాభివృద్ధికి కేటాయించామని తెలిపారు. జేఎన్టీయూ ఏర్పాటు కోసం 208 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో ఐటీఐ కాలేజీ మంజూరు చేయించామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన రెసిడెన్షియల్ స్కూళ్లు కోళ్లపాలాలు, రైస్ మిల్లుల్ల మారిపోయాయని విమర్శించారు. కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అందరూ ఒకే వేదికపై చదువుకునేలా యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కూడా ప్రారంభించాం" అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నిర్వాకం వల్లే విద్యార్థులు ఈ దుస్థితికి చేరుకున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు" అంటూ గత ప్రభుత్వ పెద్దలపై విమర్శలు గుప్పించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లలను

మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలకు పంపిస్తున్నారు. ఆ కోరిక నెరవేర్చే బాధ్యత మీది. విద్యార్థుల కోసం ఏదైనా కావాలన్నా నేను సాయం చేస్తా అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఆర్డిఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్వో పిల్లి రాంప్రసాద్, ఎంఈఓ మూడ్ శ్రీనివాస్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, హెచ్ఎం శివకుమారి,ఆర్ ఐ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్,మద్ది మల్లారెడ్డి, ధరవత్ రామ్మూర్తి,తమ్మినేని నవీన్, మద్ది శ్రీనివాస్ రెడ్డి, బండి జగదీష్,పంతుల్ నాయక్,వెంపటి రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, మౌలానా,దండి రంగారావు, సిహెచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను కలెక్టర్ పరిశీలించారు. మున్సిపాలిటీ లో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయ అని తెలుసుకున్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించ కుండా ఎన్ని ఉన్నాయని, అవి ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఏంటి అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ దశ పనులు జరుగుతున్న గుంటిపల్లి రేణుక ఇంటిని పరిశీలించారు. ఇంటినిఎన్ని స్క్వేర్ ఫీట్స్‌లో నిర్మాణం చేపట్టడం జరిగిందని అని అడిగారు, మేస్త్రీ లకి స్క్వేర్ ఫీట్ కి 300 రూపాయలక కంటే ఎక్కువ ఇవ్వొద్దు అని కలెక్టర్ చెప్పటం జరిగింది. ఇటుక, సిమెంట్, స్టీల్ ఎక్కడ నుండి ఎంత ధరకు తెచ్చుకుంటున్నారు అని తెలుసుకున్నారు.ఇప్పటి వరకు నిర్మాణం జరిగినంత వరకు మీ అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సర్కార్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

● కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 5 (జనం సాక్షి) : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజున రాజాపేట మండలం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, యునాని ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజుకి ఓపికి ఎంత మంది వస్తున్నారని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగారు. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు, అవసరమైన మందులను అందుబాటులోఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకు సరిపడ మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన మహిళ

పేషెంట్స్ వద్దకు వెళ్లి ఎందుకు వచ్చారని డాక్టర్ ఏం చెప్పారని, మందులు ఇక్కడే ఇచ్చారా అని ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత నెల, ఈ నెలలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేటు ఆసుపత్రిలో ఎన్ని ఆపరేషన్లు , ఎన్ని నార్మల్ ప్రసవాలు జరిగాయని అని అడిగారు.ఈ ఆసుపత్రి లోఇప్పటి వరకు ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయని అని అడగడం జరిగింది. ఆస్పత్రి ఆవరణలో గల యునాని ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడుతూ ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని, ఆసుపత్రికి రెగ్యులర్‌గా ఎంతమంది వస్తున్నారని, వచ్చేవారికి ఏ ఏ మందులు ఇస్తారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్న డాక్టర్, ఎయ్ ల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో సమావేశమై కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సబ్ సెంటర్లలో ఎం ఎల్ హెచ్ పి లు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ ల బాధ్యత ఆశా వర్కర్లే తీసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, ఇటుక, స్టీల్, సిమెంట్ వంటివి తక్కువ ధర కి మాట్లాడిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జేఎల్ఆర్ తొలి భారత సీఈవోగా పీబీ బాలాజీ..

టాటా గ్రూప్‌లో భాగమైన బ్రిటిష్ ఆటోమొబైల్ సంస్థ జాగ్వార్ లాండ్ రోవర్ (జేఎల్ఆర్) తొలి భారత సీఈవోగా పీబీ బాలాజీ సేవలు అందించనున్నారు. ఆగస్ట్ 4నాటి సమావేశంలో పీబీ బాలాజీ నియామకానికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్టు కంపెనీ ప్రకటించింది.ప్రస్తుతం బాలాజీ టాటా గ్రూప్ సీఎఫ్‌వోగా పనిచేస్తున్నారు. జేఎల్ఆర్ సీఈవోగా ఇటీవలే మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న ఆర్డియన్ మార్దెల్ తప్పుకోవాలని నిర్ణయించుకోవడం గమనార్హం. జేఎల్ఆర్‌తో ఆయన 35 ఏళ్లుగా కలసి నడుస్తున్నారు. జేఎల్ఆర్ సీఈవో బాధ్యతలను బాలాజీ నవంబర్‌లో చేపడతారని కంపెనీ వెల్లడించింది.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



మంగళవారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి నష్టాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 308.47 పాయింట్లు లేదా 0.38 శాతం నష్టంతో..80,710.25 వద్ద, నిఫ్టీ 73.20 పాయింట్లు లేదా 0.30 శాతం నష్టంతో 24,649.55 వద్ద నిలిచాయి.ఆదిత్య ఇన్ఫోటెక్ లిమిటెడ్, న్యూజెన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్, ప్రకాష్ ఇండస్ట్రీస్, ఎక్సిటిగ్లోబల్ ఇన్ఫోటెక్, తాన్లా ప్లాట్‌ఫారమ్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. లక్ష్మీ ఇండియా ఫైనాన్స్ లిమిటెడ్, త్రివేణి టర్బైన్, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్, శీతల్ కూల్ ప్రొడక్ట్స్, నెట్‌వర్క్ పీపుల్ సర్వీసెస్ టెక్నాలజీస్ లిమిటెడ్ వంటి సంస్థలు నష్టాలను చవిచూశాయి.

మ్యాక్‌బుక్ కోసం వియత్నాంకు..

జనంసాక్షి:మొబైల్ ఫోన్స్, ల్యాప్‌టాప్స్ వంటి ఎలక్ట్రానిక్స్ మన దేశంలో కంటే కొన్ని ఇతర దేశాల్లో కొంత తక్కువ ధరకే లభిస్తాయని, చాలా సందర్భాల్లో వినే ఉంటారు.ఇది నిజమే అని ఓ వ్యక్తి నిరూపించి చూపించాడు. ఈ విషయాన్ని వివరంగా తన రెడ్డిట్‌లో పోస్ట్ చేశాడు.“నేను మ్యాక్‌బుక్ కొనడానికే భారతదేశం నుంచి వియత్నాంకు వెళ్లాను” అనే శీర్షికతో ఆ వ్యక్తి తన అనుభవాన్ని పూర్తిగా వివరించాడు. మీరు మ్యాక్‌బుక్ కొనాలని ప్లాన్ చేస్తున్నట్లయితే వియత్నాంకు ఓ చిన్న ట్రిప్ వేసుకోండని కూడా సలహా ఇచ్చాడు.నేను కొంత తక్కువ ధరలోనే ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకుని హనోయ్‌కి (వియత్నాం రాజధాని) చేరుకున్నాను. మ్యాక్‌బుక్ కొనడానికి సమీపంలోని ప్రాంతాలలో 15 కంటే ఎక్కువ షాపులను సందర్శించాను. ల్యాప్‌టాప్ కోసం వెళ్లి 11 రోజులు వెకేషన్ ఎంజాయ్ చేసాను. మొత్తానికి రూ. 1.48 లక్షలకు మ్యాక్‌బుక్ కొనేసాను. ఇండియాలో మ్యాక్‌బుక్ ధర రూ. 1.89 లక్షలు. కార్డ్ ఆఫర్‌లతో రూ. 1.85 లక్షలు. అయితే వియత్నాంలో రూ. 1,48,500లకు కొనుగోలు చేసాను. దీంతో రూ. 36,500 ఆదా అయింది. అంటే ఇది దాదాపు రౌండ్ ట్రిప్ టికెట్ ధర. మొత్తం మీద ల్యాప్‌టాప్ ఖర్చుతో సహా, ప్రయాణానికి దాదాపు రూ.2.08 లక్షలు ఖర్చు అయింది. ట్యాక్స్ వంటివి వాపసు వచ్చిన తరువాత ఖర్చు రూ. 1.97 లక్షలు. ఇందులో మ్యాక్‌బుక్ ధరను తీసివేస్తే.. ఆ వ్యక్తి వియత్నాం తిరిగిరావడానికి అయిన ఖర్చు అని తెలుస్తోంది.ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. నెటిజన్లు మిశ్రమంగా స్పందిస్తున్నారు. మొత్తానికి ఇండియాలో మ్యాక్‌బుక్ కొనుగోలు చేయడానికి పెట్టే డబ్బుతో.. మ్యాక్‌బుక్ కొనుగోలు చేయడమే కాకుండా వియత్నాం కూడా చూసి వచ్చేసాడు. రెండు లేదా మూడు మ్యాక్‌బుక్స్ కొనాలనుకునే వారికి ఇంకా ఎక్కువ ఆదా అవుతుందని కొందరు చెబుతున్నారు.

10% తగ్గిన అరబిందో ఫార్మా లాభం

జనంసాక్షి: జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో అరబిందో ఫార్మా రూ.824 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన రూ.918 కోట్ల లాభంతో పోలిస్తే ఇది 10% తక్కువ.అమెరికాలో విక్రయాలు తగ్గడం, ఏపీఐ వ్యాపారం నిరాశపరచడం ఇందుకు కారణమయ్యాయి. మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.7,567 కోట్ల నుంచి రూ.7,868 కోట్లకు పెరిగింది. ‘ఈ ఏడాదిని స్థిరంగా ప్రారంభించాం. మా ఐరోపా వ్యాపారం బలమైన వృద్ధిని కొనసాగించింది. డీస్టాకింగ్, సీజనల్ పరిస్థితులు వంటి తాత్కాలిక సవాళ్లు ఎదురైనప్పటికీ అమెరికా వ్యాపారం రాణించింది’ అని కంపెనీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.నిత్యానంద రెడ్డి పేర్కొన్నారు. క్రమశిక్షణతో నిర్వహణపరమైన చర్యలు చేపట్టడం, ఇటీవలి అమెరికా సంస్థ కొనుగోలుతో వృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

టెస్లా షోరూం ఢిల్లీలో..



జనంసాక్షి:ఆగస్టు 4న ముంబైలోని బాంద్రా కుర్లా కాంపెక్స్‌లో తన మొదటి చార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్న ట్లు టెస్లా ఇదివరకే వెల్లడించింది. చెప్పినట్లుగానే ఫస్ట్ ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించింది.ఇందులో నాలుగు వీ4 సూపర్‌చార్జింగ్ స్టాల్స్(డీసీ చార్జింగ్), నాలుగు డెస్టినేషన్ చార్జింగ్ స్టాల్స్(ఏసీ చార్జింగ్) ఉన్నాయి.వీ4 సూపర్‌చార్జర్‌లు కిలోవాట్‌కి రూ.24, డెస్టినేషన్ చార్జర్‌లు కిలోవాట్‌కి రూ.14 చెల్లించాల్సి ఉంటుంది. ఈ సెప్టెంబర్ చివరి కల్లా ముంబైలోని లోయర్ పరేల్, థానే, నవీ ముంబై ప్రాంతాల్లో కొత్త చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని కంపెనీ వివరించింది.టెస్లా తన రెండో షోరూంను ఢిల్లీలోని ఏరోసిటీ(వరల్డ్ మార్క్ 3)లో ఆగస్టు 11న రెండో షోరూం ప్రారంభించనుంది. కాగా తొలి షోరూంను జూలై 15న ముంబైలోని బాంద్రా కుర్లా కాంపెక్స్‌లో ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. భారతదేశంలో టెస్లా మోడల్ వై కారును ప్రారంభించిన తరువాత.. కంపెనీ బుకింగ్స్ ప్రారంభించింది. ప్రస్తుతం ఈ కారును ఢిల్లీ, గురుగ్రామ్, ముంబై నగరాల్లో మాత్రమే బుక్ చేసుకోవచ్చు. రాబోయే రోజుల్లో సంస్థ మరిన్ని నగరాలకు విస్తరించనుంది.టెస్లా ఎంట్రీ-లెవల్ మోడల్ రియర్-వీల్ డ్రైవ్ వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు (ఎక్స్-షోరూమ్), లాంగ్ రేంజ్ వెర్షన్ రూ. 67.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. రెండు మోడళ్ల డెలివరీలు 2025 మూడవ త్రైమాసి కంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఒక ఛార్జ్‌పై 500 కిమీ రేంజ్ అందిస్తుంది.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 4.35	₹ 4.37

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹ 93,700 (22 క్యారెట్లు)	₹ 1,02,220 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹ 1,25,000

విద్యార్థుల చూపు.. ఐర్లాండ్ వైపు

- విద్య తర్వాత పని అవకాశాలు
- భారతదేశంతో సంబంధాలు బలోపేతం

బలమైన అకడమిక్ పాలసీలు, అనుకూలమైన వీసా విధానాలు, విస్తరిస్తున్న కెరియర్ అవకాశాలతో ఐర్లాండ్ భారతీయ విద్యార్థులను ఎంతో ఆకర్షిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది 40,400 మంది విదేశీ విద్యార్థులకు ఐర్లాండ్ స్వాగతం పలికింది.ఇది గత సంవత్సరం కంటే 15% పెరుగుదల నమోదు చేసింది. ఐడీపీ ఎడ్యుకేషన్ తెలిపిన వివరాల ప్రకారం 2024లో భారతదేశం నుంచి ఐర్లాండ్ వెళ్లే విద్యార్థినుల సంఖ్య గతంలో కంటే 60 శాతంపైగా పెరిగింది. ఈ గణనీయమైన పెరుగుదల విద్యార్థి-స్నేహపూర్వక, సురక్షితమైన, సమ్మిళిత వాతావరణాన్ని సూచిస్తుంది. ఆ దేశంపై విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి ఐరిష్ విద్యా నాణ్యతను మాత్రమే కాకుండా దాని క్రియాశీల విధానాలు, భారతదేశంతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తుందాన్ని హైలైట్ చేస్తుంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా స్యూటికల్స్, మెడికల్ టెక్నాలజీ, గేమింగ్ వంటి అధిక వృద్ధి, ఆవిష్కరణ ఆధారిత పరిశ్రమలకు ప్రపంచ కేంద్రంగా ఐర్లాండ్ నిలుస్తుంది. గూగుల్, మెటా, యాపిల్, మైక్రోసాఫ్ట్, ఫైజర్, స్ట్రిప్.. వంటి ప్రధాన బహుళజాతి కంపెనీల యూరోపియన్ ప్రధాన కార్యాలయాలకు ఐర్లాండ్‌లో స్థాపిస్తున్నారు. ప్రపంచంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత డైనమిక్ రంగాల్లో కెరియర్ అవకాశాల కోసం యువత ఈ దేశంవైపు చూస్తోంది. ప్రపంచవ్యాప్తంగా టాప్‌లో నిలుస్తున్న విశ్వవిద్యాలయాలు అకడమిక్ విద్యను బలోపేతం చేస్తున్నాయి. అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఐర్లాండ్ యూనివర్సిటీలు చోటు సంపాదిస్తున్నాయి. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో ఆరు ఐరిష్ విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకోగా, ట్రినిటీ కాలేజ్ డబ్లిన్ 75వ స్థానంలో నిలిచింది.డబ్లిన్ సిటీ యూనివర్శిటీ, యూనివర్సిటీ ఆఫ్ లిమెరిక్: 436వ స్థానంలో నిలిచాయి.ఈ సంస్థలు ముఖ్యంగా డేటా సైన్స్, ఫార్మా స్యూటికల్ సైన్సెస్, బిజినెస్ అనలిటిక్స్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, ఫైనాన్స్‌లో ప్రోగ్రామ్‌లకు ప్రసిద్ధి చెందాయి. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ డి మాండ్లకు అనుగుణంగా విద్యార్థులు మెరుగైన నైపుణ్యా లు నేర్చుకునేందుకు ఇది గమ్యస్థానంగా తోస్తుంది. యూకే, ఆస్ట్రేలియాతో పోలిస్తే ఐర్లాండ్‌లో తక్కువ ట్యూషన్ ఫీజులు ఉంటాయని కొందరు చెబుతున్నారు. ముఖ్యంగా అండర్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ ప్రోగ్రా మ్‌లకు ఇది ఎంతో ఉపయోగదుతుంది. ఐర్లాండ్ పోస్ట్ స్టడీ వర్క్ పాలసీ విదేశీ విద్యార్థులను మరింత ఆకర్షిస్తోం ది. 2023లో 7వేల మందికి పైగా విద్యార్థులు పోస్ట్ స్టడీ వర్క్ వీసాలు పొందారు. థర్డ్ లెవల్ గ్రాడ్యుయేట్ స్కీమ్ కింద, అంతర్జాతీయ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ తర్వాత రెండు సంవత్సరాల వరకు ఐర్లాండ్‌లో ఉండి పనిచేయవచ్చు. ఇది అంతర్జాతీయ పని అనుభవాన్ని పొందడానికి తోడ్పడుతుంది. విద్యా ర్థులు అకడమిక్ పరంగా వారానికి 20 గంటలు, సెలవు దినాల్లో 40 గంటలు పనిచేయ డానికి అనుమతు లున్నాయి. ఇది వారి అకడమిక్ సమయంలో ఆర్థికంగా సహాయపడుతుంది. ఐర్లాండ్-భారతదేశంలో విద్యార్థులు పెరుగుతున్న నేప థ్యంలో పరస్పరం విద్యా సహకారాలను పంచుకుంటున్నాయి.

మేమే కాదు.. అన్ని దేశాలు రష్యాతో వాణిజ్యం చేస్తున్నాయి

అమెరికా డొల్లతనాన్ని బయటపెట్టిన భారత్

న్యూఢిల్లీ: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారతదేశ వస్తువులపై సుంకాలను గణనీయంగా పెంచుతామని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన దరిమిలా, భారత్ పలు ఉదాహరణలతో అమెరికా తీరును ఎండగట్టింది. ఉక్రెయిన్ వివాదం అనంతరం రష్యా నుండి దిగుమతులు చేసుకోవడం ప్రారంభించినప్పుడు, అమెరికా అటువంటి దిగుమతులను ప్రోత్సహించిందని భారత్ గుర్తుచేసింది. ముడి చమురు ఎగుమతులపై భారత శుద్ధి కర్మాగారాలను ట్రంప్ టార్గెట్ చేయడాన్ని యూరోపియన్ యూనియన్ కూడా వ్యతిరేకించింది.భారతదేశం దిగుమతులు ప్రపంచ మార్కెట్‌కు అవసరమైనప్పటికీ, భారత్‌ను విమర్శిస్తున్న దేశాలు రష్యాతో వాణిజ్యంలో మునిగిపోతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. రష్యాతో వాణిజ్య ఒప్పందాలను కలిగి ఉన్న దేశాల జాబితాను ప్రకటించింది. 2024లో యూరోపియన్ యూనియన్ రష్యాతో 67.5 బిలియన్ యూరోల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని కలిగి ఉందని, అదనంగా 2023లో 17.2 బిలియన్ యూరోల సేవల వాణిజ్యాన్ని అంచనా వేసిందని పేర్కొంది. ఇది ఆ ఏడాది లేదా ఆ తర్వాత రష్యాతో భారత్ జరిపిన వాణిజ్యం కంటే చాలా అధికం అని పేర్కొంది.యూరప్-రష్యా వాణిజ్యంలో ఇంధనం మాత్రమే కాకుండా, ఎరువులు, మైనింగ్ ఉత్పత్తులు, రసాయనాలు, ఇనుము, ఉక్కు , యంత్రాలు, రవాణా పరికరాలు కూడా ఉన్నాయని భారత్ తెలిపింది. ఇక యునైటెడ్ స్టేట్స్ విషయానికొస్తే అమెరికా.. రష్యా నుండి యురేనియం హెక్సాఫ్లోరైడ్, పల్లాడియం, ఎరువులు రసాయనాలను దిగుమతి చేసుకుంటూనే ఉందని భారత్ గుర్తుచేసింది. నాడు అమెరికా ప్రపంచ ఇంధన మార్కెట్ స్థిరత్వాన్ని బలోపేతం చేసేందుకు భారత దేశం చేసే ఇంధన దిగుమతులను ప్రోత్సహించిందని భారత్ పేర్కొంది.అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారత్ తన జాతీయ ప్రయోజనాలను, ఆర్థిక భద్రతను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వెల్లడించింది. ఆగస్టు 9 నాటికి రష్యా.. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోకపోతే రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం వరకు సుంకాలను విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. అలాగే ఆగస్టు ఏడు నుండి అమెరికాలోకి ప్రవేశించే భారతీయ వస్తువులపై 25 శాతం దిగుమతి సుంకాన్ని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు.

బంగారం ధరలు

రయ్ రయ్..

ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.గత కొన్ని రోజులుగా బంగారం ధరలు ఊగిసలాడుతున్నాయి. ఇటీవల వరుసగా పడిన పసిడి ధరలు తిరిగి పెరుగుతున్నాయి. సోమవారంతో పోలిస్తే మంగళవారం పసిడి ధరలు దూసుకుపోయాయి.

వచ్చే ఏడాది నుంచి

పాన్ 2.0

పాత కార్డులు రద్దవుతాయా?

జనంసాక్షి:పర్మనెంట్ అకౌంట్ నంబర్లు టాక్స్ డిడక్షన్ అండ్ కలెక్షన్ అకౌంట్ నంబర్లకు సంబంధించిన అన్ని సేవలను ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ‘పాన్ 2.0’ ప్రాజెక్ట్ అమలు చేయడానికి కేంద్రం సన్నద్ధమవుతోంది.ఈ ప్రాజెక్ట్ అమలు కోసం ‘ఎల్‌టీఐమైండ్‌ట్రీ’ సంస్థను ఆదాయ పన్ను శాఖ ఎంపిక చేసింది.పాన్ 2.0 ప్రాజెక్ట్ అమలు కోసం 18 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. డిజైన్, డెవలప్‌మెంట్, కార్యకలాపాలు వంటి వాటితో పాటు నిర్వహణను కూడా ఎల్‌టీఐమైండ్‌ట్రీ చూసుకుంటుంది.పాన్ సంబంధిత సేవల కోసం ప్రస్తుతం.. ఈ-ఫైలింగ్ పోర్టల్, యూటీఐఐటీఎస్ఎల్ పోర్టల్, ప్రొటీన్ ఈ-గవర్నెన్స్ పోర్టల్ అనే ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. అయితే పాన్ 2.0 వీటన్నింటినీ ఒకే ఏకీకృత పోర్టల్‌గా అనుసంధానిస్తుంది. దీనికోసం నవంబర్ 2024న కేంద్ర ఆర్థిక వ్యవహారాల కంపెనీ రూ. 1435 కోట్లను కేటాయించింది.క్యూర్ కోడ్ పాన్ కార్డులు వస్తే.. పాత పాన్ కార్డులు రద్దవుతాయా? అనే అనుమానం చాలామందికి ఉంటుంది. కానీ పాత పాన్ కార్డులు రద్దు అయ్యే అవకాశం లేదని ఆదాయ పన్ను శాఖ క్లారిటీ ఇచ్చింది. పాన్ 2.0 ప్రవేశపెట్టడంలో ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. కొత్త టెక్నాలజీతో ట్యాక్స్ పేయర్లకు మెరుగైన సేవలు అందించడమే. నాణ్యమైన సేవలను సులభంగా, వేగవంతంగా అందించాలనే లక్ష్యంతో కేంద్రం ఈ పాన్ 2.0కు సిద్ధమైంది. కాబట్టి రాబోయే పాన్ కార్డులు క్యూఆర్ కోడ్‌తో రానున్నాయి.

రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

ఉక్రెయిన్‌పై దాడికి ఆ దేశాలు సహకరిస్తున్నాయి:జెలెన్‌స్కీ



జనంసాక్షి:రష్యా- ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయని వ్యా ఖ్యానించారు.వీరందరిపై తమ సైన్యం పోరాటం చేస్తోందని జెలెన్‌స్కీ చెప్పుకొ చ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా ట్విట్టర్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ.. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహక రిస్తున్నాయి. ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు. చైనా, తజికిస్థాన్, ఉజ్బెకిస్తాన్, పాకిస్తాన్‌తో సహా ఆఫ్రికన్ దేశాల నుంచి వస్తున్న కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా దేశ దళాలు గుర్తించాయి. ఇందుకు ఉక్రెయిన్ సైన్యం నుంచి ప్రతిస్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఇదే సమయంలో యుద్ధంలో పాల్గొని దేశానికి సేవ చేస్తున్న దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అలాగే, వోవ్‌చాన్స్క్ ప్రాంతంలోని సైనిక దళాలతో భేటీ అయినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. ఫ్రంట్‌లైన్‌లోని కమాండర్ల గురించి, ఆ ప్రాంతంలోని రక్షణ వ్యవస్థల గురించి వారితో మాట్లాడినట్లు తెలిపారు. డ్రోన్ సరఫరాలు పెంచడం, దళాల నియామకం, బ్రిగేడ్‌లకు ప్రత్యక్ష నిధులపై కూడా చర్చించినట్లు వెల్లడించారు.మరోవైపు.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలను పాక్ ఖండించింది. ఆయన ఆరోపణలు నిరాధారమైనవి అంటూ పాక్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెలెన్‌స్కీ ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలో వీటిపై తగిన ఆధారాలు చూపించేందుకు ఉక్రెయిన్ అధికారులు ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపింది. ఇక, ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున చైనా పౌరులు పాల్గొంటున్నారని గతంలో జెలెన్‌స్కీ ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే, వీటిని బీజింగ్ అప్పుడే ఖండించింది.

ఇక్కడ దేశానికి రక్షణ ఇస్తుంటే.. అక్కడ నా ఇంట్లో

దొంగలు సర్వం దోచేశారు

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మహిళా సైనికురాలు..



జనంసాక్షి:ఓ మహిళా సైనికురాలు కన్నీరుమున్నీరలయ్యేలా విలపిస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ‘తాను దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తుండగా తన ఇంట్లో దొంగతనం జరిగిందని వాపోయారు. అగంతకులు తన పెళ్లికోసం కొనుగోలు చేసిన బంగారంతో పాటు ఇతర ఖరీదైన వస్తువులు దోచుకెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.తమిళనాడులోని నారాయణపురం గ్రామానికి చెందిన కళావతి జమ్మూ కశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ జవానుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తుండగా.. జూన్ 24న నారాయణపురం తన గ్రామంలోని ఇంట్లో దొంగతనం జరిగింది.ఇదే విషయాన్ని కన్నీటి పర్యంతం అవుతూ ఓ వీడియో తీశారు. ఆ వీడియోలో వ్యవసాయం నిమిత్తం నాతల్లిదండ్రులు పొలానికి వెళ్లారు. ఆ సమయంలో అగంతకులు నా ఇంటి తాళం పగలగొట్టి, నా పెళ్లి కోసం దాచుకున్న ఆభరణాలన్నీ దొంగిలించారు. దొంగతనం జరిగిన రోజైన జూన్ 24న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ జూన్ 25న ముఖ్యమంత్రి భద్రతా విధుల్లో ఉన్నారని ఎవరూ దర్యాప్తుకు రాలేదు. తర్వాత వేలిముద్రలు సేకరించి జూన్ 28న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు’అని కళావతి వీడియోలో పేర్కొన్నారు.ఆ వీడియో వైరల్‌గా మారింది. సైనికురాలి వీడియోను తమిళనాడు బీజేపీ నేత అన్నామలై షేర్ చేస్తూ డీఎంకే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని కాపాడే సైనికురాలి పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అయితే,ఆ వీడియోపై వెల్లూరు జిల్లా పోలీసులు స్పందించారు.జూన్ 24న కళావతి తండ్రి కుమా రసామి తన ఇంట్లో జరిగిన దొంగతనం గురించి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం, కళావతి పెళ్లి కోసం పక్కన ఉంచిన 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.50,000 నగదు, ఒక పట్టు చీర దొంగతనం జరిగిం ది. జూన్ 25న భారతీయ న్యాయ సంహిత చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, వేలిముద్రల నమూనాలు సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరించామని పోలీసులు తెలిపారు.అనుమానితుల సెల్‌ఫోన్ కాల్ డేటా రికార్డులను తిరిగి పొందడానికి వారు టవర్ డంప్ టెక్నాలజీని కూడా ఉపయోగించారు. జూన్ 29న, ఫిర్యాదుదారుడు తన ప్రకటనను సవరించి దొంగిలించబడిన ఆభరణాల బరువు 22.5 తులాలని చెప్పినట్లు తెలిసింది. వివాదంలో నిజమెవరిదో తేలాలంటే, విచారణ పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందే.

ప్రతిపక్షాల గొంతును అణచివేస్తున్నారు

మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటున్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షానా? అని డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది.

నన్ను నాశనం చేసి.. లక్షలమందిని చంపి..

పుతిన్ రహస్య కుమార్తె సంచలన వ్యాఖ్యలు



జనంసాక్షి:రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై అతని రహస్య కుమార్తె ఎలిజవేటా క్రివోనోగిఖ్(22) పలు సంచలన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అతను తన జీవితాన్ని నాశనం చేయడంతో పాటు లక్షలాదిమందిని పొట్టన పెట్టుకున్నాడని ఎవరిపేరు చెప్పకుండానే వ్యాఖ్యానించారు.అయితే ఈ ఆరోపణలు క్రెమ్లిన్(రష్యాన్ ప్రభుత్వ అధికార నివాసం) అధినేతపైనే అని మీడియా చెబుతోంది.జర్మన్ వార్తాపత్రిక బిల్డ్ టెలిగ్రామ్ చానల్‌లో ఎలిజవేటా క్రివోనోగిఖ్ వరుస పోస్ట్‌లను ఉంచారు. వాటిలో ఆమె ‘నా ముఖాన్ని మళ్లీ ప్రపంచానికి చూపించడం అనేది నాకు విముక్తినిస్తుంది. నేను ఎవరో.. నా జీవితాన్ని ఎవరు నాశనం చేశారనేది నాకు గుర్తు చేస్తుంది’ అని పేర్కొంది. 2022లో రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో ఆమె ఖాతా మాయ మయ్యింది. 2003లో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జన్మించిన క్రివోనోగిఖ్, పుతిన్, అతని మాజీ ఉద్యోగి స్వెత్లానా క్రివోనోగిఖ్ కుమార్తె అనే వాదన వినిపిస్తుంటుంది.2020లో రష్యన్ మిలియనీర్ స్వెత్లానా క్రివోనోగిఖ్ ఆస్తులపై దర్యాప్తు చేసిన సమయంలో ఎలిజవేటా క్రివోనోగిఖ్ రష్యన్ అధ్యక్షుడి రహస్య కుమార్తె అని కనుగొన్నట్లు స్వతంత్ర మీడియా సంస్థ ప్రోక్ట్ పేర్కొంది. స్వెత్లానా క్రివోనోగిఖ్ ఈ సంపదను రష్యన్ నాయకుని ద్వారా పొందారనే ఆరోపణలున్నాయి. స్వెత్లానా కుమార్తెకు పుతిన్ పో

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
6 ఆగస్టు 2025

జెండా బాలాజీ జాతరలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

ఆర్మూర్, ఆగస్టు 5 (జనంసాక్షి): ఆర్మూర్ పట్టణంలో జెండా బాలాజీ జాతరలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది జెండా బాలాజీ జాతర ఘనంగా నిర్వహిస్తారని, వర్షాలు సమృద్ధిగా కురవాలని నియోజకవర్గ ప్రజలు సంతోషంగా,సుభిక్షంగా ఉండాలని హిందువుల ఐక్యమత్యంతో పండుగను జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,సర్వసమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్, నూతల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

అంబరాన్ని అంటిన ఫ్రెషర్స్ డే సంబరాలు

కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి) : స్థానిక శ్రీచైతన్య కళాశాలలో మొదటి సంవత్స రం విద్యార్థులకు రెండవ సంవత్సర విద్యార్థులు ఘనంగా ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రమశిక్షణ , భాధ్యతయుతమైన చదువు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు రాబోయే పోటీ ప్రపంచానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకొని అటు తల్లిదండ్రు లకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకురా వాలని కోరారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యా సంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్త మ బోధన విద్యార్థులు పట్టుదలతో

సాధించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహ న్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ , మోహ న్రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

32 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బొలెరో వాహనంతో సహా కేసు నమోదు

గాంధారి ఆగస్టు5 (జనం సాక్షి) : గాంధారి మండలం గౌరారం గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, తెలిపిన వివరాల ప్రకారం గాంధారి మండలంలోని గౌరారం నుంచి బొలెరో వాహనంలో 32 క్వింటాళ్ల బియ్యాన్ని కోటగిరికి చెందిన మహమ్మద్ ఉమర్, తరలిస్తున్నట్లు చెప్పారు. పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ శివారులో వాహనాన్ని పట్టుకున్నట్లు పేర్కన్నారు.

అందులో ఉన్న బియ్యాన్ని పరిశీలించి వాహనంతో సహా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

1611 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిధులు

సీఎంకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి

జగిత్యాల బ్యూరో, ఆగష్టు 05,(జనం సాక్షి) జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంను చేపట్టిందని ఆయన తెలిపారు. అయితే వివిధ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరుకు గతంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను నివేదిక కోరారని వివరించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (జనం సాక్షి) : ప్రపంచ తల్లిపాలుల వారోత్సవం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కామారెడ్డిలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ తల్లిపాలుల వారోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అడిషనల్ డిఎన్ఇ అండ్ సూపరిండెంట్ డాక్టర్. పి.వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో, పిల్లల విభాగాధిపతి డా. శ్రీనివాస్, కళ్యాణి, ప్రసూతి మరియు స్త్రీరోగ విభాగాధిపతి డా. విజయకృష్ణ సమన్వయంతో, ఇతర విభాగాల మద్దతుతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రసూతి తల్లులు మరియు వారి బంధువులకు తల్లిపాలుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది. అడిషనల్ డిఎన్ఏ అండ్. సూపరిండెంట్ డాక్టర్.పి వెంకటేశ్వర్ మరియు డా. వాల్యా ముఖ్యమైన సందేశం అందించారు. పుట్టిన వెంటనే తల్లిపాలను ప్రారంభించడం, మొదటి ఆరు నెలలపాటు ఎక్స్క్లూజివ్ అని తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుల ఆరోగ్యానికి, తల్లుల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. తల్లిపాలు శిశువుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించడమే కాక, మానసిక అభివృద్ధి, ఐక్యూలో అభివృద్ధికీ తోడ్పడతాయని ఆయన తెలిపారు.అలాగే, ట్విన్స్ పుట్టిన తల్లి తల్లిపాలే ఇవ్వడం అనుసరించడాన్ని అభినందనీయంగా పేర్కొంటూ, ఆమెకు సహకరించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తెలిపారు.పిల్లల విభాగాధిపతి డాక్టర్. శ్రీనివాస్, కళ్యాణి, ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది తల్లిపాలుల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు.వైద్యులు, నర్సులు, ప్యారామెడికల్ మరియు సపోర్టింగ్ సిబ్బంది కలిసి:శిశువు పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు ప్రారంభించాలని, మొదటి 6 నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,బాటిల్ ఫీడింగ్ మరియు ఫార్ములా పాలను నివారించాలి అనే అంశాలపై ప్రతిజ్ఞ చేశారు.

అర్బన్ బ్యాంక్‌లో అక్రమాల బాగోతం

- కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్‌లో గత పాలక వర్గం చేసిన అవినీతిని బహిర్గతం చేసిన చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (జనంసాక్షి): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గత పాలకవర్గం 2007 నుండి 2017 వరకు చేసిన అవకతవకలను బహిర్గతం చేశారు. ఈ నెల 3న జరిగిన సర్వసభ్య సమావేశాన్ని మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ తప్పుపట్టారని, అయితే ఆ సమావేశం 1964 సహకార చట్టం ప్రకారం చట్టబద్ధంగా నిర్వహించబడిందని విలాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకసారి మహాసభ కోరం లేక వాయిదా వేయబడితే, అదే సభను తిరిగి నిర్ణీత తేదీన నిర్వహించే హక్కు ఉంటుందని ఆయన వివరించారు. గత పాలకవర్గం 2009లో కళాభారతిలో నిర్వహించిన మహాసభకు 1780 మంది హాజరైనట్లు తప్పుడు రికార్డులు సృష్టించి, బైలాలను మార్చారని ఆరోపించారు. కళాభారతిలో కేవలం 300 మంది కెపాసిటీ ఉంటే, 1780 మందిని ఎలా కూర్చోబెట్టారని ప్రశ్నించారు. ఇది చట్టవిరుద్ధమని, అలాగే హైకోర్టు ఆదేశాలను తప్పుగా వ్యాఖ్యానించి, జిల్లా సహకార అధికారి ఆదేశాల ప్రకారం గత నెల 9న 15 మందికి నోటీసులు పంపగా, సగం కంటే ఎక్కువ నోటీసులు తిరిగి వచ్చాయని, ఇది తప్పుడు అడ్రస్‌లతో బ్యాంకును మోసం చేసినట్లు స్పష్టమవుతుందని ఆయన అన్నారు. నోటీసులు అందలేదని చెప్పుకుంటూ, సమావేశంలో నోటీసులోని అంశాలపై మాట్లాడటం ద్వారా నోటీసు అందినట్లేనని విలాస్ రెడ్డి సూచించారు. బ్యాంక్ ఉద్యోగికి సుప్రీంకోర్టు కేసు నుండి విరమించుకోవడానికి డబ్బులు ఎందుకు చెల్లించారని, నకిలీ బంగారం విషయంలో కిందిస్థాయి ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా అప్పటి సీఈవోను సస్పెండ్ చేశారని, దీని వల్ల బ్యాంకుకు 32 లక్షల రూపాయల నష్టం వచ్చిందని ఆయన ఆరోపించారు. ఒకవేళ అప్పట్లో సరైన చర్యలు తీసుకుని ఉంటే ఈ నష్టం తప్పేదని, ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లమని చెబుతున్నారని, దీని వల్ల 50 లక్షల ఖర్చుతో బ్యాంకుకు కోటి రూపాయల నష్టం వచ్చే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. నకిలీ బంగారం రుణాలను రికవరీ చేయకపోవడం, ఇన్సూరెన్స్ కవర్ కూడా లేకపోవడం గత పాలకవర్గం నిర్వాకమని ఆయన విమర్శించారు. అలాగే, సభ్యత్వ లెడ్జర్‌లో ఒకరి పేరును మార్చి, వేరొకరి పేరును చేర్చడం, 50 రూపాయల ఫీజు వసూలు చేయకుండా సభ్యత్వాలను అనుకూల వ్యక్తులకు ఇవ్వడం ద్వారా బ్యాంకుకు 19,000 రూపాయల నష్టం వాటిల్లిందని, 15,000 మంది సభ్యులను అకౌంట్ లేకుండా చేర్చడం, ఒకే ఇంట్లో 125 ఓట్లను చేర్చి అనుకూల ఓట్లను సృష్టించే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. 2017లో ఎన్నికలు వాయిదా పడడానికి గత పాలకవర్గమే కారణమని, ఎన్నికలు రద్దు కావడంతో 5 లక్షల రూపాయల ఖర్చు వృథా అయిందని, ఇంటింటి సర్వే ద్వారా 9,000 బోగస్ ఓట్లను తొలగించడంతో మరో 5 లక్షల ఖర్చు అయిందని ఆయన వెల్లడించారు. గత పాలకవర్గం తెలుగుదేశం, కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల మధ్య మారుతూ బ్యాంకును తమ సొంత సొత్తుగా భావించారని, ఇతరులకు అవకాశం ఇవ్వకుండా డైరెక్టర్‌గా కొనసాగారని విమర్శించారు. ఈ అంశాలపై బహిరంగ చర్చకు సిద్ధమని, గత పాలకవర్గం ఎక్కడైనా వేదిక ఏర్పాటు చేస్తే రావడానికి సిద్ధమని గడ్డం విలాస్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మదుపు మోహన్, ముక్క భాస్కర్, విద్యాసాగర్, మార్క రాజు, సందీప్, మంగి రవి, నాగుల సతీష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (జనంసాక్షి) : పెండింగ్ బిల్లులను చెల్లించాలని, యు.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సిహెచ్ అనిల్ కుమార్, అన్నారు.ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ యూఎస్పిసి జిల్లాస్థాయి ధర్నా లో పాల్గొన్న అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వము విద్యారంగా పరిరక్షణ ద్యేయంగా ప్రభుత్వం పని చేయక పోవడం, ప్రభుత్వాలు మారిన విద్యా,ఉపాధ్యాయుల పరిస్థితులు మారకపోవడం బాధాకరమని ధర్నా కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న రాష్ట్ర యూ ఎస్ సి సి రాష్ట్ర కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ అన్నారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యారంగం పట్ల ఉపాధ్యాయుల పట్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేయకపోవడం పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నామని అనిల్ కుమార్ అన్నారు. 2023 నాటికి పిఆర్సి గడువు ముగిసినా ప్రకటించి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం పిఆర్సి అమలుకు ముందుకు రాకపోవడం బాధ్యతారహిత్యమని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. నియమించాలని కోరారు.కేఎల్ పదోన్నతులలో సీనియార్టీ పద్ధతిలో ఉపాధ్యాయులను 40 శాతం కోటాను పునరుద్ధరించాలని అంటూ ఇవి వ్యక్తిగత డిమాండ్లు కావని విద్యారంగా సమస్య లేనని వారు అన్నారు. ఈ ధర్నాలో యు.ఎస్.పి.సి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగం డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవులా, ఎస్సిఎస్టి యుఎస్జి హెచ్ఏ అధ్యక్షులు నరేందర్, తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం,బహుజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం సిద్దరములు, సిపిఎం జిల్లా నాయకులు చంద్ర షేకర్, వెంకట్ గౌడ్, ఎస్ఎఫ్ఐ అరుణ్, బివిఎం రాష్ట్ర నాయకులు విట్ఠల్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజాద్, పెన్షనర్స్ అసోసియేషన్ తదితర సంఘాల పార్టీలు పాల్గొన్నారు. సాయిలు, ప్రభాకర్ లక్ష్మి వాసు,వెంకట్ రెడ్డి,నారాయణ విజయరామరాజు, రిటైర్డ్ హెచ్ఎం శ్రీనివాస్, రాజలింగం, ఎన్ నారాయణ, బాలయ్య, నాంపల్లి, మీనా, భూషణ్, వినోద్, లక్ష్మయ్య సరోజిని గఫూర్ బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థినికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి): తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో సోమవారం ఆత్మహత్య చేసుకుని మరణించిన విద్యార్థినికి న్యాయం చేయాలని, ఆమె మరణానికి 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, క్యాంపస్‌లో అంబులెన్స్, హెల్త్ సెంటర్, డాక్టర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రిన్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. సమయానికి అంబులెన్స్, డాక్టర్లు, హెల్త్ సెంటర్ అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థిని ప్రాణాలు కోల్పోయిందని, ఈ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ విద్యార్థులు నాలుగు గంటల పాటు వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌ను కలవాలని ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, సౌత్ క్యాంపస్‌లో సంవత్సరాలుగా హెల్త్ సెంటర్, అంబులెన్స్ ఏర్పాటు చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంపై అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెంటనే హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసి, డాక్టర్లను అందుబాటులో ఉంచాలని, క్యాంపస్‌లోని ఇతర సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు సురేష్, బీవీఎం జిల్లా అధ్యక్షులు యశ్వంత్, కార్యదర్శి బుల్లెట్, నాయకులు నవీన్, ప్రభాకర్, మణికంఠ, విద్యార్థులు పాల్గొన్నారు.

కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- ఫాగింగ్ చేయించడంలో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శిపై ఆగ్రహం
- ఫ్రై డే - డ్రై డే పక్కాగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

ఎడపల్లి, ఆగస్టు 05 (జనంసాక్షి) : ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక పల్లె దవాఖానా, సహకార సంఘం ఎరువుల గోడౌన్‌ను సందర్శించి, నిర్వహణ తీరును పరిశీలించారు. పల్లె దవాఖానాలో సిబ్బంది హాజరు, అవుట్‌పేషంట్ల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ అమలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై ఆరా తీశారు. గ్రామంలో ఇతర ప్రాంతం నుండి వచ్చిన వ్యక్తికి డెంగ్యూ సోకినట్లు ఆరోగ్య కార్యకర్త శైలజ తెలపడంతో, దోమల నియంత్రణ చర్యలను సమీక్షించారు. స్ప్రే, ఫాగింగ్ చేయించకపోవడంపై కలెక్టర్ గ్రామ కార్యదర్శి సురేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలన్నర రోజులుగా ఆదేశాలు ఇస్తున్నప్పటికీ స్ప్రే ఎందుకు చేయలేదని నిలదీశారు. జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి, అన్ని గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ పక్కాగా జరిగేలా పర్యవేక్షణ ఆదేశించారు. ప్రతి గ్రామంలో పరిశీలన జరిపి నివేదిక సమర్పించాలని, పక్షం రోజులకు ఒకసారి నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, ఫ్రైడే–డ్రైడే కార్యక్రమం కచ్చితంగా అమలు చేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో అలసత్వం ఉండకూడదని, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పొందిన లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని వారికి స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, నిజామాబాద్ జిల్లాలో రూ. 30 కోట్లకు పైగా రుణాలు ఇప్పటికే అందించామని కలెక్టర్ వివరించారు. మరిన్ని రుణాలు అవసరమైన వారికి సదుపాయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, ఉచిత ఇసుక అందిస్తుండగా, నిర్మాణం చేపట్టని లబ్ధిదారుల నుండి రాతపూర్వక లేఖలు తీసుకుని, వారి పేర్లను జాబితా నుండి తొలగించి, అర్హులైన ఇతరులకు ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. నూటికి నూరు శాతం ఇళ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని, పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను అర్హులకు కేటాయించాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం గురించి ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, నిల్వలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఎరువులు సరిపడా అందుతున్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో 11 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉండగానే కొత్త స్టాక్ తెప్పించడం జరుగుతోందని, ఎక్కడా కొరత లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని, రైతులు తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వానాకాలం పంటకు రెండు దఫాల ఎరువుల వినియోగం పూర్తయిందని, మూడవ దఫా సజావుగా సాగుతోందని తెలిపారు. కలెక్టర్‌తో పాటు మండల తహశీల్దార్ దత్రాధ్రి, సహకార సంఘం కార్యదర్శి రాజారాం, గ్రామస్తులు ఉన్నారు.

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (జనంసాక్షి) : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దశలవారీగా పోరాటాలు చేపట్టిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీగా ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పోరాట కమిటీ కన్వీనర్ రాజిరెడ్డి నాయకత్వం వహించారు. ఈ ధర్నాకు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి , సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ, అలాగే టి.జి.ఈ.జె.ఏ.సీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, ఉద్యమ పిలుపు మార్చి నుండి జూన్ వరకు నిర్వహించిన దశలవారీ పోరాటాలకు పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు మద్దతు తెలపడంతో ప్రభుత్వం స్పందించిందన్నారు. ప్రభుత్వం స్పందనలో భాగంగా ఆఫీసర్ల కమిటీ, మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి, నెలకు రూ.700 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, కాంట్రిబ్యూషన్‌తో కూడిన ఎంప్లాయిస్ హెల్త్ కార్డు అమలు చేస్తామని హామీలు ఇచ్చిందని తెలిపారు ఇంకా కొన్ని పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పింది కానీ, వాటి అమలులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆగస్టు 15 తర్వాత మరో ఉధృతమైన ఉద్యమాన్ని ప్రకటించనున్నట్లు రాష్ట్ర జేఏసీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... విరోచితంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల జీవితం బజారున పడుతోందని ఏ ప్రభుత్వమొచ్చినా ఉద్యోగుల పట్ల మాతృ ప్రేమ కనబడడం లేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత మాకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన జీతాలు, డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు మేనిఫెస్టోలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు, జీపీఎఫ్ పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే అందించాలి, లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చిన అన్ని ఉద్యమాల్లో కరీంనగర్ జిల్లా పోరాట కమిటీ ముందుండి భాగస్వామ్యం వహించనుంది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు రఘు, శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామ్మోహన్, తిరుపతి ఆధ్వర్యంలో నడిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకులు టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా సహకార శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జలాలుద్దీన్ అక్బర్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నగేష్ గౌడ్, యుగంధర్, కర్ణాకర్, అజయ్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున

కామాంధుడు లెక్చరర్ గణేష్‌ని వెంటనే రిమాండ్ చేయాలి

నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 5 (జనం సాక్షి) : కామాంధుడు లెక్చరర్ గణేష్ ను వెంటనే రిమాండ్ చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీజీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం నిందితుడు గణేష్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో గల ఎస్ ఆర్ ఇంటర్ కళాశాల ముందు మైనర్ బాలికను శారీరకంగా వేధించిన లెక్చరర్ గణేష్ దిష్టి బొమ్మ దహనం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని కాలేజ్ కి పిలిపించి సంఘటనపై విచారించి ఇటీవల కాలంలో కార్పొరేట్ కళాశాలలో కామాంధులైనటువంటి లెక్చరర్ల పైశాషికలు పెరిగిపోతున్నాయని ఈటువంటీ లెక్చరర్ వాళ్ళ విద్యా వ్యవస్థ పై నానాటికి నమ్మకం తగ్గిపోతోందని, మరియు కొంతమంది బాలికలు విషయాలను బయటకి చెప్పకుండా లోలపాల కుమిలి పోయి హత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నాలుగు గోడల మధ్యన విద్యార్థులతో కొంతమంది కామాంధులైన లెక్చరర్స్ ఏ విధంగా వ్యవహరిస్తున్నారో తెలియడం లేదు

మెస్సీ భారత్ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్

ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ డిసెంబర్ 12న భారతదేశానికి రానున్నాడు. కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీలలో మెస్సీ సందర్శన జరగనుంది. 2011లో కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో వెనిజులాతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన మెస్సీకి.. 14 ఏళ్ల తర్వాత ఇది రెండోసారి భారత్ లో పర్యటించడం. ప్రస్తుతం 38 ఏళ్ల మెస్సీ అమెరికాలోని మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మయామీ జట్టు తరపున ఆడుతున్నాడు. కోల్‌కతాలో రెండు రోజులు ఉండనున్న మెస్సీ.. అక్కడ డిసెంబర్ 13న GOAT రోడ్డులో 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడు. అయితే.. ఇది ప్రపంచంలోనే మెస్సీ యొక్క అతి పెద్ద విగ్రహంగా నిలుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో GOAT కన్సర్ట్ తో పాటు సౌరవ్ గంగూలీ, జాన్ అబ్రహం, లియాండర్ పేస్, బైచుంగ్ భూటియా వంటి ప్రముఖులతో కలిసి.. ఏడు మంది ఆటగాళ్లతో కూడిన సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఇక ఆ తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లతో ఒక మాస్టర్ క్లాస్ కూడా జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కన్సర్ట్ లో పాల్గొని మెస్సీని సన్మానించనున్నారు. కోల్‌కతా తర్వాత అహ్మదాబాద్‌లో అదానీ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న మెస్సీ.. దాని తర్వాత అక్కడి నుండి ముంబైకి వెళ్తాడు. అయితే అక్కడ మెస్సీ క్రికెట్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. డిసెంబర్ 14న ముంబైలోని వాంఖడే స్టేడియంలో GOAT కన్సర్ట్, GOAT కప్ జరుగుతాయి. అక్కడే భారత ఫుట్‌బాల్ జట్టుతో సంభాషించి, మరో సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. చివరగా డిసెంబర్ 15న న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై.. ఆ తర్వాత అరుణ్ జైట్లీ స్టేడియంలో GOAT కన్సర్ట్ లో పాల్గొంటాడు. ప్రతి నగరంలో మెస్సీ పిల్లలతో మాస్టర్ క్లాస్ నిర్వహిస్తాడు. యువ ఫుట్‌బాల్ ఆటగాళ్లను ప్రోత్సహించడమే ఈ పర్యటన యొక్క ముఖ్య లక్ష్యం. మెస్సీ సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.

కరుణ్ ఔట్ అక్షర్ ఇన్

అక్షర్ పటేల్ రీఎంట్రీ, కరుణ్ నాయర్‌పై వేటు

- వెస్టిండీస్ సిరీస్‌కు టీమిండియా మార్పులు
- సిరాజ్ మాయాజాలంతో ఓవల్ విజయం
- టీమిండియా వెస్టిండీస్‌తో టెస్ట్‌కు సిద్ధం

ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసిన టీమిండియా, ఓవల్ వేదికగా జరిగిన ఐదు రోజుల ఉత్కంఠ పోరులో 6 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్ (5/104) అద్వితీయ బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యచేధనలో ఇంగ్లండ్, 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించి, సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 224, ఇంగ్లండ్ 247 పరుగులు చేశాయి. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగులు సాధించింది. ఇంగ్లండ్ పర్యటన తర్వాత టీమిండియాకు 35 రోజుల విశ్రాంతి లభించనుంది. ఆసియా కప్ 2025 వరకు మ్యాచ్‌లు లేని ఈ జట్టు, అక్టోబర్‌లో వెస్టిండీస్‌తో సొంతగడ్డపై రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. భారత పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉండటంతో అక్షర్ పటేల్ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ జట్టులో కొనసాగనున్నారు. ఇంగ్లండ్‌లో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేని కరుణ్ నాయర్‌పై వేటు పడనుంది. 8 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చిన నాయర్, 8 ఇన్నింగ్స్‌ల్లో 25.62 సగటుతో 205 పరుగులు మాత్రమే చేశాడు. సాయి సుదర్శన్ మెరుగైన ప్రదర్శనతో అతని స్థానాన్ని సురక్షితం చేసుకున్నాడు. దీంతో వెస్టిండీస్ సిరీస్‌కు నాయర్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ రీఎంట్రీ ఇవ్వనున్నాడు. సర్ఫరాజ్‌కు భారత గడ్డపై మెరుగైన రికార్డు ఉండగా, అతను ఫిట్‌గా తయారైనట్లు తెలుస్తోంది. అభిమన్యు ఈశ్వరన్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు. గాయం నుంచి కోలుకున్న రిషభ్ పంత్ జట్టులోకి రానున్నాడు. ధ్రువ్ జురెల్ రిజర్వ్ వికెట్ కీపర్‌గా కొనసాగనున్నాడు. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉండగా, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలు జట్టులో ఉంటారు. వెస్టిండీస్‌తో సిరీస్‌కు అంచనా జట్టు: శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (కీపర్), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ.

గిల్‌కు ఎలా ఇస్తారు?

సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఇవ్వాలన్న ఇంగ్లండ్ కోచ్

అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో చివరి ఓవల్ టెస్టు క్లైమాక్స్ అద్భుతంగా ముగిసింది. గెలుస్తామనే ధీమాతో ఉన్న ఇంగ్లండ్ జట్టు ఐదో రోజు కేవలం 56 నిమిషాల్లో కుప్పకూలింది. కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు చరిత్రాత్మక విజయంతో సిరీస్‌ను సమం చేసింది. సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించిన గిల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు. అయితే, ఈ అవార్డును పేసర్ సిరాజ్‌కు ఇవ్వాలని ఇంగ్లండ్ హెడ్‌కోచ్ మెక్‌కల్లమ్ అభిప్రాయపడ్డాడని కామెంటేటర్ దినేశ్ కార్తిక్ మంగళవారం వెల్లడించాడు. ఓవల్ టెస్టు నాలుగో రోజున ముగిసి ఉంటే గిల్ అవార్డు గెలిచేవాడని, కానీ వర్షం, వెలుతురు లేమి కారణంగా ఆట ఐదో రోజుకు వెళ్లిందని తెలిపాడు. ఇంగ్లండ్‌కు 35 రన్స్ అవసరమైన దశలో, భారత్‌కు 4 వికెట్లు కావాల్సిన సమయంలో సిరాజ్ నిప్పులు చెరిగే బంతులతో మూడు వికెట్లు తీసి, జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మెక్‌కల్లమ్ మాటల్లో, సిరాజ్‌లో ఫాస్ట్ బౌలర్‌కు కావాల్సిన కసి, కచ్చితత్వం ఉన్నాయని, ప్రతి బంతితో ఎనర్జీగా కనిపించాడని, జట్టును గెలిపించేందుకు తన శక్తినంతా ధారపోశాడని పేర్కొన్నాడు. సిరీస్‌లో 23 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన సిరాజ్, ఓవల్‌లో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడని, అందుకే అతడే 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'కు అర్హుడని మెక్‌కల్లమ్ అభిప్రాయపడ్డాడని కార్తిక్ వివరించాడు. ప్రధాన పేసర్ బుమ్రా గైర్హాజరీలో బౌలింగ్ యూనిట్‌కు నాయకత్వం వహించిన సిరాజ్, 185.5 ఓవర్లు బౌలింగ్ చేసి, ఓవల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగో రోజు బ్రూక్ క్యాచ్‌ను వదిలినందుకు విమర్శలు ఎదుర్కొన్న సిరాజ్, ఐదో రోజు గేమ్ ఛేంజర్‌గా మారి, అపూర్వ విజయాన్ని అందించి, తనదైన స్టైల్‌లో సంబురాలు చేసుకున్నాడు.

బంగ్లాదేశ్ తాత్కాలిక బృందంలో 25 మంది?

బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు ఆసియా కప్ 2025 కోసం సన్నాహకాలు ప్రారంభించింది. ఈ మెగా టోర్నమెంట్‌కు ముందు స్వదేశంలో నెదర్లాండ్స్‌తో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో పాటు ఆసియా కప్‌ను దృష్టిలో ఉంచుకొని సెలెక్టర్లు 25 మందితో కూడిన తాత్కాలిక స్క్వాడ్‌ను ప్రకటించారు. లిటన్ దాస్ సారథ్యంలో వికెట్ కీపర్ నురుల్ హసన్, మాజీ కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటోలకు జట్టులో చోటు దక్కింది. నెదర్లాండ్స్‌పై సిరీస్ విజయంతో ఆసియా కప్‌కు ఆత్మవిశ్వాసంతో వెళ్లాలని బంగ్లాదేశ్ భావిస్తోంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఆసియా కప్ ప్రారంభం కానుంది. అందుబాటులో ఉన్న క్రీడాకారులు ఆగస్టు 6 నుంచి మిర్పూర్‌లోని షేర్-ఎ-బంగ్లా నేషనల్ స్టేడియంలో ఫిట్‌నెస్ క్యాంప్‌లో చేరాలని, ఆగస్టు 15 నుంచి నైపుణ్య శిక్షణ కొనసాగుతుందని, ఆగస్టు 20 నుంచి క్యాంప్ సిల్హెట్‌కు తరలిపోతుందని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. నెదర్లాండ్స్ జట్టు మూడు టీ20ల సిరీస్ కోసం ఆగస్టు 26న బంగ్లాదేశ్‌కు చేరుకోనుంది. ఆగస్టు 30న తొలి టీ20, సెప్టెంబర్ 1న రెండో టీ20, సెప్టెంబర్ 3న మూడో టీ20 మ్యాచ్‌లు సిల్హెట్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్నాయి. ఆసియా కప్ తాత్కాలిక స్క్వాడ్: లిటన్ దాస్ (కెప్టెన్), తంజిద్ హసన్, నయీం షేక్, సౌమ్యా సర్కార్, మహ్మద్ పర్వేజ్ హుసేన్, తౌహిద్ హృదొయ్, జకీర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్, షమీమ్ హుసేన్, నజ్ముల్ హుసేన్ శాంటో, రిషద్ హుసేన్, షక్ మహెదీ హసన్, తన్వీర్ ఇస్లాం, నసుం అహ్మద్, హసన్ మహ్ముద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ షకీబ్, సైఫుద్దీన్, నహిద్ రానా, ముస్తాఫిజుర్ రహ్మాన్, షోరిఫుల్ ఇస్లాం, సయ్యద్ ఖలీద్ అహ్మద్, ఖాజీ నురుల్ హసన్, మహిదుల్ ఇస్లాం, మహ్మద్ సైఫ్ హసన్.

'మిస్టర్ యాంగ్రీ'

ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్టులో టీమ్‌ఇండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనతో హీరోగా నిలిచాడు. ఆశలు లేని స్థితిలో జట్టును రేసులో నిలిపి, ఆఖరి రోజు ఇంగ్లండ్ విజయం ఖాయమనుకున్న సమయంలో నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి లోయర్ ఆర్డర్‌ను చిత్తు చేసి, భారత్‌కు చరిత్రాత్మక విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో సిరాజ్ మొత్తం 9 వికెట్లు (తొలి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో 5) తీసి ఇంగ్లండ్ పతనంలో కీలక పాత్ర పోషించాడు. అతడి అసాధారణ ప్రదర్శనకు మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపిస్తూ, వారెవ్వా సిరాజ్ అంటూ మెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ నాజీర్ హుస్సేన్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. బెన్ స్టోక్స్ నాయకత్వంలోని ఇంగ్లండ్ జట్టు సిరాజ్‌కు 'మిస్టర్ యాంగ్రీ' అనే నిక్‌నేమ్ పెట్టినట్లు వెల్లడించాడు. సిరాజ్ మైదానంలో ఎప్పుడూ అగ్రెసివ్‌గా కనిపిస్తాడని, ఫుల్ ఫ్లైర్‌తో బౌలింగ్ చేస్తాడని, అందుకే ఈ ముద్దుపేరు పెట్టారని తెలిపాడు. ఓవల్‌లో సిరాజ్ బౌలింగ్‌ను మెచ్చుకున్న నాజీర్, అతడు ప్యాషన్, స్కిల్‌తో ఈ స్థాయికి చేరుకుని, వినోదం పంచేందుకే పుట్టాడని అభివర్ణించాడు.

ఓవల్ టెస్టుతో మరోసారి నేషనల్ హీరో అయిపోయాడు సిరాజ్. ఐదో రోజు మూడు వికెట్లు తీసి ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లిన ఈ హైదరాబాదీ.. టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో అలుపెరగని యోధుడిలా బౌలింగ్ చేసి 23 వికెట్లు పడగొట్టిన ఈ పేస్ గన్.. ఫిట్‌నెస్‌కు కేరాఫ్ అడ్రస్. విరాట్ కోహ్లీని స్ఫూర్తిగా తీసుకున్న సిరాజ్ కెరీర్ ఆరంభం నుంచి గాయాలన్న మాటే ఎరుగదు. ఇంగ్లండ్ పర్యటనలో ఐదుకు ఐదు మ్యాచ్‌లు ఆడిన మియా భాయ్.. కచ్చితమైన ఆహార నియమాలు పాటిస్తాడు.

వెంకటపతి రాజు ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై మాజీ క్రికెటర్, తెలుగు తేజం వెంకట పతి రాజు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంగ్లండ్ గడ్డపై సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడారు. సిరాజ్‌ను మెక్‌గ్రాత్‌తో పోలుస్తూ సునీల్ గవాస్కర్ ప్రశంసించాడని గుర్తు చేశారు.

రోహిత్ సలహాతో యశస్వీ సెంచరీ

ఇంగ్లండ్‌తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలోని ఓవల్ టెస్టులో యశస్వీ జైస్వాల్ మెరుపు శతకంతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. ఈ కీలక ఇన్నింగ్స్‌తో సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన యశస్వీ, తన శతకానికి మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రహస్య సందేశమే కారణమని వెల్లడించాడు. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన యశస్వీ, ఓవల్ వికెట్‌పై బ్యాటింగ్ కష్టంగా అనిపించ ందని, బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతుండ గా, గ్యాలరీలో ఉన్న రోహిత్ శర్మ తనకు 'కంగారు పడకు, సాధ్యమైనంత వరకు ఆడుతూ ఉండు' అని సందేశం పంపారని తెలిపాడు. ఈ సందేశం తన ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని, మూడో రోజు సానుకూల దృక్పథంతో క్రీజులోకి వచ్చానని చెప్పాడు. ఓవల్‌లో ఇదే చివరి ఇన్నింగ్స్ అని తెలుసని, క్రీజులో కుదురుకొని రన్స్ రాబట్టాలని మానసికంగా సిద్ధమైనట్లు వివరించాడు. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్‌ను గమనించిన తర్వాత పిచ్‌పై ఎలా ఆడాలో అర్థమైందని, సానుకూలంగా ఆడుతూ ఇంగ్లండ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాలనుకున్నానని, ఆకాశ్ దీప్ అద్భుతంగా ఆడాడని, శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం సంతోషంగా ఉందని యశస్వీ పేర్కొన్నాడు.

వీడిన హత్య కేసు మిస్టరీ

- వివాహేతర సంబంధమే హత్యకు కారణం
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 05 (జనం సాక్షి): కరీంనగర్ నగర శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రైల్వే ట్రాక్ పక్కన జరిగిన ఐలవేణి సంపత్ (45) హత్య కేసు మిస్టరీని కరీంనగర్ రూరల్ పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమని దర్యాప్తులో తేలింది. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. జులై 29న సుభాష్ నగర్‌కు చెందిన సంపత్, గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేస్తూ, అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. అతడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి భార్య ఐలవేణి రమాదేవి (38)పై అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా, సంచలన విషయాలు వెల్లడయ్యాయి. రమాదేవికి కిసాన్ నగర్‌కు చెందిన కర్రె రాజయ్య (50)తో వివాహేతర సంబంధం ఉందని, సంపత్ మద్యానికి బానిసై రమాదేవిని తరచూ కొట్టేవాడని తేలింది. విసిగిపోయిన రమాదేవి, రాజయ్య, తన దూరపు బంధువు కీసరి శ్రీనివాస్ (35) (ఖాదర్ గూడెం)తో కలిసి సంపత్‌ను హత్య చేయాలని కుట్ర పన్నింది. ప్లాన్ ప్రకారం, రాజయ్య, శ్రీనివాస్ సంపత్‌ను బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్దకు రమ్మని పిలిచి, మద్యం తాగించారు. సంపత్ పూర్తిగా మత్తులోకి వెళ్లిన తర్వాత, రమాదేవి ఫోన్ చేసి హత్య చేయమని ఆదేశించింది. రాజయ్య, శ్రీనివాస్ తాము తెచ్చిన గడ్డి మందు (హెర్బిసైడ్)ను సంపత్ చెవిలో పోసి హత్య చేశారు. మృతిచెందినట్లు నిర్ధారించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. తర్వాత రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ సంపత్‌ను వెతుకుతున్నట్లు నటించి, మృతదేహం ఉన్న ప్రాంతాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. అరెస్టైన నిందితులు కర్రె రాజయ్య (50, కిసాన్ నగర్), కీసరి శ్రీనివాస్ (35, ఖాదర్ గూడెం), ఐలవేణి రమాదేవి (38, బుట్టి రాజారాం కాలనీ). పోలీసులు రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లు, మద్యం బాటిళ్లు, గడ్డి మందు డబ్బాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన కరీంనగర్ రూరల్ పోలీసులు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు తాండ్ర నరేష్, లక్ష్మా రెడ్డి, వారి బృందాన్ని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించారు.

ట్రస్మా నిరసన ముగిసింది

యధావిధిగా పాఠశాల నిర్వహణ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :

వేములవాడలో కొన్ని ప్రవేట్ పాఠశాలలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని వీటివల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం కానున్న నేపథ్యంలో విద్యాశాఖ అధికారుల పనితీరులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ట్రస్మా ఆధ్వర్యంలో రెండు రోజులుగా పాఠశాలల బంద్ నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడిన ట్రస్మ నాయకులు నిరసన విరమిస్తున్నట్లు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలని ఢిల్లీలో ఉన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును ఫోన్లో సంప్రదించగా తాను వేములవాడకు రాగానే అందరితో సమావేశం నిర్వహించి తగు నిర్ణయాలు తీసుకుందామని చెప్పినట్లు ట్రస్మ నాయకులు తెలిపారు. దీనికి తోడు అనుమతి పొందిన పాఠశాలలు బందు పాటిస్తూ విద్య బోధనను ఆపివేయడం ఎంతవరకు సమంజసం అంటూ విద్యార్థి సంఘంల నాయకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు చర్చిస్తున్న క్రమంలో పాఠశాలలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు వేములవాడలో చర్చ జరుగుతోంది.

కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని, భద్రాచలం ఐటిడిఎ పీవో బి. రాహుల్ మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

రాజ్యాధికారంలో బిసిలకు సమానవాటా ఇవ్వాలి

ఎంపీ వద్దిరాజు డిమాండ్

ఖమ్మం (జనంసాక్షి) :

దేశ జనాభాలో 60%పైగా ఉన్న బీసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా రాజ్యాధికారంలో బీసీలకు సరైన వాటా లభించకపోవడం, చాలా కులాల వాళ్లు చట్టసభల్లో కాలు కూడా పెట్టకపోవడం బాధాకరమన్నారు. బీసీలపై ఆర్థికంగా, సామాజికం గా, రాజకీయం గా అన్ని విధాలా వివక్ష కొనసాగుతుండడం విచారకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని,ప్రతి వార్షిక బడ్జెట్‌లో 20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ఆర్భాటంగా ప్రకటించి అధికారంలోకి వచ్చాక మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నదని కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో, ఎన్నికల మేనిఫెస్టోలో, ప్రచార సభల్లో చేసిన వాగ్దానం మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందేనని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్రానికి పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందామని చూస్తున్నదని, కేంద్రంలోని బీజేపీ పాలకులు ఇది తెలంగాణకు సంబం ధించిన అంశంగా చూస్తూ ఏ మాత్రం స్పందించడం లేదన్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, అన్ని వర్గాల ప్రజలు వత్తిడి పెంచడంతో తెలంగాణ పాలకులు, కాంగ్రెస్ నాయకత్వం దేశ రాజధాని ఢిల్లీ చేరుకుని హడావుడి చేస్తున్నదని, ధర్నాలు, ప్రెస్ మీట్స్ వల్ల ప్రయోజనం ఉండదన్నారు. ప్రధాని నరేంద్రమోడీని ఒప్పించేందుకు సోనియా, రాహుల్ గాంధీల నేతృత్వం లో అఖిలపక్షాన్ని తీసుకెళ్లడమే ఉత్తమ మార్గమని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.ప్రధాని మోడీ కూడా ఓబీసీకి చెందిన వారేనని,ఆయనపై మరింత వత్తిడి పెంచి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టిం చేందుకు ఇదే సరైన సమయమన్నారు.

కాంగ్రెస్,దాని నేతృత్వంలోని ఇండి యా కూటమికి లోకసభ, రాజ్యసభల్లో 300 మందికి పైగా సభ్యులున్నారని, బీసీ బిల్లుకు సునాయాసంగా ఆమోదం లభిస్తుందని, ఇందుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ మార్గదర్శనంలో బీసీలం రాజకీయ అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో, చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించే వరకు పోరాడుతూనే ఉంటామని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి

- మున్నూరు కాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తా
- స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపులు సత్తా చాటాలి
- మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి కూర సురేష్

గంభీరావుపేట ఆగస్టు 5 (జనం సాక్షి):

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభరావ్ పేట మండల కేంద్రంలో నీ నాయకమ్మ దేవాలయం వద్ద రెండు సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కూర సురేష్ నీ ఘనంగ శాలువాతో సన్మానించి, ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి, తర్వాత ఉమ్మడి సంఘాల అధ్యక్షులు మల్లేశం, మరియు బోయిన గారి శ్రీను, సిరపురపు రవి మాట్లాడుతూ గంభీరావుపేట గ్రామం నుండి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు, అన్ని సంఘాలతో మున్నూరు కాపులను ఏకతాటిపై తీసుకురావాలని, స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చాటాలని దానికి గాను కృషి చేయాలని తెలిపారు, తర్వాత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ మున్నూరుకాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సురేష్ పేర్కొన్నారు. మున్నూరుకాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తాననిమున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి. మండల రాష్ట్ర జనాభాలో 24 శాతం ఉన్న మున్నూ రుకాపు కులస్థులు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో మగ్గుతున్నారని అన్నారు. బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేల కోట్ల రూపాయల ఆర్థికసాయం చేస్తుండగా మున్నూరుకాపులకు ఆర్థికసాయం లేదని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో కాపులలందరినీ ఏకతాటిపై తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి సంఘ అధ్యక్షులు, మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు, అయిలేని బాబు, కార్యదర్శి, శీను, ఆదర్శ సంఘం1 అధ్యక్షుడు సిరపరపు రవి, రెండో సంఘ అధ్యక్షుడు, బోయనగారి లింగం, మాజీ మండల అధ్యక్షులు, బోయనగారి శీను, మరియు చత్రపతి శివాజీ సంఘ అధ్యక్షులు, పరశురాములు, కార్యదర్శి పల్లె శీను, కోశాధికారి వేషాల రాజు, అక్క పెల్లి రవి, నాగరాజు, సిరపరపు అంజయ్య, శంకర్, మేకర్తి బిక్షపతి, శీను, హరీష్, శంకర్ అరవయ్య, బిక్షపతి,, నాయకపు స్వామి వేషాల రాజు రమేష్, అడవయ్య, పాల్గొన్

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
6 ఆగస్టు 2025

అర్హులందరికీ తప్పక రేషన్‌కార్డులిస్తాం

- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- రాష్ట్ర ఐటీ శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మేడ్చల్ (జనంసాక్షి) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలోని జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిలతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప వాళ్ళే సన్నబియ్యం తినేవారని, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తీనాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డులపై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పన సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాలుగా అనేక మంది రేషన్ కార్డులకై ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీ-సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాలేదని నిరుత్సహాపడవద్దని, రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను, మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు. అతిత్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్ధం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలుపుతూ రేషన్ కార్డు దారులు లబ్ధిపొందుతున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్లు తావులేకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తున్నామన్నారు. హైదరాబాద్ మహానగరం అయినందున ఇతర రాష్ట్రాల నుండి అనేక ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జనాభాకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. అలాగే డ్రైనేజీ తో పాటు అన్ని మౌళిక వసతులు కల్పించుటకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి నీరుపేదకు ప్రతి నియోజకవర్గంలో పారదర్శకంగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, అర్హత కలిగిన ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే తిరిగి అప్లై చేసుకోవాలని చీఫ్ విప్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చేందాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినేని మను చౌదరి మాట్లాడుతూ నూతన ఆహార భద్రతా కార్డులు కోసం జిల్లాలో అధిక మొత్తం దరఖాస్తులు వచ్చాయని, పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో నూతనంగా లబ్ధిదారులను చేర్చామని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సుమారు 618 రేషన్ షాపులు ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మన దగ్గర పండిచే బియ్యాన్ని విదేశాలకు సరఫరా చేయడం అభినందనియమని, ధాన్యం కొనుగోలు కు ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మనుచౌదరి చేతుల మీదుగా లబ్దిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డ, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు, తదితరలు పాల్గొన్నారు.

వరద సాఫీగా సాగేలా చూడండి

- నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్, ఆగస్టు 05 (జనంసాక్షి) : ఒక్కసారిగా 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవ్వడంతో నీట మునిగిన అమీర్పేట మెట్రో స్టేషన్ పరిసరాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం పరిశీలించారు. సోమవారం సాయంత్రం భారీ వర్షానికి జూబ్లీహిల్స్, కృష్ణానగర్, యూసుఫ్ గూడ, ఎల్లారెడ్డి గూడ ప్రాంతాలతో పాటు, మధురానగర్, శ్రీనివాస్ నగర్ వెస్ట్ నుంచి భారీగా వరద రావడంతో రహదారిపై నీరు నిలిచిందని స్థానిక అధికారులు కమిషనర్ కు వివరించారు. 40 అడుగుల వెడల్పుతో పై నుంచి వచ్చిన వరద కాలువలు అమీర్పేట - సంజీవరెడ్డి నగర్ ప్రధాన రహదారి దాటే సమయంలో 10 అడుగులకు కుంచించుకు పోవడంతో ఈ సమస్య తలెత్తిందని చెప్పారు. అమీర్పేట మెట్రో స్టేషన్ కింద నిర్మించిన కల్వర్టులో వున్న పైపు లైన్లలో ఒకటి పూడికతో మూసుకుపోవడంతో సమస్య తీవ్రమైందన్నారు. వెంటనే పైపు లైన్లలో పూడికను తొలగించాలని కమిషనర్ సూచించారు. అప్పటికీ సామర్థ్యం సరిపోకపోతే పైన వాహన రాకపోకలకు ఆటంకం కలగకుండా టన్నెల్ మాదిరి పనులు చేపట్టి అదనంగా పైపులైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం లకడికాపూల్ ప్రాంతాలను పరిశీలించారు. లకడికాపూల్ చౌరస్తాలో పైపులైన్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కొత్తగా పైపులైన్లు వేస్తున్నప్పుడు బారికేడ్లను ఏర్పాటు చేయాలని.. లేని పక్షంలో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారుతుందని సూచించారు. ఈ వర్షాకాలంలో వరద ముంచెత్తకుండా తక్షణ చర్యలతో ఉపశమనం లభించేలా, సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు

బీహార్ ఓటు సవరణపై నిరసనలు

- పార్లమెంట్ ముందు ఇండియా కూటమి ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు5 (జనంసాక్షి) : బీహార్‌లో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పలువురు ఇండియా బ్లాక్ నేతలు పార్లమెంటులో నిరసన చేపట్టారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరుసగా పదవరోజైన మంగళవారం కూడా ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. పార్లమెంట్ మకరద్వారం సమీపంలో చేపట్టిన నిరసనలో వామపక్షాలు, డిఎంకె, టిఎంసి ఎంపిలు సహా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొన్నారు. 'మన ఓటు-. మన హక్కు. మన పోరాటం', 'ఎస్ఐఆర్-సైలెంట్ ఇన్విజబుల్ రిగ్గింగ్' అని రాసి వున్న బ్యానర్లు ప్రదర్శించారు. 'స్టాప్ ఎస్ఐఆర్' ప్లకార్డులు, పోస్టర్లను ప్రదర్శిం చడంతో పాటు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌లో ఓటర్ల ఓటు హక్కును తొలగించడం లక్ష్యంగా ఇసిఐ కసరత్తు చేపడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాలంటూ పార్లమెంట్ ఉభయ స భల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణించడంతో సోమవారం ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టలేదు.

గువ్వల బాలరాజు దారెటు?

- కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నట్లు చర్చ

మహబూబ్‌నగర్, ఆగస్టు5 (జనంసాక్షి) : ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడం వెనక ఏమై ఉంటుందా అని అంతా చర్చిస్తున్నారు. ఇప్పుడే బిఆర్ఎస్‌కు రాజీనామా చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. అయితే ఆయన అధికార కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారం కూడా ఉంది. ఇకపోతే బీఆర్ఎస్ పార్టీపై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లుగానే పరిణామాలు ఉంటున్నాయని అన్నారు. బీఆర్ఎస్‌లో పరిణామాలు చూస్తుంటే పొత్తు పెట్టు-కున్నా ఆశ్చర్యం లేదని ఆక్షేపించారు. బీఆర్ఎస్, బీజేపీ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత లాంటి నేతలు కూడా చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌లో తనకు భవిష్యత్తు లేదనే అసంతృప్తితోనే రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. మంగళవారం గువ్వల బాలరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు తనకు టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటా నని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని చెప్పుకొచ్చారు. అప్పట్లో బీఎల్ సంతోష్ ఎవరో కూడా తనకు తెలియదని గువ్వల బాలరాజు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను మాత్రమే తాను పూర్తి చేశానని క్లారిటీ- ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకత్వం.. ప్రజల్లో బలం లేని రెడీమేడ్ లీడర్స్‌ను నమ్ముకుంటుందని వ్యాఖ్యానించారు. జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్ఎస్‌కు ఉందా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడాదిన్నర కాలంగా బీఆర్ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గించారని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు బీఆర్ఎస్ కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ ఫోన్ కాల్‌లో ఏం మాట్లాడరంటే.. 'బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందని లేదా విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అలాంటప్పుడు మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశా. బీఆర్ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని.. బీజేపీలో కలవడం మంచిదని నిర్ణయం తీసుకున్నా. పార్టీలో నన్ను కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇచ్చారు. ఆ విషయం ఎంతో బాధించిందని గువ్వల బాలరాజు మాట్లాడుతు న్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనినిబట్టి ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని అంటున్నారు. ఇకపోతే జిల్లాకు చెందిన సిఎంగా రేవంత్ ఉండడంతో ఆయన అటువైపు మొగ్గు చూపుతున్నారని కూడా ప్రచారం. మొత్తంగా ఎటు వెళ్లినా ఇప్పటికిప్పుడు గువ్వలకు వచ్చే ఉపయోగం ఏమీ ఉండకపోవచ్చు.

పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

- మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి
- 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు

హైదరాబాద్, ఆగస్టు 5 (జనంసాక్షి) : పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం - విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో కొనసాగుతున్న గాలింపు

- కుప్వారాలో ఉగ్రస్థావరం గుర్తింపు
- భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

శ్రీనగర్, ఆగస్టు5 (జనంసాక్షి) : జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు ముమ్మరంగా ఆపరేషన్లు చేపడుతున్నాయి. తాజాగా కుప్వారాలో ప్రాంతంలో ఉగ్ర స్థావరాన్ని గుర్తించారు. దీనిలో పెద్దసంఖ్యలో ఆయుధాలు ఉన్నాయి. ఈ ఆపరేషన్‌కు నాగ్ని టాప్ అని పేరుపెట్టారు. పక్కా సమాచారం మేరకు సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు, బీఎస్ఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ విషయాన్ని చినార్ కోర్ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. ఇక్కడ ఒక తుపాకీ, 12 గ్రనేడ్లు, రెండు మ్యాగ్జైన్‌లు, ఇతర పేలుడు పదర్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే కుల్గాంలో నాలుగు రోజులుగా జరుగుతున్న ఆపరేషన్ అఖాల్‌లో ఇప్పటివరకు ముగ్గురు ఉగ్రవాదులను దళాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. మంగళవారం ఐదో రోజు కూడా ఇది కొనసాగుతోంది. ఇక 'ఆపరేషన్ మహాదేవ్'లో పహల్గాం నరమేధానికి పాల్పడిన ఉగ్రమూకను మట్టు-పెట్టిన కొన్ని రోజుల్లోనే ఈ సైనిక చర్యలు చోటుచేసుకోవడం గమనార్హం. జులై 30వ తేదీన ఆపరేషన్ శివ్‌శక్తిలో ఇద్దరు చొరబాటుదారులను భద్రతా దళాలు హత మార్చాయి. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దయి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా భారీ ఆయుధ డంప్ దొరకడం గమనార్హం.

అద్వానీ రికార్డు బ్రేక్

- అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగస్టు5 (జనంసాక్షి) : ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. మొత్తంగా అమిత్ షా అత్యధిక కాలం హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పాలరు.

ఈసీ మొట్ట మొదట రద్దు చేయాల్సింది బీఆర్ఎస్ పార్టీనే..

- హామీలు అమలు చేయంది బీఆర్ఎస్సే..
- కేటీఆర్‌పై ఎంపీ మల్లు రవి ఫైర్..

హైదరాబాద్ (జనంసాక్షి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయని పార్టీల గుర్తింపును రద్దు చేయాలని కేటీఆర్ ఈసీని కలవడంపై.. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ఈ అంశంపై చర్యలు తీసుకుంటే.. మొట్ట మొదట రద్దు చేయాల్సింది బీఆర్ఎస్ గుర్తింపునేనని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ, నీళ్లు, నిధులు, నియామకాలు, యువతకు ఉద్యోగాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఎన్నో హామీలను బీఆర్ఎస్ అమలు చేయలేదని ధ్వజమెత్తారు. 'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. కానీ.. ఇది ఒక్క బీఆర్ఎస్ పార్టీకి కనిపించడం లేదు. రూ.10 లక్షల బీమా, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా రూ.12 వేలు, ఒకటిన్నర ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఇంకా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కూడా త్వరలో భర్తీ చేస్తాం. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, సోలార్ కరెంట్ ప్రాజెక్టులు ఇస్తున్నాం. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని మా ముఖ్యమంత్రి చెబుతున్నారు. 90 శాతం హామీలు అమలు చేశాం. ఇలాంటి పార్టీపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదు' అని మల్లు రవి వ్యాఖ్యానించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370